ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం
: fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
11-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 100 పేజీలు : 10+4 వెల : 6.50

లైంగిక వేధింపుల కేసులో దోషిగా ట్రంప్
మణిపూర్‌లో మెరుగు పడుతున్న పరిస్థితి
5లో



## కాంగ్రెస్‌కే కన్నడిగుల
# మొగ్గు?
### ఎగ్జిట్‌పోల్ సర్వేల్లో హస్తానికే మెజార్టీ స్థానాలు



**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీకి ఒకేవిడతగా బుధవారం పోలింగ్ ముగిసన తర్వాత ఏపార్టీకి ఎన్ని స్థానాలు వస్తాయన్న సర్వేలు మిన్నంటాయి. అత్యధిక శాతం సర్వేల్లో కాంగ్రెస్ పార్టీకే మెజార్టీ కనిపిస్తోంది. జెడిఎస్ మూడోస్థానంలో నిలిస్తే బిజెపి ≫2

| సర్వే సంస్థ పేరు | బిజెపి | కాంగ్రెస్ | జెడిఎస్ |
|---|---|---|---|
| ఎబిపి న్యూస్ సి ఓటర్ | 83:95 | 100:112 | 21:29 |
| న్యూస్ నేషన్: సిజిఎస్ | 114 | 86 | 21 |
| రిపబ్లిక్ టివి, పిమార్క్యూ | 85:100 | 94:108 | 24:32 |
| సువర్ణ న్యూస్ జన్‌కీబాత్ | 94:117 | 91:106 | 14:24 |
| టివి9, భారత్ వర్ష్ పోల్‌స్ట్రాట్ | 88:98 | 99:109 | 21:26 |
| జీన్యూస్, మాట్రిజ్ | 79:94 | 103:118 | 25:33 |
| టైమ్స్‌నౌ | 78:92 | 106:120 | 20:26 |
| పీపుల్స్ పల్స్ | 70:90 | 107:119 | 23:29 |
| టివి9 కన్నడ సిఓటర్స్ | 83:94 | 100:112 | 21:29 |

# పోలింగ్ ప్రశాంతం
### విజయపుర జిల్లాలో పోలింగ్ వాహనంపై దాడి
### ఇవిఎంలు, వివిపాట్‌లు ధ్వంసం
### 23 మందిపై కేసులు నమోదు

**బెంగళూరు, మే 10:** కర్ణాటక అసెంబ్లీఎన్నికలకు బుధవారం జరిగిన పోలింగ్ చెదురు మదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. బిజెపి, కాంగ్రెస్, జనతా దళ్ సెక్యులర్, ఆమ్ ఆద్మీపార్టీలు తమతమ మేనిఫెస్టోలతో వరాలుకురిపించినా ఎగ్జిట్ పోల్ సర్వేల్లో మాత్రం అత్యధికంగా కాంగ్రెస్ పార్టీకే ఓటర్లుమొగ్గచూపించినట్లు తెలుస్తోంది సాయంత్రం ఐదు గంటల సమయానికి 65.69 శాతం పోలింగ్ నమోదయింది. అదే 2018లో జరిగిన పోలింగ్‌లో 72.36శాతం సగటున పోలింగ్ నమోదయింది. మొత్తం 3632 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేసారు. మొత్తం 5,31,33,054 మంది ఓటర్లుఉంటే 58,545 పోలింగ్‌స్టేషన్లలో ≫2



బుధవారం హైదరాబాద్‌లో ఓ పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు

# మొదలైన ఎంసెట్..
### అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష
### 91.5 శాతం హాజరు
### 12 నుంచి 14 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ఆతెలంగాణ రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023 పరీక్షలు బుధవారం ప్రారంభం అయ్యాయి. బుధవారం అగ్రికల్చర్, ఫార్మసీ, నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షను కొనసాగించారు. నేడు(గురువారం) కూడా పరీక్ష కొనసాగనుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో 1,15,292 మందిదరఖాస్తు చేసుకున్నారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షను నిర్వహించారు. ఉదయం సెషన్‌లో 91.33శాతం మంది విద్యార్థులు హాజరు కాగా.. మధ్యాహ్నం సెషన్‌లో 92.26 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో 95 పరీక్షా కేంద్రాల్లో.. ఆంధ్రప్రదేశ్‌లో 18 కేంద్రాల్లో పరీక్షను నిర్వహించారు. పరీక్షను ఉదయం 9గంటల నుంచి 12గంటల వరకు ≫2

# 88.53%
## టెన్త్‌లో బాలికలే టాప్
### బాలురు 84.68%.. మొత్తం 86.6% ఉత్తీర్ణత
### జూన్ 14 నుంచి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ
### ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు
### ఫలితాలు విడుదల చేసిన మంత్రి సబిత



బుధవారం హైదరాబాద్‌లో టెన్త్ ఫలితాలు విడుదల చేస్తున్న విద్యా మంత్రి సబిత

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరిగిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 86.60 శాతం మంది విద్యార్థులు పాసయ్యారు. ఎస్ఎస్‌సీ ఫలితాల్లోనూ బాలికలే టాప్‌లో నిలిచారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్‌సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎస్ఎస్‌సీ ఫలితాలను విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎస్‌సీఈఆర్‌టీలో బుధవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన, ప్రభుత్వ పరీక్షల సంచాలకులు కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు నిర్వహించిన ఎస్ఎస్‌సీ పరీక్షలకు 4,84,370 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2621 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. 30వేల మంది ఇన్విజిలేటర్లు పరీక్షల విధుల్లో పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ జవాబుపత్రాల మూల్యాంకనాన్ని 18 కేంద్రాల్లో 25వేల మందితో నిర్వహించినట్టు తెలిపారు. పరీక్షల ప్రారంభంలో రెండు సంఘటనలు జరిగినప్పటికీ విద్యార్థులు ఏకాగ్రత కోల్పోకుండా పరీక్షలను పూర్తి చేశారని తెలిపారు. కరోనా నేపథ్యంలో రాష్ట్రంలో నిర్వహించిన టెన్త్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఉతీర్ణత సాధించారని తెలిపారు. రాష్ట్రంలో 86.60 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. బాలికలు 88.53 శాతం ఉత్తీర్ణత సాధించగా.. బాలురు 84.68 శాతం ఉత్తీర్ణత పొందారని తెలిపారు. రాష్ట్రంలోని 10వ తరగతి విద్యార్థులకు ≫2

### 13 ప్రైవేటు స్కూళ్లలో జీరో ఉత్తీర్ణత 2లో



బుధవారం హైదరాబాద్ జలసౌధలో జరిగిన సమావేశానికి హాజరైన అధికారులు

# ఇక కేంద్రం వంతు!
### తెలంగాణ, ఎపి నీటి వాటా సమస్య కేంద్రానికి నివేదిస్తామన్న కెఆర్ఎంబి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే10:** కృష్ణా జలాలలో రెండు రాష్ట్రాలకు నీటి వాటా తేల్చే అంశాన్ని కేంద్ర జలశక్తి శాఖకు నివేదించాలని నదీ యాజమాన్య బోర్డు నిర్ణయించింది. జల విద్యుత్ ఉత్పత్తి, రూల్ కర్వ్స్,వరద సమయంలో నీటి లెక్కలకు సంబంధించి జలాశయాల నిర్వహణ కమిటీని మరోమారు సమావేశ పర్చాలని నిర్ణయించారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు 17వ సమావేశం బుధవారంనాడు హైదరాబాద్ జలసౌధలో జరిగింది. చైర్మన్ శివనందన్ కుమార్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఈఎన్సీ మురళీధర్, ఏపీ జలవ నరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశి భూషణ్ కుమార్, ఈఎన్సీ నారాయణరెడ్డి ఇతర సభ్యులు,ఇంజనీర్లు పాల్గొన్నారు. బోర్డుకు సంబంధించిన బడ్జెట్,ఉద్యోగులు,సిబ్బందికి భత్యాలు,ఆడిటింగ్ సంబంధిత అంశాలపై సమావేశంలో చర్చించారు. తాగునీటి వినియోగాన్ని 20శాతంగానే పరిగణనలోకి తీసుకోవాలన్న తెలంగాణ వాదనపై సాంకేతికంగా అధ్యయనం చేయాలని బోర్డు నిర్ణయించింది. ఆర్డీఎస్ ఆధునీకరణపై సిడబ్ల్యూపీఆర్ఎస్ ద్వారా అధ్యయనాన్ని 3 నెలలలోపు పూర్తి చేసి,వచ్చే సీజన్‌లో మరమ్మత్తులు చేయాలని నిర్ణయించారు. అత్యవసర మరమ్మతులు ఏవైనా ఉంటే గుర్తించి తక్షణమే చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాలకు వాటా అంశంపై భేటీలో సుదీర్ఘంగా చర్చ జరిగింది. గత ≫2

# 'ఉగ్ర' అడ్డాగా హైదరాబాద్!

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరం ఉగ్రవాదులకు షెల్టర్ జోన్‌గా మారిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బాంబులపైనే హైదరాబాద్ ప్రజలు నివసిస్తున్నారని, ఎప్పుడు ఏం జరుగుతందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఎంఐఎం పార్టీ ఉగ్రవాదలుకు ఆశ్రయం ఇస్తుందన్నారు. బుధవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యాదర్శి ఎస్.ప్రకాష్‌రెడ్డి, అధికార ప్రతినిధులు ఎన్‌వి సుభాష్, సిహెచ్ విఠల్, పోరెడ్డి కిశోర్‌రెడ్డి, రిటైర్డ్ ఐపిఎస్ అధికారి కృష్ణ ప్రసాద్‌లతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. మంగళవారం అరెస్టు అయిన హిజ్బు ఉత్ తహరీర్ సంస్థ ఉగ్రవాదులు దొరికారని, ఈ సంస్థ ఐసిఎస్ కన్నా ప్రమాదకరంగా మారిందన్నారు. రసాయన, జీవ ఆయుధాలతో దాడులు చేస్తూ భయోత్పాతం సృష్టిస్తున్న సంస్థ అన్నారు. ఒంటరిగానే ఎవరిపైనే దాడులు చేసి కలకసం సృష్టిస్తున్న సంస్థ ఇది. ఇలాంటి ప్రమాదకరమైన సంస్థకు హైదరాబాద్ షెల్టర్ జోన్‌గా మారడం ఆందోళన కలిగిస్తుందన్నారు. తాము అనేక సందర్భాలలో పాతబస్తీలో రోహింగ్యాలకు షెల్టర్ జోన్‌గా మారిందని, మేం అనేక సందర్భాల్లో చెబుతూనే ఉన్నామన్నారు. అది ఈ రోజు నిజమైందన్నారు.

2016 జూలైలో ఐసిఎస్ ఉగ్రవాదులను అరెస్టు చేసిన సమయంలో ఓవైసి మాట్లాడుతూ వాళ్లకు బెయిల్ ఇప్పిస్తా, వాళ్ల తరుపున న్యాయ పోరాటం చేస్తానని అధికారికంగా ప్రకటించారన్నారు. ఆ రోజు బెయిల్ ఇప్పిస్తానన్న వ్యక్తే ఈ రోజు మెడికల్ కళాశాలలో ఉద్యోగమించి పెంచి పోషిస్తున్నాడన్నారు. జిహెచ్ఎంసిఎన్నికల సమయంలో తాను రోహింగ్యాలపై సర్జికల్ స్ట్రయిక్ చేస్తామంటే చాలా మంది మొరిగారన్నారు.

### అరెస్టయిన వారికి షెల్టర్ ఇచ్చింది ఒవైసియే!
### కెసిఆర్‌కు దమ్ముంటే ఒఆర్ఆర్ లీజుపై సిబిఐ విచారణ జరిపించాలి:
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్



మత విద్వేషాలు రెచ్చగొట్టడానికి, ఓట్లు పొందడానికి జిమ్మిక్కు చేస్తున్నారే తప్ప అలాంటిదేమి లేదని ట్విట్టర్ టిల్లు, ఓవైసి సోదరులు ఆనాడు మాట్లాడారు. ఐసిస్ ఉగ్రవాదులకు బెయిల్ ఇప్పిస్తానన్న ఓవైసి ఎట్లాండి వాడో ఆలోచించాలన్నారు. గతంలో ఐబి అధికారి అంకిత్ శర్మను 52 సార్లు పొడిచిన ఉగ్రవాదికి హైదరాబాద్‌లో షెల్టర్ ఇచ్చారన్నారు. పిఎస్ఐకి షెల్టర్ జోన్ ఎంఐఎం పార్టీ అన్నారు. రాజకీయాల కోసం ఎంఐఎ పార్టీ ఉగ్రవాదులను పెంచి పోషిస్తుంటే ఓట్ల కోసం బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎంఐఎంకు మద్దతు ఇస్తున్నాయన్నారు. ఇప్పటికే పాకిస్తాన్, బంగ్లాదేశ్‌కు చెందిన పౌరులు వీసా గడువు ముగిసినా హైదరాబాద్‌లోనే మకాం వేసి ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే అనుమానం ఉందన్నారు. నాడు డిప్యూటీ సిఎంగా, నేడు హోంమంత్రిగా ఉన్న వ్యక్తే రోహింగ్యాల కార్యక్రమాల వెళ్లారన్నారు. వాళ్లకు రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఇపిస్తున్నారన్నారు. సిఎం కెసిఆర్ పాలనలో దాదాపు 500 మందికిపైగా రిటైర్డ్ అయిన వాళ్లకు సలహాదారులుగా నియమించి వెయ్యికోట్ల ప్రజల సొమ్మును పంచిపెడుతున్నారన్నారు. ఇక్కడి ఉద్యోగాలను తీసుకుపోయి మహారాష్ట్రకు అప్పగిస్తున్నాడని, ఇక్కడి పైసలు తీసుకెళ్లి పంజాబ్ రైతులకు ఇస్తున్నాడన్నారు. ఇక పంచాయతీ సెక్రటరీల సమ్మెకు తాము పూర్తిగా మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. వాళ్లది న్యాయబద్ధమైన డిమాండ్ అన్నారు. ప్రభుత్వం బెదిరించినా అదరకుండా ఉద్యమం చేస్తున్న వాళ్లకు హాట్సాఫ్ అన్నారు. మీకు ఏ ఆపదొచ్చినా బిజెపిగా అండగా ఉంటుందన్నారు.జూనియర్ పంచయతీ ≫2

# మరో ఉగ్రవాది అరెస్టు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ఇస్లామిక్ స్టేట్స్ ఉగ్రవాద సంస్థ తరహాలో భారత్‌లో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడేందుకు కుట్రలు పన్నిన హిజ్బ్ ఉత్ తహ రీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థకు చెందిన సలాం అలియాస్ సల్మాన్ (27) అనే మరో ఉగ్రవాదిని మధ్యప్రదేశ్ యాంటి టెర్రరిస్టు వింగ్ (ఎటిఎస్), తెలంగాణ కౌ ంటర్ ఇంటెలిజెన్స్ సెల్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. దీంతో హైదరాబాద్‌లో రెండు రోజుల వ్యవధిలో ఆరుగురు ఉగ్రవాదులు పట్టుబడ్డారు. మంగళవారం నా డు ఇదే హెచ్‌యుటి సంస్థకు చెందిన ఐదుగురు ఉగ్రవాదులు అరెస్టవడం తెలిసిందే. ఇందులో నగరంలోని ఓ బడా రాజకీయ నేతకు చెందిన వైద్య కళాశాలలో హెచ్ఒడి గా వున్న మహమ్మద్ సలీంతో పాటు దక్షిణ మండల పరిధిలో డెంటిస్ట్‌గా వున్న షేక్ జునైద్, మరో బడా కంపెనీలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్న అబ్దుల్ రహమాన్, రోజువారి కూలీలుగా వున్న మహమ్మద్ అబ్బాస్, హమీద్‌లు వుండడం విదితమే. వీరి వద్ద నుంచి ఎయిర్ పిస్టళ్లతో పాటు పిల్లెట్లు, జిహాది సాహిత్యం, మరికొంత పేలుడు సామాగ్రి జప్తు చేయగా, అనంతరం వీరిని మధ్యప్రదేశ్ పోలీసులు విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా మంగళవారం నాడు తప్పించుకున్న సల్మాన్‌ను బుధవారం నాడు శివార్లలోని జవహర్‌నగర్‌లో పట్టుకున్నారు. ఇతని వద్ద కూడా జీహాది సాహిత్యంతో పాటు మరికొన్ని వస్తువులను జప్తు చేశారు. ఇతడిని కూడా వెటనే భోపాల్‌కు తరలించారు. కాగా పోలీసులు అరెస్టు చేసిన సల్మాన్ ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వాడుగా తేలింది. కొన్నేళ్ల క్రితం హైదరాబాద్‌కు కుటుంబంతో వలసవచ్చిన ఇతను జ వహర్‌నగర్‌లో వుండసాగాడు. మరోవైపు పోలీసులు అరెస్టు చేసిన తన భర్త సల్మాన్ అమాయకుడని అతని భార్య మీడియాతో వాపోయింది. తన భర్తకు ఎలాంటి ఉగ్ర వాద సంస్థతో సంబంధాలు లేవని ఆమె వెల్లడించింది.

# సెప్టెంబరు 17న కాంగ్రెస్ మేనిఫెస్టో
### ఉపాధి అవకాశాలు పెంచుతాం: రేవంత్



**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్ సభ విజయవంతం అయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యోగాలను ఖాళీ చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి అసెంబ్లీకి ఒక ఐటిఐ కాలేజీ, ప్రతి పార్లమెంటుకు ఒక పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. ఉపాధి అవకాశాలను పెంచుతామన్నారు. ప్రతి జిల్లాకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. దేశంలో సిపిఎస్‌లను అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఓబిసి, మహిళలు, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు డిక్లరేషన్ ఉంటుందన్నారు. సెప్టెంబరు 17వ తేదిన కాంగ్రెస్ మ్యానిఫెస్టోను విడుదల చేస్తామని, అధికారంలోకి రాగానే సెప్టెంబరు 17ను అధికారికంగా నిర్వహిస్తామన్నారు. ఓబిసి జనగణన నిర్వహిస్తామన్నారు. రాజకీయ స్వార్థం కోసమే సమగ్ర సర్వేను కెసిఆర్ బయటపెట్టలేదన్నారు. సమగ్ర సర్వేను కెసిఆర్ ఎన్నికల కోసం ఉపయోగించుకున్నారన్నారు. కెసిఆర్ బిజెపి కోసం కర్నాటక ఎన్నికలలో పనిచేసారన్నారు. జెడిఎస్ కోసం కర్నాటకలో ఎంఐఎంను కెసిఆర్ నియంత్రన చేశారని, అక్కడ అసదుద్దిన్ ఓవైసి ఎందుకు ప్రచారం చేయలేదని ప్రశ్నించారు. కర్నాటకలో హంగ్ వస్తే బిజెపికి జెడిఎస్ మద్దతు ఇచ్చే విధంగా కెసిఆర్ వ్యూహ రచణ చేశారని, ఎంఐఎం ఓట్లు చీలిస్తే జెడిఎస్‌కు నష్టం జరుగుతుందని కెసిఆర్ భావించారన్నారు. కర్నాటక ఎన్నికలలో కెసిఆర్ వ్యూహాత్మక మౌనం పాటించారన్నారు. జెడిఎస్ కోసం డబ్బులు ఖర్చు చేశారన్నారు. కాంగ్రెస్ ఇచ్చే హామీలనిన సాధ్యమవుతాయన్నారు. బడ్జెట్ అమలులో కెసిఆర్ ప్రాధాన్యత వేరు, కాంగ్రెస్ ప్రాధాన్యత వేరు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమానికి ప్రాధన్యత ఇస్తుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ≫2

# ఆగని 'పంచాయతి' సమ్మె
### ప్రభుత్వం అల్టిమేటం ఇచ్చినా పట్టించుకోని వైనం

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీరాజ్ కార్యదర్శులసమ్మె యధావిధిగా బుధవారం సైతం కొనసాగింది. మంగళవారం సాయంత్రం వరకు విధుల్లో చేరాలని ప్రభుత్వం అల్టిమేటం జారీ చేసింది, సాయంత్రం 5గంటలలోపు డ్యూటీలో చేరకుంటే వారిని విధుల నుంచి తొలగిస్తామంటూ ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ ఆదేశాలను, అల్టిమేటాన్ని వారు పట్టించుకోలేదు. యధావిధంగా సమ్మెను కొనసాగిస్తూనే ఉన్నారు. తమ డిమాండ్‌లను పరిష్కరించే వరకు తగ్గేది లేదంటూ సమ్మెలోనే ఉన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేయడం నిబంధనలను ఉల్లంఘించడమే అంటే కాదు సబబమే అంటున్నారు. చట్టవిరుద్ధంగా ఏప్రిల్ 28, 2023 నుంచి సమ్మెకు వెళ్లారని, నిబంధనలను అతిక్రమించి సమ్మెకు దిగడం వల్ల జెపిఎస్‌లు తమ ఉద్యోగాలలో కొనసాగే హక్కును కోల్పోయారంటూ ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. మంగళవారం సాయంత్రం 5గంటలలోపు విధుల్లో చేరాలంటూ ఆదేశాలు జారీ చేసిప్పటికీ కార్యదర్శులు మాత్రం ససేమిరాఅంటున్నారు. పంచాయతీ కార్యదర్శుల క్రమబద్దీకరణ విషయంలో ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని కార్యదర్శులు ఆరోపణలు గుప్పిస్తున్నారు. తాము ఎంతో కష్టపడి పనిచేసిన్పటికీ ప్రభుత్వం తమను గుర్తించడం లేదని ఆరోపణలు చేస్తున్నారు. క్రమబద్దీకరణకు సంబందించి 13 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపిస్తున్నారు. మరోవైపు మరొక సంవత్సరం తరువాతే క్రమబద్ధీకరణ అంటూ ≫2



రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి సందర్భంగా మంగళవారం కోల్‌కతాలో నివాళులర్పిస్తున్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

# కర్ణాటకలో నేడే పోలింగ్

ఒకే విడతలో బుధవారం పోలింగ్ జరుగుతుంది. గతంలో 113 స్థానాలు గెలిచిన పార్టీ అధికారంకోసం మరోసారి పట్టుబిగిస్తోంది. ఇప్పటికే ఎన్నికల పోలింగ్‌కుసంబంధించి అన్ని రకాల ఏర్పాట్లుపూర్తిచేసిన యంత్రాంగం ఇవిఎంలను పోలింగ్‌కేంద్రాలకు తరలించారు. బెంగళూరులోని ప్యాలెస్‌రోడ్డులోని పోలింగ్‌కేంద్రాల్లో ముఖ గుర్తింపు సైతం అమలుచేస్తున్నారు. మొత్తం 5.21 కోట్లమంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 2.59కోట్లమంది మహిళా ఓటర్లు కాగా 2.62 కోట్లమంది పురుషులున్నారు. కర్ణాటకలో తొలిసారి 9.17 లక్షలమంది ఈసారి ఓటుహక్కు వినియోగించుకోబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 58,282 పోలింగ్‌స్టేషన్లను సిద్ధంచేసింది. వీటిలో 1320 కేంద్రాలను మహిళా అధికారులే నిర్వహిస్తారు. స్టేషన్‌కు సగటున 883 మందిప్రజలు ఓటువేయనున్నారు. కర్ణాటకలోని మొత్తం ఓటర్లలో 17శాతం లింగాయత్‌లు, 15శాతం మంది వొక్కలిగలు, 35శాతం ఓబిసిలు, 18శాతం ఎస్సీఎస్టీలు, 12.92శాతం ముస్లింలు, మూడుశాతం బ్రాహ్మణులు ఉన్నారు. ఈసారి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తొలిసారిగా ముఖ గుర్తింపు విధానాన్ని అమలుచేస్తున్నారు. ఈ వ్యవస్థలో పోలింగ్‌స్టేషన్‌లోని ఓటర్లు ఇసి చునావానా మొబైల్ అప్లికేషన్ ఉపయోగించాలి. ఇందుకోసం ఓటర్లు తమ ఫోటో గుర్తింపు కార్డు,నంబరు, మొబైల్ నంబర్ నమోదుచేసి ఒటిపిని జనరేట్‌చేయాలి. ఒటిపివచ్చినతర్వాత ఓటర్లు యాప్‌ద్వారా సెల్ఫీని అప్‌లోడ్‌చేయాల్సి ఉంటుంది. ఓటరు బూత్‌కు చేరినపుడు వెరిఫికేషన్‌కోసం వారి ముఖాన్ని ముఖగుర్తింపు టెక్నాలజీ ఉపయోగించి స్కాన్‌చేస్తారు. ఓటరు ఎపిక్‌లోని ఫోటో, ఇసి డేటాబేస్‌లోని ఫోటోతో మ్యాచ్ అయితే ఓటరు ఎలాంటి అదనపుపత్రాలు అందించకుండానే ఓటువేయవచ్చు. దివ్యాంగులు, పోలింగ్‌స్టేషన్లవద్ద వేచి ఉండే సమయం చాలవరకు తగ్గుతుంది. క్యూలో నిలుచోవాల్సిన అవసరం ఉండదు. ఫేక్ ఓటింగ్, ఇతర అవకతవకలను అరికట్టవచ్చని అంచనా. అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి 224 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దించింది. ప్రతిపక్ష కాంగ్రెస్ 223 స్థానాల్లో అభ్యర్థులను పోటీకి దించితే దేవెగౌడ స్థాపించిన జనతాదళ్ సెక్యులర్ పార్టీ 207రుని బరిలోకి దించింది. ఆమ్ ఆద్మీపార్టీ తరపున 209 మందిపోటీచేస్తున్నారు. బిఎస్‌పినుంచి 133మంది, జెడియునుంచి ఎనిమిది మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. సిపిఎం నుంచి నలుగురు పోటీచేస్తుండగా స్వతంత్రులు 918 మంది ఉన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని పార్టీలకు కలిపి మొత్తం 2613 మంది అభ్యర్థులుపోటీచేస్తున్నారు. కర్ణాటకలో 224 సీట్లు ఉండగా మేజిక్ ఫిగర్ 113సీట్లు సాధించిన పార్టీ అధికారం చేపడుతుంది. ఎన్నికల్లోవిజయం కోసం అధికార బిజెపి చతురంగ బలాలను వినియోగించింది. ప్రధానిమోదీ ప్రత్యేకించి తన ఫోకస్ మొత్తంకర్ణాటకపైనే ఉంచారు. రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించారు.

ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా రాహుల్ ప్రచారాన్ని హోరెత్తించింది. అస్వ స్థతతో ప్రచారానికి దూరంగా ఉన్న ఎఐసిసిమాజీ అధ్యక్షురాలు సోనియా సైతం ఈసారి రాహుల్ వెంట కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

# అందరికి 'సంక్షేమం'

కాల్‌సెంటర్ ప్రతినిధి సంప్రదింపులోకి వస్తారు.ఆయనకు సమస్యను చెప్పగానే ఫిర్యాదు నమోదు చేసుకుని వైఎస్ఆర్(యూనిక్ సర్వీస్ రిక్వెస్ట్) ఐడిని కేటాయిస్తారు.ఎప్పటికప్పుడు అర్జీ స్టేటస్ గురించి ఎస్ఎంఎస్ ద్వారా ఫిర్యాదికి అప్‌డేట్ అవుతుంది. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో మీకు ఎదురయ్యే మీ సమస్యలకు మరింత మెరుగైన నాణ్యమైన పరిష్కారం చూపాలన్న తపనతో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.ఈ కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్ తన వ్యక్తిగత కార్యాలయంలో మంగళవారం లాంఛనంగా కంప్యూటర్ బటన్ నొక్కి ప్రారంభించారు.ఈ సందర్భంగా తన కారా ్యలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్లు,ఉన్నతాధికారులు,ఆయా ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రమంత్రులు,శాసనసభ్యులు,క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థాయిల ప్రజా ప్రతినిధులతో సీఎం జగన్ వర్చువల్‌గా మాట్లాడుతూ సమస్యలను గమనిస్తే చాలా వరకు మానవ తప్పిదాలే అందుకు కారణమన్నారు.ప్రభుత్వం సమస్యలపై వినతి వచ్చినప్పుడు స్పందిస్తే, న్యాయంగా ధర్మంగా ఉంటే ఎటువంటి సమస్యనైనా పరిష్కరించవచ్చన్నారు.ఈ పద్ధతిలో ప్రభుత్వం లేకపోతేనే 90 నుంచి 95శాతం సమస్యలు వస్తాయన్నారు.పాదయాత్ర సందర్భంగా తాను అంశాలను గ్రహించానన్నారు.అందుకే ప్రభుత్వం ప్రజా సమస్యలపరిశీలనలో నిరంతరం పర్యవేక్షిస్తున్నదన్నారు..గత ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీలు రెచ్చిపోయి వ్యవహరించాయి.పెన్షన్ దగ్గర నుంచి సంక్షేమ పథకాల విషయంలో అర్హత అరాచకత్వం జరిగేదన్నారు.ఒక పథకం ప్రయోజనం జరగాలంటే జన్మభూమి కమిటీ పెద్దమనుషులు లంచం ఏ రాజకీయ పార్టీ అని అడా తీసేవారన్నారు.ఇళ్లు,పెన్షన్ల అన్నింటిలోనే అవినీతి,లంచగొండి తనం స్పష్టంగా కన్పించేవన్నారు.సంక్షేమ పథకాలను ఆరోగ్యం ఇచ్చి,ఇంతకన్నా ఇవ్వలేమని తెలిపారన్నారు. నా సుదీర్ఘ పాదయాత్రలో ఇవ్వన్ని చూసామన్నారు.సంక్షేమ,అభివృద్ధి పథకాలను అర్హత ఉన్న వాళ్ళు ఎంతమంది ఉంటే,అంతమందికి ఇవ్వడం,తమ పార్టీ, వేరే పార్టీని చూడకుండా ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.అదే విధంగా మాట రాకుండా అమలు చేస్తున్నామన్నారు.లంచాలు లేకుండా ఇవ్వడం, సంతృప్తి స్థాయిలో ఇవ్వడం, గ్రామ స్థాయిలో ఇవ్వగలిగాం.అన్ని పరిష్కారాలు దొరుకుతాయని పరిపాలనలో మార్పులు తెచ్చామన్నారు.తనకు ఓటు వేసిన వారికి,వేయని వారికి తాము సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు.జగనన్న మంచి చేస్తున్నాడని వారు భావిస్తే వారే తనకు మద్దతుగా నిలుస్తున్నారన్నారు. గ్రామ స్థాయిలో ఇవ్వగలిగితే, అన్ని సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయని పరిపాలనలో మార్పులు తీసుకుని వచ్చామన్నారు. గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. వ్యవస్థలో లంచాలు, వివక్షలేని గొప్ప మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రైతు భరోసా కేంద్రాలు,విలేజ్ క్లినిక్‌లు,ఫ్యామిలీ డాక్టర్,ఆస్పత్రుల్లో వైద్యసేవలు,పిల్లలు చదువుతున్న పాఠశాలలు ఇకరత్ర మనం ఎదుర్కొంటున్న సమస్యలు కనిపిస్తే ప్రజలు మరింత చేరువగా పరిపాలన తీసుకుని వచ్చేలా ఈ నాలుగేళ్లలో మన ప్రభుత్వ అడుగులు పడ్డాయన్నారు.అర్హత ఉన్న ప్రభుత్వ సేవలు అందకపోయినా, పథకాలు అందకపోయినా, ఆరోగ్యశ్రీ,పెన్షన్ కానుక, భూమి రికార్డులు ఇలా ఎలాంటి సేవ అయినా, మనం ప్రయత్నం చేసినప్పటికి కూడా మనకు ఫలితాలు రాని పక్షంలో నేరుగా మీ జగనన్నకు,మీ అన్నకు,మీ తమ్ముడికు,మీ ఇంట్లో మీ బిడ్డకే ఫోన్ కొట్టండన్నారు.1902కు ఫోన్ కొడితే,నేరుగా సీఎంఓ కే వస్తుందన్నారు.పరిష్కారం ఈ స్థాయిలో చూపించే గొప్ప అలోచనకు అడుగులు వేస్తున్నామన్నారు. మీరు ప్రయత్నం చేసినా పరిష్కారం కాని సమస్యలు నేరుగా తన దృష్టికే వస్తాయని సీఎం జగన్ తెలిపారు. కాల్ చేసాక మీకు వైఎస్ఆర్ రిఫరెన్స్ ఐడీ నెంబరు వస్తోందన్నారు.మీ ఫిర్యాదుకు అంత గౌరవం ఇస్తూ వైఎస్ఆర్ పేరు పెట్టామన్నారు. మీసమస్యను నా సమస్యగా భావించి,దాన్ని ఎక్కడికక్కడ ట్రాక్ చేస్తామన్నారు. నేరుగా సీఎంవోనే దీన్ని ట్రాక్ చేస్తోందన్నారు. ప్రతి అడుగులో కూడా ఎస్ఎంఎస్ ద్వారా, ఐవిఆర్ఎస్ ద్వారా మీ ఫిర్యాదు పరిష్కారంపై ఎప్పటికప్పుడు మెసేజ్‌లు, సందేశాలు వస్తాయన్నారు.లేని పక్షంలో నేరుగాను చూడవచ్చన్నారు.మండలాలు, జిల్లాలు, రాష్ట్ర సచివాలయాల్లో ,సీఎంవోలో ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లు పెట్టామన్నారు.సీఎంఓ, సీఎస్, డీజీపీ ముగ్గురు కూడా సమీక్షలు చేసి,ఈ కార్యక్రమాన్ని మరింత బలీయంగా ముందుకు తీసుకుని వెళ్తారన్నారు. ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్లలో ప్రతి చోటా కూడా మీ సమస్య పరిష్కారాన్ని మానిటరింగ్ చేస్తారన్నారు.సమస్యకు పరిష్కారం వచ్చే విధంగా అడుగులు ముందుకు వేస్తామన్నారు.సమస్య పరిష్కారం అయ్యాక ఫోన్ చేసి,మీ ఫీడ్‌బ్యాక్ తీసుకుంటారన్నారు. జగనన్న చెబుదాం కార్యక్రమంలో ఇవన్నీ కూడా జరుగుతాయన్నారు. వీటన్నింటి ద్వారా ప్రజలకు ఇంకా మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నాన్నారు.ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న తన దగ్గర నుంచి మొదలు పెడితే, అంతా ప్రజలకు సేవలకు అందించడానికి తామున్నా మన్నారు. కేవలం అధికారాన్ని చెలాయించడానికి కాదన్నారు.సచివాలయంలోని అధికారి నుంచి వాలంటీర్ వరకూ కూడా ప్రజలకు సేవకులమేనన్నారు. ప్రజలముఖంలో చిరునవ్వులకోసమే తమ ప్రభుత్వం ఉందన్నారు. ఈ ప్రభుత్వం అందరి ప్రభుత్వమన్నారు. భాగస్వాములైన అధికారులందరిని అభినందిస్తున్నానన్నారు. అంతా కలిసి కట్టుగా ఒక్కటై ప్రతిముఖంలో చిరునవ్వులు చూడాలన్నారు.ప్రభుత్వ ప్రతిష్టను మరింత పెంచే విధంగా సహకరిస్తారన్నారు.ప్రభుత్వానికి మరింత సమర్థతను పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు.జిల్లాలకు 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమ పర్యవేక్షణ కోసం జిల్లాలకు సీనియర్ ఐఏఎస్ అధికారులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించామన్నారు.క్రమం తప్ప కుండా జిల్లాలకు వస్తా రన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సమర్థవంతంగాఅమలయ్యే విధంగా చూస్తారన్నారు. మంత్రి గుడివాడ అమర్నాథ్,డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, సీఎంవో కార్యాలయ కీలకాధికారులు,ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి ఎలికోహెన్ మంగళవారం న్యూఢిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌తో భేటీ దృశ్యం

## వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి మంచి వేదిక 'జగనన్నకు చెబుదాం': మంత్రి బొత్స

విజయనగరం, మే9 ప్రభాత వార్త : ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలు పరిష్కరించుకొనేందుకు జగనన్నకు చెబుదాం ఒక మంచి వేదిక అవుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రజలు తమ సమస్యలను 1902 నెంబరుకు తెలియజేసి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ నెంబరుకు ఫోన్‌చేసి తెలియజేస్తే ఆ సమస్య నేరుగా సీఎం కార్యాలయానికి చేరుతుందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఒక మెరుగైన వేదికను ఏర్పరిచే లక్ష్యంతోనే జగనన్నకు చెబుదాం తీసుకువచ్చామన్నారు. తాడేపల్లి నివాసం నుంచి మంగళవారం జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లాల అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలకు నియమితులైన ప్రత్యేక అధికారులు ఆయా వ్యవస్థ బలోపేతంపై దృష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రజలు స్పందనలో ఇచ్చే వినతులు ఏ కారణం వల్లయినా పరిష్కారం కాకపోతే ఆటువంటి వినతులను ఈ సీఎం కార్యాలయ స్థాయిలో వాటికి పరిష్కారం చూపేందుకే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్సులో మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, శాసనసభ్యులు బడుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనరసయ్య, ఎమ్మెల్సీ పి.సురేష్ బాబు, జిల్లా ప్రత్యేక అధికారి, పాఠశాల విద్య కమిషనర్ సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.సి.ఎం.ఎస్. మాజీ ఛైర్మన్ కె.వి.సూర్యనారాయణ రాజు, ఏ.పి.టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రేగాన శ్రీనివాసరావు, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:09/05/23

DAY - SINGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 775328
2nd Prize Rs.7000/- 04895
3rd Prize Rs.3500/-
11468 22537 27714 35422 38078
50308 58606 69870 79992 94841
4th Prize Rs.200/-
1025 1108 1365 3399 4546 6212 6851
7685 7921 9518
5th Prize Rs.100/-
0595 1241 2192 2703 3372 4063 4231
7644 8261 8792
6th Prize Rs.50/-
0156 1885 3393 4371 6334 7774 9509
0341 1938 3397 4441 6399 7856 9523
0358 1982 3471 4566 6442 7907 9616
0404 2010 3546 4653 6451 7987 9747
0562 2109 3702 5042 6486 8369 9783
0626 2298 3752 5301 6725 8637 9856
0758 2510 3756 5489 6745 8673 9859
0862 2643 3759 5638 6898 8864 9922
0959 2647 3810 5703 7006 8898 9971
1028 2772 3824 5842 7117 9118 9986
1318 2857 3949 6009 7409 9120
1323 2861 4058 6073 7434 9233
1574 3126 4068 6078 7561 9355
1776 3279 4170 6121 7725 9464
1858 3379 4238 6124 7753 9482

DAY - KUIL SERIES Dr No:186
1st Prize Rs.100000/- 564531
2nd Prize Rs.7000/- 98529
3rd Prize Rs.3500/-
10812 13551 18300 24150 31861
79403 86739 87931 93236 96790
4th Prize Rs.200/-
1041 2034 3051 3760 3806 3889 6082
7277 9435 9863
5th Prize Rs.100/-
0761 1383 2312 2444 2651 3722 3924
6479 7022 7538
6th Prize Rs.50/-
0007 2354 3577 5463 6832 8284 9423
0204 2419 3907 5524 6834 8393 9485
0280 2533 3970 5531 7032 8526 9537
0311 2654 3999 5571 7108 8680 9580
0400 2678 4201 5645 7225 8919 9656
0424 2749 4255 5725 7272 8988 9811
0504 2782 4290 5806 7275 9090 9822
0628 2824 4310 6097 7397 9097 9864
0639 2855 4697 6218 7428 9113 9896
0715 3035 5188 6328 7513 9160 9900
1048 3046 5234 6331 7517 9245
1687 3047 5271 6342 7613 9252
1752 3072 5290 6366 7839 9275
2072 3120 5327 6489 8018 9317
2144 3423 5432 6744 8268 9332

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:09/05/23

DAY - ROSA SERIES Dr No:186
1st Prize Rs.100000/- 667723
2nd Prize Rs.7000/- 27859
3rd Prize Rs.3500/-
08767 09945 24092 31120 47907
53592 58893 72554 79635 98207
4th Prize Rs.200/-
1254 3370 3432 5868 5948 6112 8949
9003 9057 9672
5th Prize Rs.100/-
0776 2143 3023 4289 4455 5625 8643
9696 9753 9882
6th Prize Rs.50/-
0023 1815 3639 4772 6279 7139 8751
0086 1884 3808 4865 6312 7165 8807
0154 2002 3810 4947 6609 7221 8814
0168 2135 3815 5037 6628 7438 8898
0194 2173 3831 5238 6653 7478 8932
0359 2198 3918 5489 6657 7547 9015
0396 2319 4060 5646 6689 7688 9086
0617 2525 4204 5653 6694 7716 9369
0659 2544 4547 5704 6697 7746 9924
0714 2574 4557 5934 6861 8189 9935
0984 2950 4641 5939 6865 8280
0995 3161 4650 6033 6928 8304
1280 3244 4692 6046 6952 8331
1368 3467 4720 6207 7068 8489
1417 3637 4734 6230 7088 8562

DAY - DEAR SERIES Dr No:186
1st Prize Rs.100000/- 236845
2nd Prize Rs.7000/- 18804
3rd Prize Rs.3500/-
10975 24200 32916 36692 53697
55665 68540 70162 87025 93070
4th Prize Rs.200/-
2827 4723 5163 5603 5775 6662 7834
9013 9515 9816
5th Prize Rs.100/-
1360 1994 2007 2574 3214 5498 5611
6938 8720 9652
6th Prize Rs.50/-
0195 1682 3377 4977 6254 7343 9057
0210 1702 3575 5065 6545 7347 9149
0212 2206 3578 5157 6569 7742 9191
0337 2276 3619 5217 6633 8061 9247
0351 2329 3713 5222 6652 8301 9279
0482 2672 3914 5339 6714 8429 9291
0529 2677 3965 5343 6752 8501 9385
0593 2685 4171 5347 6788 8609 9455
0931 2778 4493 5627 6913 8626 9675
0951 2809 4539 5731 6953 8635 9873
1239 2832 4773 5767 6986 8659
1267 2885 4774 5838 7004 8667
1400 3138 4775 5920 7151 8858
1438 3310 4779 6013 7206 8870
1566 3315 4896 6021 7231 8941

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:09/05/23

DAY - THANGAM SERIES Dr No:186
1st Prize Rs.100000/- 326159
2nd Prize Rs.7000/- 01541
3rd Prize Rs.3500/-
04074 16752 19006 20650 47192
66574 68582 74376 88579 99610
4th Prize Rs.200/-
0010 0067 2366 2719 3028 4333 6659
7774 9147 9758
5th Prize Rs.100/-
1298 2878 5921 6377 7148 7223 7977
8292 8397 8740
6th Prize Rs.50/-
0218 1119 2090 3377 5634 7075 9267
0307 1285 2146 3485 5749 7108 9281
0337 1310 2277 3610 5780 7622 9286
0388 1505 2329 4248 5781 7905 9352
0454 1543 2341 4429 5852 7908 9544
0490 1593 2462 4512 5895 7937 9652
0591 1614 2556 4603 5968 8014 9683
0645 1702 2625 4682 6072 8394 9774
0870 1712 2700 5024 6138 8439 9841
0875 1720 2966 5041 6242 8611 9891
0880 1807 3034 5049 6479 8728
0941 1827 3037 5121 6547 9058
0946 1841 3056 5183 6822 9115
1105 1857 3244 5316 6837 9122
1106 1905 3271 5435 6868 9139

DAY - VAIRAM SERIES Dr No:45
1st Prize Rs.50000/- 728296
2nd Prize Rs.7000/- 63310
3rd Prize Rs.3500/-
20392 20596 27594 29690 35169
39001 63041 64617 87421 87594
4th Prize Rs.200/-
1434 2891 3155 4878 6228 7956 8159
8640 8879 9110
5th Prize Rs.100/-
2050 2312 2606 2839 4490 4804 6229
6485 7098 8770
6th Prize Rs.50/-
0170 1264 3419 4448 6270 7729 8638
0249 1346 3570 4459 6278 7775 8796
0293 1377 3636 4876 6283 7781 8974
0300 1508 3694 4993 6336 7791 8990
0528 1534 3725 5115 6443 7841 9237
0551 1587 3749 5156 6615 7843 9302
0557 1837 3750 5232 6756 7914 9347
0635 1961 3812 5265 6831 7954 9384
0640 2377 3887 5411 6856 8002 9953
0682 2585 3935 5685 6882 8066 9994
0687 3095 3961 5827 6962 8132
0763 3114 3982 5874 6991 8377
0933 3154 4190 5982 7381 8429
1013 3181 4192 6226 7503 8602
1134 3189 4226 6258 7610 8615

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:09/05/23

DAY - NALLANERAM SERIES Dr No:186
1st Prize Rs.50000/- 717641
2nd Prize Rs.7000/- 19719
3rd Prize Rs.3500/-
06283 16480 18505 22105 23184
35341 38779 42880 61337 72562
4th Prize Rs.200/-
0146 1004 4365 5123 5508 7916 8739
8843 9310 9609
5th Prize Rs.100/-
0140 0386 1271 2107 4142 4704 6026
6045 9302 9626
6th Prize Rs.50/-
0010 2275 3203 4588 5768 7325 8990
0092 2341 3233 4666 5806 7675 9021
0241 2375 3291 4876 5919 7708 9177
0245 2380 3794 4887 5975 7711 9207
0261 2397 3864 4984 6040 7739 9239
0272 2517 3893 5216 6050 8008 9327
0832 2559 3958 5254 6159 8039 9333
1248 2606 4005 5328 6287 8193 9853
1371 2773 4149 5436 6312 8234 9854
1609 2823 4154 5451 6313 8368 9928
1798 2843 4252 5519 6548 8409
1804 2894 4374 5628 6749 8520
1829 2899 4418 5649 7001 8629
2055 3006 4532 5739 7124 8633
2242 3069 4578 5743 7280 8791

DAY - MANI SERIES Dr No:45
1st Prize Rs.50000/- 551252
2nd Prize Rs.7000/- 25146
3rd Prize Rs.3500/-
02297 28350 31435 41420 56339
61571 65609 66507 68162 89374
4th Prize Rs.200/-
1847 1978 2367 2553 2793 5455 6797
7991 8627 9783
5th Prize Rs.100/-
4986 5074 5355 7100 7106 7410 8160
8187 8371 9672
6th Prize Rs.50/-
0154 1399 1958 3413 5875 7013 8242
0312 1449 1987 3593 5893 7134 8323
0322 1570 2334 3595 5894 7142 8369
0358 1607 2397 3688 5913 7181 8708
0378 1619 2432 3690 6028 7251 8753
0396 1628 2491 3742 6121 7330 8808
0421 1639 2671 3745 6413 7387 8813
0481 1642 2744 3908 6519 7611 8893
0611 1692 2877 3914 6631 7716 8915
0795 1725 3002 3934 6746 7800 9174
0868 1760 3007 4148 6750 7826
0883 1875 3069 4372 6755 7918
0922 1894 3143 4481 6822 8041
0973 1907 3321 4501 6959 8153
1085 1925 3338 5287 7009 8237

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:09/05/23

DAY - KUMARAN SERIES Dr No:186
1st Prize Rs.50000/- 936136
2nd Prize Rs.7000/- 27939
3rd Prize Rs.3500/-
03416 06288 40132 49611 49833
56007 57736 70587 80332 80356
4th Prize Rs.200/-
0384 2101 2516 2915 3381 3452 3653
7844 8076 9041
5th Prize Rs.100/-
2032 2611 3187 3309 6197 6818 7027
7065 8275 9742
6th Prize Rs.50/-
0067 1260 2735 4009 5970 7720 9192
0165 1404 2835 4059 6031 7810 9371
0273 1433 2913 4171 6126 7857 9474
0289 1569 2996 4174 6330 8028 9509
0304 1636 3050 4175 6367 8304 9589
0439 1914 3130 4203 6744 8329 9595
0483 1928 3176 4784 6846 8521 9613
0489 1972 3429 4851 6868 8562 9642
0560 2202 3538 4879 6874 8596 9786
0629 2213 3610 5180 6961 8698 9860
0650 2324 3727 5238 6979 8733
0743 2363 3749 5275 7006 8807
0764 2381 3756 5330 7194 8867
0920 2419 3978 5558 7248 8884
1203 2671 3996 5728 7667 9005

DAY - VISHNU SERIES Dr No:186
1st Prize Rs.50000/- 734400
2nd Prize Rs.7000/- 56311
3rd Prize Rs.3500/-
20624 21851 36918 50300 51403
53926 63880 84832 85994 91485
4th Prize Rs.200/-
3212 3596 3710 3816 3924 4020 5848
6315 6692 7488
5th Prize Rs.100/-
1462 2221 4182 4570 4916 6508 6613
7860 7882 9990
6th Prize Rs.50/-
0095 1591 2726 4297 5677 7182 8985
0293 1745 2802 4343 5711 7403 8993
0360 1809 3094 4378 5728 7423 9007
0630 1886 3199 4424 5858 7527 9116
0707 1944 3208 4564 5974 7682 9491
0926 1968 3275 4749 5993 7750 9613
1006 2072 3323 4831 6051 7875 9629
1171 2104 3446 4876 6062 7922 9739
1241 2355 3478 5034 6151 7997 9754
1249 2387 3493 5236 6372 8227 9899
1369 2439 3547 5288 6420 8228
1401 2533 3644 5375 6681 8315
1450 2563 3748 5392 6810 8665
1461 2686 3758 5515 6813 8788
1472 2713 3888 5530 7168 8809

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:09/05/23

SWARNALAXMI SERIES Dr No:186
1st Prize Rs.50000/- 735920
2nd Prize Rs.7000/- 57515
3rd Prize Rs.3500/-
13534 24328 35487 46940 57236
68104 68635 81346 81844 92709
4th Prize Rs.200/-
1236 1348 3119 3415 5405 6273 8049
8738 8963 9575
5th Prize Rs.100/-
0495 1138 1689 4098 5186 6176 7980
8043 8754 9898
6th Prize Rs.50/-
0046 1901 3009 4573 6066 7350 9269
0150 2091 3136 4609 6073 7487 9311
0187 2161 3158 4685 6279 7543 9314
0239 2168 3159 4807 6292 7591 9349
0344 2247 3291 4860 6444 7675 9493
0432 2301 3853 5022 6687 7710 9608
0863 2407 3901 5255 6708 7948 9651
1080 2489 3947 5480 6715 8380 9667
1219 2507 3955 5526 6843 8422 9953
1390 2521 3972 5543 6855 8717 9994
1599 2601 4017 5578 7067 8768
1653 2619 4196 5681 7103 8844
1657 2687 4224 5830 7124 9118
1740 2723 4456 5871 7150 9165
1827 2999 4515 5888 7276 9240

DAY - LION SERIES Dr No:45
1st Prize Rs.50000/- 523912
2nd Prize Rs.7000/- 34980
3rd Prize Rs.3500/-
12801 23145 34671 45844 56569
67223 78672 89462 91544 91703
4th Prize Rs.200/-
1303 1991 2093 2757 4736 5905 8068
8384 8442 8620
5th Prize Rs.100/-
0511 2958 4303 4471 4749 4901 4939
5722 7940 8477
6th Prize Rs.50/-
0137 1541 3094 4485 6453 7903 9052
0266 1643 3173 4729 6571 7989 9131
0307 1905 3437 4984 6671 8003 9181
0404 1913 3553 5115 6857 8118 9314
0474 2160 3590 5153 6975 8123 9481
0643 2179 3718 5281 7021 8293 9572
0681 2239 3763 5408 7174 8443 9611
0936 2271 3855 5565 7314 8447 9703
0956 2491 3894 5698 7392 8470 9763
0964 2734 3958 5805 7467 8594 9977
1228 2775 3978 5812 7615 8769
1254 2789 4051 6017 7657 8784
1266 2848 4261 6164 7678 8813
1331 2870 4289 6262 7712 8856
1427 3093 4461 6402 7726 8899

# 'ఉగ్ర' కలకలం!

వీరిని మధ్యప్రదేశ్ ఎటిఎస్ పోలీసులు విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా ఈ ఘటనపై తెలంగాణ పోలీసు శాఖ ఎలాంటి ప్రకటన విడుదల చేయక పోవడం గమనార్హం.

హైదరాబాద్ కేంద్రంగా మరోసారి ఉగ్రవాదుల కుట్ర భగ్నమయ్యింది. ప్రపంచ దేశాలను కొంతకాలం క్రితం వరకు వణికించిన ఐసిస్ తరహాలో ఉగ్రవాదాన్ని పెంచి పో షించేందుకుగానూ మధ్య ఆసియా, తూర్పు ఆసియాలోని పలు దేశాల్లో బలంగా వున్న హెచ్‌యుటి భారత్‌లో వేళ్లూనుకునేందుకు ప్రయత్నాలు చేయడంపై పక్కా సమాచారం అందుకున్న కేంద్ర నిఘా వర్గాలు దీనిపై మధ్యప్రదేశ్, తెలంగాణ పోలీసులను అప్రమత్తం చేశాయి. 2010లో ఢిల్లీలోని బాట్లా హౌస్ వద్ద ఇజ్రాయిల్ రాయబా రులతో పాటు వారి కుటుంబ సభ్యులు, ఆ దేశానికి చెందిన వారు గుమికూడిన చోట్ల ఇదే హెచ్‌యుటి ఉగ్రవాదులు పేలుడుకు పాల్పడడం సంచలనం రేపింది. ఈ ఘ టనలో పలువురు గాయపడడం అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. అంతకు ముందు ముంబాయిలోని తాజ్‌మహల్ హోటల్‌ను లక్ష్యంగా చేసుకుని ఐఎస్‌ఐ ఉ గ్రవాదులు దాడులు చేసిన సమయం లోనూ ఇజ్రాయిల్ దేశస్థులను టెర్రరిస్టులు టార్గెట్ చేశారు. ముంబాయి దాడుల్లో మరణించిన వారిలో ఇజ్రాయిల్ దేశానికి చెందిన వారు కూడా వున్నారు. ఇక తాజా విషయానికి వస్తే హెచ్‌యుటి కొంత కాలంగా భారత్‌లో బలపడేందుకు ప్రయత్నాలు చేయసాగింది. ఐసిస్ తరహాలో తాము బలపడాలని హెచ్‌యుటి లక్ష్యం. ఈ క్రమంలోనే పొరుగు దేశాలు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో ఈ సంస్థకు పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు వున్నారు. అయితే భారత్ లో ఈ సంస్థ ఆటలు సాగడం లేదు. 2010లో ఢిల్లీలో ఇజ్రాయిల్ దేశస్థులను టార్గెట్ చేయడంలో కొంతమేర సఫలమైనా ఆ తరువాత హెచ్‌యుటి కదలికలపై కేంద్రం నిఘా వుంచ డంతో పలుచోట్ల పలువురు అరెస్టయ్యారు. ఈ సంస్థకు చెందిన కొందరు ఉగ్రవాదులు భోపాల్‌తో పాటు హైదరాబాద్‌లో మకాం వేసినట్లు, వీరంతా ఆయా ప్రాంతాల లోని యువతను జీహాది వైపు మళ్లించేందుకు ప్రయత్నాలు చేయసాగారు. ఇందులో భాగంగా మహమ్మద్ సలీం అనే వైద్యుడు నగరంలోని ఓ ప్రముఖ వైద్య కళాశాల లో కీలక విభాగానికి హెచ్ఓడిగా వున్నాడు. ఇతగాడు ఆ కాలేజిలో అనేక మంది యువకులను జీహాది వైపు మళ్లించేందుకు ప్రయత్నించినట్లుగా సమాచారం. ఇదే సమ యంలో పాతబస్తీలో డెంటిస్టుగా వున్న షేక్ జునైద్, జగద్గిరిగుట్టలో వుంటున్న అబ్దుల్ రహమాన్ (ఇతను ఓ బడా సంస్థలో క్లౌడ్ ఇంజనీర్‌గా వున్నాడు), నగరంలోని పలుచోట్ల రోజువారి కూలీలుగా పనిచేస్తున్న అబ్బాస్, హమీద్‌లు కూడా హెచ్‌యుటిలో కీలకంగా వున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కాగా ఈ సమా చారం ఆధారంగా మధ్యప్రదేశ్ ఎటిఎస్, తెలంగాణ సిఐ సెల్ పోలీసులు మంగళవారం నాడు హైదరాబాద్‌లోని పటుచోట్ల సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి ఈ ఐదుగురిని అరెస్టు చేశారు. వీరితో పాటు వున్న సల్మాన్ అనే వ్యక్తి పారిపోగా అతని కోసం గాలించసాగారు. కాగా పట్టుబడ్డ ఐదుగురు ఉగ్రవాదుల వద్ద ఎయిర్ పిస్టళ్లతో పాటు పిల్లెట్లు, జీహది సాహిత్యం, కొంత పేలుడు సామాగ్రి, ఇంకొన్ని వస్తువులను జప్తు చేశారు. వీరిని వెంటనే విమానంలో భోపాల్‌కు తరలించారు. కాగా ఇదే సమ యంలో వీరి అనుచరులు 11 మందిని భోపాల్‌లో అక్కడి పోలీసులు అరెస్టు చేశారు.

**దేశంలో అల్లర్లు సృష్టించేందుకు హెచ్‌యుటి కుట్ర: ఎంపి హోం మంత్రి మిశ్రా వెల్లడి:** ఇదిలా వుండగా మధ్యప్రదేశ్‌తో పాటు తెలంగాణలో తమ రాష్ట్ర పోలీసులు హెచ్‌యుటి ఉగ్రవాదుల కోసం దాడులు నిర్వహించారని, ఈ సందర్భంగా 16 మంది ఉగ్రవాదులు పట్టుబడ్డారని మధ్యప్రదేశ్ హోం మంత్రి నరోత్తం మిశ్రా మంగళవారం సాయంత్రం భోపాల్‌లో మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. పట్టుబడ్డ ఉగ్రవాదు ల్లో 11 మంది భోపాల్‌లో, ఐదుగురు తెలంగాణలో దొరికారని ఆయన తెలిపారు. వీరంతా హెచ్‌యుటికి చెందిన ఉగ్రవాదులని ఆయన తెలిపారు. దేశంలో అల్లర్లు సృష్టిం చేందుకు, షరియా చట్టాన్ని అమలు చేసేందుకు ఈ సంస్థ ప్రయత్నిస్తోందని ఆయన తెలిపారు. కేంద్రనిఘా వర్గాలు అందించిన సమాచారం మేరకు తాము ఈ దాడు లు నిర్వహించి, 16 మంది ఉగ్రవాదులను పట్టుకున్నామని, వీరిని విచారిస్తున్నామని, వీరి కుట్రలను చేధిస్తామని మిశ్రా వెల్లడించారు. హెచ్‌యుటి ఆటలు సాగనివ్వబోమని ఆయన తెలిపారు.

## వారం - వర్జ్యం

**10-5-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, కృష్ణ పక్షం, కార్తి భరణి

పంచమి మ.03-15; పూర్వాషాఢ సా.05-48

వర్జ్యం రా.01-17 ల 02-46

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు లాభదాయకం.

**వృషభం:** ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వాహన యోగం.

**కర్కాటకం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**సింహం:** పాప కార్య చింతన మంచిది కాదని తెలుసుకుంటారు.

**కన్య:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**తుల:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. పాత రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**ధనస్సు:** వ్యాపారులకు బాగుంటుంది. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి.

**మకరం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆకస్మిక ధన లాభం.

**కుంభం:** కుటుంబ సభ్యుల మధ్య ఐకమత్యం కొరవడుతుంది.

**మీనం:** సామాన్య ధన లాభం. దేశ సంచారం చేస్తారు. ఆరోగ్యం బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 12వ తరగతిలో 600కు 600 సాధించిన నందినిని అభినందించిన స్టాలిన్

## ఉన్నత చదువులకు సాయం చేస్తానని హామీ

**చెన్నై, మే 9:** తమిళనాడు ప్లస్ టు ఫలితాల్లో 600కు 600 మార్కులు సాధించిన విద్యార్థిని ఎస్.నందినిని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అభినందించారు. 12వ తరగతి పరీక్షల్లో రాష్ట్రంలో టాపర్‌గా నిలిచిన నందినికి ఉన్నత చదువులకు అవసరమైన సాయం చేస్తామని స్టాలిన్ హామీ ఇచ్చారు. ప్లస్ టులో ఆరు సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కుల చొప్పున సాధించిన నందిని మంగళవారం ఉదయం తన కుటుంబసభ్యులతోపాటు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, విద్యాశాఖ అధికారులతో కలిసి సిఎం స్టాలిన్ కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడిన స్టాలిన్..నందినిని చూసి గర్వపడుతున్నా నన్నారు. తదుపరి చదువులకు ఏ సాయం కావాలన్నా తనను సంప్రదించాలని స్టాలిన్ సూచించారు.

దిండిగల్లు జిల్లాకు చెందిన నందిని తండ్రి కార్పెంటర్‌గా పనిచేస్తున్నారు. అన్నామలైయార్‌మిల్స్ బాలికల హయ్యర్ సెకండరీ స్కూల్‌లో చదివిన నందిని..తమిళ్, ఇంగ్లీష్, ఎకనామిక్స్, కామర్స్, అకౌంటెన్సీ, కంప్యూటర్ అప్లికేషన్ సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కులు సాధించింది. ఈ క్రమంలో ఆమెకు ఫోన్ చేసి అభినందించిన స్టాలిన్ ఆహ్వానించగా.. వారు సిఎం కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా నందినికి స్టాలిన్ బహుమతులు అందించారు.

చదువు ఎవరూ దొంగతనం చేయలేని ఆస్తి అని పలు సందర్భాల్లో తాను చెప్పిన విషయాన్ని స్టాలిన్ గుర్తు చేశారు. విద్యనే ఆస్తిగా భావించి చదివానని ఆ బాలిక ఓ ఇంటర్వ్యూలో చెప్పడం చూసి గర్వపడుతున్నానన్నారు. టాపర్‌గా నిలిచిన నందినిని అభినందించిన వీడియోను స్టాలిన్ తన ట్విట్టర్‌లో షేర్ చేశారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నందినిలాంటివారు తమిళనాడు గౌరవ చిహ్నాలని స్టాలిన్ అభివర్ణించారు. స్టాలిన్‌తో సమావేశం అనంతరం నందిని విలేకర్లతో మాట్లాడారు. స్టాలిన్‌తో సమావేశం కావడం, ఆయన నుంచి గిఫ్టులు అందుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానని నందిని అన్నారు. తాను సాధించిన విజయం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకే అంకితమన్నారు. తాను ఆడిటర్ కావాలనుకుంటున్నట్లు నందిని తెలిపారు.

## వివేకా హత్య కేసు... గంగిరెడ్డి బెయిల్ రద్దును సుప్రీం కోర్టులో సవాల్ చేసిన సునీతా రెడ్డి

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ఆయన తనయ డాక్టర్ సునితా రెడ్డి మరోసారి సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఎ1గా వున్న ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దు షరతులను ఆమె సుప్రీంకోర్టులో బుధవారం సవాల్ చేశారు. గంగిరెడ్డి గతంలో బెయిల్‌ను దుర్వి నియోగం చేశాడని, సాక్షులను బెదిరించాడని ఆమె తెలిపారు. ఈ క్రమంలో గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేసిన హైకోర్టు ఇదేసమయంలో కొన్ని షరతులు విధించడాన్ని ఆమె తప్పుపట్టారు. గంగిరెడ్డి బెయిల్ రద్దు కావడంతో అతను సిబిఐ కోర్టులో లొంగిపోవడంతో న్యాయస్థానం చంచల్‌గూడ జైలుకు తరలించడం తెలిసిందే. అయితే బెయిల్ రద్దు సందర్భంగా షరతులను వెంటనే రద్దు చేయాలని సునితా రెడ్డి సుప్రీం కోర్టును కోరారు.

## జూన్ 14 నుంచి 22 వరకు టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

### 26 వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం
### ఉదయం 9.30 గంటల నుంచి 12.45 వరకు పరీక్షలు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బుధవారం ప్రకటించిన ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 86.60 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫెయిలైన విద్యార్థులకు జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ ఏడాది నుంచి టెన్త్ విద్యార్థులకు 11 పేపర్లను కాకుండా 6 పేపర్లతో పరీక్షలను నిర్వహించారు. ఇకపై ప్రతి ఏడాది 6 పేపర్లకే పరీక్షలను నిర్వహించనున్నారు. అలాగే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను కూడా 6 పేపర్లకే నిర్వహించనున్నారు. జూన్ 14 నుంచి 22 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల సంచాలకులు బుధవారం ప్రకటించారు. పరీక్ష ఫీజును విద్యార్థులు స్కూల్స్‌లో ఈ నెల 26 వరకు చెల్లించడానికి అవకాశం కల్పించారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 12.45 వరకు నిర్వహిస్తారు.

**అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల షెడ్యూల్**
**జూన్ 14(బుధవారం), .... ఫస్ట్ లాంగ్వేజ్**
**జూన్ 15(గురువారం) .... సెకండ్ లాంగ్వేజ్**
**జూన్ 16(శుక్రవారం) .... థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్)**
**జూన్ 17(శనివారం) .... గణితం**
**జూన్ 19(సోమవారం)....జనరల్ సైన్స్(భౌతిక శాస్త్రం, బయాలజీ)**
**జూన్ 20(మంగళవారం) .... సోషల్ స్టడీస్**
**జూన్ 21(బుధవారం) .... ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-1**
**జూన్22(గురువారం) .... ఓఎస్ఎస్‌సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-2**

## తెలంగాణ రైతుల శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** తెలంగాణ రైతుల శ్రేయస్సుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 2021-22 రబీ పంట కాలానికి సంబంధించి 15లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ రైస్‌ను తెలంగాణ రైతుల నుంచి సేకరించేలా అనుమతులు మంజూరు చేయా లని గత నెలలో కేంద్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి పీయూష్‌గోయాల్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. ఈ లేఖపై కేంద్ర మంత్రి స్పందిస్తూ 2021-22 రబీ/2022-23 ఖరీఫ్ పంటకాలానికి సంబంధించి మొత్తం 13.73లక్షల మెట్రిక్ టన్నుల పారాబాయిల్డ్ రైస్ సేకరణకు, లక్ష్యానికి తగ్గినట్లుగా మిగిలిన బియ్యాన్ని రా రైస్ రూపంలో నిర్దేశించిన గడువులోపు ఎఫ్‌సిఐకి అందజేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రైతులను దృష్టిలో ఉంచుకుని 2021-22 రబీ పంటకాలానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐ బియ్యాన్ని అందించటానికి ఉన్న గడువును ఇప్పటికే పలుమార్లు పెంచినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం బియ్యాన్ని పూర్తిస్థాయి లో ఎఫ్‌సిఐకు అందించని కారణంగా చివరగా మరో అవకాశం ఇవ్వమని తన విజ్ఞప్తి మేరకు మే 31వ తేది వరకు గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుందన్నారు. కనీస మద్దతు ధరను చెల్లించి తెలంగాణ నుంచి కేంద్ర ప్రభుత్వం అత్యధిక మొత్తంలో బియ్యాన్ని సేకరిస్తుందన్నారు. పెరుగు తున్న సేకరణకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మిల్లింగ్ సామార్థ్యాన్ని పెంచుకోవాలని పదేపదే తెలియజేస్తున్నప్పటికీ ఆ విధంగా చర్యలు చేపట్టడం తో రాష్ట్ర ప్రభుత్వం విఫలమవుతూ వస్తుందన్నారు. కనీసం ఇకనైనా రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని, సమయానికి ధాన్యాన్ని సేకరించి, పెరుగుతున్న సేకరణకు అనుగుణంగా మిల్లింగ్ సామార్థ్యాన్ని పెంచుకుని, రీ సైకిల్డ్ బియ్యం సరఫరాను అరికట్టి ఒప్పందం మేరకు ఎఫ్‌సిఐకి సకాలంలో బియ్యాన్ని అందించడంలో ఒక నిర్దష్ట ప్రణాళికలను రూపొందించుకుని రైతులనశ్రేయేస్సుకు కృషి చేయాలని కిషన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## విత్ హెల్డ్‌లో హారీష్ ఫలితాలు

### కోర్టు తీర్పు నేపథ్యంలో ఫలితాలను ప్రకటించాలని మంత్రికి ఎన్ఎస్‌యుఐ విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** 10వ తరగతి పరీక్షల్లో హన్మకొండ జిల్లాలో హిందీ ప్రశ్నాపత్రం బయటకు వెళ్లిన ఘటనలో బాధిత విద్యార్థి హరీష్ ఫలితాలను అధికారులు ప్రకటించ లేదు. ఫలితాలను ప్రకటించకుండా విత్‌హోల్డ్‌లో పెట్టారు.

అయితే కోర్టు విద్యార్థికి పరీక్షలు రాయడానికి అనుమతి ఇవ్వాలని తీర్పు ఇచ్చిన నేపథ్యంలో అతడిని పరీక్షలకు అనుమతి ఇచ్చి..ఇప్పుడు ఫలితాలను ఇవ్వకుండా విత్ హోల్డ్‌లో పెట్టడం సరైంది కాదని.. వెంటనే హరీష్ ఫలితాలను ప్రకటించాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసి హరీష్ టెన్త్ ఫలితాలను ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అయితే కోర్టు పరీక్షలకు అనుమతి ఇవ్వాలని తీర్పు ఇవ్వ దంతో..పరీక్షలకు అనుమతి ఇచ్చామని.. అయితే ఫలితాలను ఇవ్వాలని తీర్పులో లేదని మంత్రి చెప్పారని వెంకట్ చెప్పారు. హరీష్ ఫలితాలను ప్రకటించాలని నేడు(గురువారం) హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేయనున్నట్టు చెప్పారు. 10వ తరగతి పరీక్షలు ప్రారంభం అయిన రెండో రోజు ఏప్రిల్4న హిందీ పరీక్ష జరుగుతున్న సందర్భంలో హన్మకొండలోని ప్రభుత్వ పాఠశాలలో హరీష్ పరీక్ష రాస్తుండగా.. ఒక వ్యక్తి తనను బెదిరించి ప్రశ్నాపత్రం లాక్కొని ఫోటో తీసుకొని వెళ్లాడని.. అనంతరం అతను ప్రశ్నాపత్రాన్ని సోషల్ మీడియాలో పెట్టి పేపర్ ఔట్‌కు కారణమయ్యాడని హరీష్‌ను పాఠశాల విద్యా శాఖ అధికారులు 5 సంవత్సరాలు డిబార్ చేశారు. అయితే జరిగిన ఘటనలో తనకు సంబంధం లేదని కాబట్టి తనను పరీక్షలకు అనుమతించాలని కోర్టుకు వెళ్లడంతో కోర్టు హరీష్‌ను పరీక్షలకు అనుమ తించాలని తీర్పుఇచ్చింది.

ఈ నేపథ్యంలో అతన్ని పరీక్షలకు అనుమతించారు. కానీ పరీక్షలు నిర్వహిం చిన అనంతరం ఫలితాలుఇవ్వకుండా హిందీ పరీక్షలో మాల్‌ప్రాక్టిస్ కేసునమోదు చేసిన నేపథ్యంలో ఫలితాలను విత్‌హెల్డ్‌లో పెట్టినట్టు అధికారులు చెబు తున్నారు.జనరల్‌గా మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదైతే వారి ఫలితాలను ప్రకటించకుండా విత్‌హెల్డ్‌లో పెడతారని అధికారులు చెబుతున్నారు.

## 216 మంది ప్రభుత్వ స్కూల్స్ పిల్లలకు 10/10 జిపిఎ

### మొత్తంగా 6163 మందికి 10/10 జీపీఏ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్ స్కూల్స్‌లో చదివిన పిల్లలు కూడా 10/10 గ్రేడ్ పాయింట్ యావరేజ్(జీపీఏ) సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ స్కూల్స్‌లో చదివిన వారిలో 9మంది.. జిల్లా పరిషత్ స్కూల్‌లో చదివిన పిల్లల్లో 184 మంది, ఎయిడెడ్ స్కూల్స్‌లో చదివిన వారిలో 23 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలకు హాజరైన వారిలో 86.6 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత సాధించిన వారిలో 6163 మంది 10/10 జీపీఏ సాధించారు., బీసీ గురుకులాల్లో 200 మంది, కేజీబీవీల్లో 20 మంది, మోడల్ స్కూల్స్‌లో 107 మంది, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో 59 మంది, మైనారిటీ గురుకులాల్లో 46 మంది, సోషల్ వెల్ఫేర్ గురుకులాల్లో 126 మంది, గిరిజన గురుకులాల్లో 17 మంది, ప్రైవేటు స్కూల్స్‌లో 5372 మంది 10/10 జీపీఏ సాధించారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 10/10 జీపీఏ సాధించిన విద్యార్థులు రాష్ట్రంలో తగ్గారు. గత ఏడాది 11,343 మంది విద్యార్థులు 10/10 జీపీఏ సాధించగా.. ఈ ఏడాది 6163 మంది మాత్రే 10 జీపీఏ సాధించారు. 10 జీపీఏ 6163 మంది.. 9 నుంచి 9.8 జీపీఏను 83,597 మంది, 8 నుంచి 8.8 జీపీఏను 1,23,665 మంది, 7 నుంచి 7.8 జీపీఏను 1,16,673 మంది, 6 నుంచి 6.8 జీపీఏను 71,683 మంది, 5 నుంచి 5.8 జీపీఏను 17,279 మంది, 4 నుంచి 4.8 జీపీఏను 400 మంది విద్యార్థులు సాధించారు.

### గత యేడాది కంటే తగ్గిన ఉత్తీర్ణత

తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి 13 వరకు జరిగిన ఎస్ఎస్‌సీ వార్షిక పరీక్షల్లో 86.60 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అయితే ఇది 2021-22 విద్యా సంవత్సరంతో పోల్చితే తక్కువగా ఉంది. 2021-22 విద్యాసంవత్సరంలో 90 శాతం ఉత్తీర్ణత సాధించగా.. ఈ ఏడాది 86.6 శాతం ఉత్తీర్ణత సాధించారు. అంటే గత ఏడాది కంటే 3.4 శాతం ఉత్తీర్ణత తగ్గింది.

గత 5 సంవత్సరాల్లో ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణత శాతం వివరాలు

| సంవత్సరం | ఉత్తీర్ణతా శాతం |
|---|---|
| 2022-23 | 86.6 |
| 2021-22 | 90 |
| 2020-21 | 100(పరీక్షలు నిర్వహించలేదు) |
| 2019-20 | 100(పరీక్షలు రద్దు) |
| 2018-19 | 92.43 |

## బదలీలు, పదోన్నతుల తరువాతనే ఉపాధ్యాయ నియామకాలు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, జడ్‌పి పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ ఇప్పుడే జరిగేలా కనిపించడం లేదు. ప్రభుత్వం ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతులు నిర్వహించిన అనంతరం రేషనలైజేషన్ చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో ఉన్న ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను గుర్తించి వాటికి నోటిఫికేషన్‌ను నిర్వహించాలని రాష్ట్ర సర్కార్ భావించింది. అయితే బదలీలు, పదోన్నతులు చేపట్టడానికి పాఠశాల విద్య శాఖ షెడ్యూల్ జారీ చేసి ఉపాధ్యాయుల నుంచి ఆప్షన్లు తీసుకున్న అనంతరం కొందరు ఉపాధ్యాయులు కోర్టును ఆశ్రయించడంతో బదలీలు, పదోన్నతులు ప్రక్రియ ఆగిపోయింది. కేసు విచారణ వచ్చే నెల 13న ఉన్నందున అప్పటి వరకు ఉపాధ్యాయుల నియామకంపై నిర్ణయం తీసుకునే అవకాశం లేదు. విచారణ అనంతరం ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులపై తేలే అవకాశం ఉంది. అయితే ఉపాధ్యాయుల బదలీలకు సంబంధించి కేసు ఉన్నందున పదోన్నతులు ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నాయి. రాష్ట్రంలోని నిరుద్యోగులు, బీఎడ్, డీఎడ్ పూర్తయి.. టెట్, సెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 80వేల ఉద్యోగాల్లో అన్ని శాఖల నుంచి నోటిఫికేషన్లు వచ్చాయని.. ఉపాధ్యాయుల నియామకం కోసం కూడా వెంటనే నోటిఫికేషన్‌ను జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వాస్తవానికి ప్రభుత్వానికి కూడా ఉపాధ్యాయుల నియామకం ప్రక్రియను చేపట్టాలని ఉన్నప్పటికీ బదలీలు, పదోన్నతులపై కొందరు ఉపాధ్యాయులు కోర్టుకు వెళ్లడంతో ప్రభుత్వం వాటిపై కౌంటర్ దాఖలు చేయడానికి కసరత్తు చేస్తోంది.

ఈ సమస్య తీరితే గాని ఉపాధ్యాయుల నియామకానికి లైన్ క్లియర్ కాదని బుధవారం తనను కలిసిన విలేకరులతో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇష్టాగోష్టిలో చెప్పారు. రాష్ట్రంలోని 1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీపై కసరత్తు జరుగుతోందన్నారు. 6 నుంచి 10వ తరగతి వారికి కూడా ఇస్తే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుందని.. అయితే అలా సరఫరా చేయడానికి ఖర్చు ఎంత అవుతుంది.. ఎలా సరఫరా చేయాలనే అంశాలను పరిశీలిస్తున్నట్టు చెప్పారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేదానికంటే ముందే విద్యార్థులకు యూనిఫామ్స్‌ను సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి తెలిపారు.

## 2024-25 నుంచి ఎస్ఎస్‌సిలో ఆన్‌లైన్ మూల్యాంకనం

### పరిశీలిస్తున్న పాఠశాల విద్య శాఖ: అంతకుముందే 2023-24 నుంచి టెన్త్ విద్యార్థులకు ఆన్సర్ బుక్‌లెట్‌కు చర్యలు

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పాఠశాల విద్యలోని 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించే వార్షిక పరీక్షల జవాబు పత్రాలను ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2024-25 విద్యా సంవత్సరం నుంచి అమలు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. అయితే విద్యార్థుల జవాబు పత్రాలను ఆన్‌లైన్‌లో మూల్యాంకనం చేయాలంటే విద్యార్థుల జవాబు పత్రాలు బుక్‌లెక్ రూపంలో ఉండాల్సి ఉంటుంది. అయితే ప్రస్తుతం టెన్త్ విద్యార్థులకు ఇచ్చే ఆన్సర్‌షీట్ బుక్‌లెట్ రూపంలో లేదు. కాబట్టి వచ్చే ఏడాది 2023-24 విద్యా సంవత్సరం నుంచి టెన్త్ విద్యార్థులకు ఇచ్చే ఆన్సర్ షీట్‌ను బుక్‌లెట్ రూపంలో ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలను పాఠశాల విద్య శాఖ, ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు పంపించినట్టు సమాచారం. అయితే 10వ తరగతి విద్యార్థులకు సంబంధించిన ఆన్సర్‌షీట్‌ల ముద్రణ ప్రభుత్వ ముద్రణాలయంలో జరుగుతున్నందున దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అయితే ఇప్ప టికే ఓయూ పరిధిలో జవాబు పత్రాల మూల్యాంకనం, పాలిటెక్నిక్ విద్యార్థులు జవాబుపత్రాల మూల్యాంకనం ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. వచ్చే ఏడాది నుంచి ఇంటర్మీడయట్‌లోనూ అమలు చేయనున్నారు.

ఈ నేపథ్యంలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి పాఠశాల విద్యకు సంబంధించి టెన్త్ విద్యార్థులకు సంబంధించిన జవాబుపత్రాల మూల్యాంకనం కూడా ఆన్‌లైన్‌లో జరిగే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

రాష్ట్రంలో ప్రతి ఏడాది ఎస్ఎస్‌సీ పరీక్షలకు 4.50 లక్షల నుంచి 5 లక్షల మంది వరకు పరీక్షలకు హాజరు కానున్నారు. వారందరివీ కలిపితే సుమారు 30 లక్షల వరకు జవాబుపత్రాలు ఉండే అవకాశం ఉంటుంది.

## దేవుని ముందు అందరూ సమానమే

### తిరుమలలో తెలంగాణ గవర్నర్ తమిళిసై

**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనంలో సామాన్యభక్తులకు ప్రాధాన్యతనిచ్చి, దేవుని ముందు అందరూ సమానమేనంటూ టిటిడి తీసుకున్న నిర్ణయం ఆనందదాయకమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై ప్రశంసించారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి ఆహ్వానం లేకపోవడంతోనే అంబేద్కర్ విగ్రహావిష్కరణ, సచివాలయం ప్రారం భోత్సవాలకు హాజరుకాలేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆహ్వానించామని వారు చెప్పడంతోనే తాను ఆహ్వానం అందలేదని చెప్పాల్సి వచ్చింద న్నారు. ఆహ్వానం పంపలేదని తాను ఎవరినీ అడగలేదని గవర్నర్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలంతా బాగుండాలని శ్రీవేంకటేశ్వర స్వామిని కోరుకున్నట్లు ఆమె చెప్పారు. స్వామివారి బ్రేక్ సమయంలో మార్పు తీసుకురావడం చాలా మంచి నిర్ణయమన్నారు. టిటిడి సామాన్యభక్తుల పట్ల తీసుకువచ్చిన సంస్కరణలు అభినందించారు. తెలంగాణా గవర్నర్ తమిళిసై బుధవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శన సమయంలో ఆలయం లోనికివచ్చారు. తొలుత ధ్వజ స్తంభం మొక్కి వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నేటి నుంచి లక్ష్మీనరసింహా స్వామి ఆలయ మహాసంప్రోక్షణ

**తిరుమల,మే 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంకు అనుబంధంగా తిరుపతి లోని కపిలతీర్థంలోఉన్న లక్ష్మీనరసింహస్వామివారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమాలు గురువారం నుంచి మొదలవుతున్నాయి. గురువారం నుండి నాలుగురోజులు పాటు 14వతేదీ వరకు జరగనున్న ఈ మహాసంప్రోక్షణకు గురువారం సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 8గంటల వరకు ఆచార్య వరణం, పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ నిర్వహిస్తారు. 12వతేదీ శుక్రవారం ఉదయం పుణ్యాహవచనం, పంచగవ్యప్రాసన. వాస్తుహోమం, అకల్మషప్రాయశ్చిత్త హోమం, రక్షా బంధనం చేపడతారు. సాయంత్రం అగ్నిప్రతిష్ట, కుంభస్థాపన, కుంభారాధన, విశేష హోమం నిర్వ హిస్తారు. చివరగా 14వతేదీ ఉదయం 9గంటల నుంచి 10గంటల మధ్య మిథున లగ్నంలో లక్ష్మీ నరసింహస్వామికి మహాసంప్రోక్షణ నిర్వహిస్తారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పిస్తారు.

## నాలాల ప్రమాదాల నివారణకు జిహెచ్‌ఎంసి పటిష్టమైన భద్రతా చర్యలు

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** నగరంలో నాలాలు అన్యాక్రాంతం కాకుండా, నాలాలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జిహెచ్‌ఎంసి నాలా భద్రతకు చర్యలు చేపట్టింది. గత సంవత్సరం లాగానే ఈ వర్షాకాలంలో కూడా నాలా భద్రత ఆడిట్‌ను చేపట్టేందకు జిహెచ్‌ఎంసి పటిష్టమైన చర్యలు చేపట్టింది. రానున్న వర్షాకాలంలోన ప్రమాదాలు జరగకుండా, లోతట్టు ప్రాంతాల ప్రజలను ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకునేందుకు సర్కిల్ వారీగా నాలాల స్ట్రెచ్‌ను నిర్ధారించి ఒక్కొక్క స్ట్రెచ్‌కు ఏఈగానీ, డిప్యూటీ ఈఈలకు బాధ్యులను చేయాలని కమిషనర్ సూచించారు. ఈ నేపథ్యంలో అట్టి ఆదేశాల మేరకు డిప్యూటీ కమిషనర్‌లు, ఈఈలు ఒక్కొక్క స్ట్రెచ్‌కు ఒక ఇంజనీరింగ్ అధికారిని నియమిస్తూ, ఇఇలు, ఒక్కొక్క స్ట్రెచ్‌కు ఒక ఇంజనీరింగ్ అధికారిని నియమిస్తూ వారు తీసుకోవాలనఇసన చర్యలను నిర్లక్ష్యం లేకుండా చిత్త శుద్దితో విధులు చేపట్టాలని ఆదేశించారు. కేటాయించిన ప్రాంతాలలో పూడికతీత, ఇతర లోపాలను గుర్తించి ఏమైనా పెండింగ్‌లో ఉంటే వాటిని పనులను పూర్తిచేయాలన్నారు. ప్రహారీగోడల పునరుద్దరణ, చైన్ లింక్, ఫెన్సింగ్, బారికేడ్లు, ఓపెన్ నాలా, డ్రైన్‌ల ఫెన్సింగ్, హెచ్చరికల బోర్డులు, ప్రమాదాలు జరగకుండా సూచించే మార్కులు వాటితో పాటు ఓపెన్ నాలా బాక్స్‌డ్రెయిన్‌లు, స్టామ్ వాటర్ డ్రెయిన్‌లు కూడా ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోనున్నారు. అధికారులకు కేటాయించిన వాటి పునరుద్దణ చర్యలు తీసుకోవాలని, ఏ మాత్రం అజాగ్రత్త, నిర్లక్ష్యం మూలంగా ఇబ్బందులు జరిగిన ఎట్టి పరిస్థితుల్లోనే ఉపేక్షించేది లేదని అధికారులను హెచ్చరించారు. రోజువారీగా పూడికతీత ఫోటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. నాలాల పూడికతీతను వెంటనే తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు.

## అడవులు అంతరించిపోతే మానవాళికి మనుగడ లేదు

### తునికాకు కార్మికులకు బోనస్ చెక్కులు పంపిణీ చేసిన సభలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి




బుధవారం తునికాకు బోనస్ కార్మికులకు ఇచ్చే చెక్కును ఆవిష్కరిస్తున్న మంత్రి ఇంద్రకరన్ రెడ్డి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** అడవులు అంతరిం చుకుపోతే మానవాళికి మనుగడ లేదని అడవులను సంరక్షించుకునే బాధ్యత అంద రిదని తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. తునికాకు కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి దుమ్ముగూడెం మండలంలో పర్యటించి చెక్కులను అందించారు. ములకపాడు గ్రామం వద్ద అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తొలుత ములకపాడు సభా వేదికకు వచ్చే ముందు దుమ్ముగూడెం పీహెచ్‌సీ ఆవరణలో మంత్రి మొక్కను నాటారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం దేశంలో ఒక రోల్‌మోడల్‌గా నిలిచిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం కింద అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. హరితహారం కింద 2030 కోట్ల మొక్కలు నాటామని, తునికాకు సేకరణలో భాగంగా బీడీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న 2016 నుండి 2021 వరకు 5 సంవత్సరాలకు గాను పెండింగ్ బోనస్ ను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేందుకు నిధులు విడుదల చేసిందని, 43వేలమంది బీడీ కార్మికులకు సుమారు రూ.100 కోట్లు విడుదల చేసిందని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వం పోడు భూముల సమస్యలపై పరిష్కరించే విధంగా ఇటీవల సర్వేను నిర్వహించామని, సుమారు 1 లక్ష 50వేల మందికి నాలుగు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చే కార్యక్రమం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుందని మంత్రి తెలిపారు. అనంతరం దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన తునికాకు కార్మికులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి చేతులమీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో పీసీసీఎఫ్ఆర్ఎం దోబ్రియాల్, సీపీఎఫ్ వరంగల్ డీఈ బీమానాయక్, డీఎఫ్‌వో లక్ష్మణ్‌రంజిత్‌నాయక్, జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, తునికాకు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సహనం కోల్పోయిన ఇరు పార్టీల జిల్లా అధ్యక్షులు

### పొదెం, రేగా మధ్య వాగ్వాదం




**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :** ఒకరు అధికార పార్టీ .. మరొకరు ప్రతిపక్ష పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యేలు అయ్యి ఉండి దుమ్ముగూడెం మండలంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి ఆధ్వర్యంలోప్రభుత్వం అధికారికంగా చేపట్టిన ఒక కార్యక్రమం లో నువ్వెంత అంటే .. నువ్వెంత అనుకుని ఒకరిని ఒకరు దూషించుకుంటూ వేదికపైనే వాగ్వివాదానికి దిగిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీడీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి చేతులమీదుగా అందించే కార్యక్రమాన్ని చేపట్టింది. అందుకు దుమ్ముగూడెం మండలాన్న ఎంపిక చేసుకుని అటవీ శాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు గ్రామం వద్ద సభా వేదికను ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ప్రసం గించగా .. అనంతరం ప్రభుత్వ విఫ్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రసంగిస్తున్నారు. ఇంతలో రేగా ప్రసంగానికి అడ్డుతలుగుతూ భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో రాజకీయ పార్టీల గురించి మాట్లాడడం ఏమిటని ఆయన రేగాను ప్రశ్నించారు. రేగా ప్రసంగంలో తునికాకు కార్మికుల బోనస్ చెక్కుల పంపిణీ గురించి మాట్లాడి రాష్ట్రంలో కేసిఆర్ మూడవసారి అధికారం చేపడతారని అనడంతో భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య అడ్డుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల గురించి చెప్పాలి కానీ వచ్చే ఎన్నికల గురించి మాట్లాడడం ప్రసంగించడం ఏమిటని రేగా ప్రసంగానికి అడ్డుతగిలారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో భద్రాచలం డివిజన్‌ను ఎంతో అభివృద్ధి చేశామని, ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని పొదెం వీరయ్య అన్నారు. దీంతో రేగా కల్పిం చుకుని మీ కార్యక్రమాలు మీరు చెప్పుకోండి అని నువ్వెంత అంటే .. నువ్వెంత అనుకుని ఒకరిపై ఒకరు వాగ్వివాదానికి దిగుతూ దూసుకువెళ్ళారు. ఈ తరుణంలో అక్కడ ఉన్న అధికార యంత్రాంగం, ప్రజలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. జిల్లా కలెక్టర్ అనుదీప్, జిల్లా ఎస్పీ వినీత్, రాష్ట్ర అటవీ శాఖ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని ఇద్దరు ఎమ్మెల్యేలకు సర్ది చెప్పారు. ఈ తతంగం జరుగుతుండగానే ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రసంగించడానికి తయారయ్యారు. మంత్రి కూడా ఇద్దరిని వారించి ప్రసంగిం చడానికి సిద్ధమవుతున్న తరుణంలో వేదికపై కూర్చున్న ఎమ్మెల్యేలపై మరోసారి లేచి వాగ్వివాదానికి పడ్డారు. మరలా అధికారులు జోక్యం చేసుకుని ఇద్దరికి సర్ది చెప్పి కూర్చోపెట్టారు. ఒక పక్క అధికార పార్టీ బీఆర్ఎస్‌కు చెందిన జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, మరో పక్క ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్‌కు చెందిన జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య ఇద్దరి మధ్య తలెత్తిన ఈ వాగ్వివాదం ఎటు దారితీస్తుందోనని రాజకీయ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి.

## ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు వియ్యంకుడు, అల్లుడికి హైకోర్టు బెయిల్

**విజయవాడ,మే10,ప్రభాతవార్తప్రతినిధి:** జగజ్జననీ చిట్‌ఫండ్ కేసులో ఆర్థిక నేరాలకు పాల్పడ్డారన్న సిఐడి ఆరోపణలు ఎదుర్కొంటున్న టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరపు అచ్చెన్నాయుడి వియ్యంకుడు ఆదిరెడ్డి అప్పారావు,అల్లుడు శ్రీనివాస్ (వాసు)తకు ఏపీ హైకోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. జగజ్జనని చిట్‌ఫండ్‌పై వచ్చిన ఆర్థిక నేరాల ఆరోపణల నడుమ ఏపీ సీఐడీ వారి కేసు నమోదు చేసింది. కోర్టు వారి రిమాండ్‌ను విధించింది. దాంతో సీఐడీ కేసులో బెయిల్‌ను కోరుతూ హైకోర్టు ఆశ్రయించారు.రెండు రోజుల కితం ఈ కేసులో హైకోర్టులో అప్పారావు, వాసుల తరపున న్యాయవాదులు దమ్మాలపాటి శ్రీనివాస్, పోసాని వెంకటేశ్వర్లు వాదలను విన్పించారు. జగజ్జనని చిట్‌ఫండ్ నిర్వాహకులు సొమ్ము తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారని ఏ డిపాజిట్‌దారు ఫిర్యాదు చేయలేదన్నారు. ,జగజ్జననీ చిట్‌ఫండ్స్‌పై డిపాజిటర్ల చట్టం కింద సీఐడీ సమోదు చేసిన కేసు చెల్లదన్నారు.దీనిపై అడ్వోకేట్ జనరల్ తన వాదనలో చందాదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రెగ్యులేట్ చేసే అధికారం ప్రభుత్వానికి ఉందన్నారు.ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు రెండు రోజుల్లో ఆదేశాలు ఇస్తామని వెల్లడించింది.దీనిపై నేడు ఆదిరెడ్డి అప్పారావు,వాసులకు బెయిల్ మంజూరు చేసింది.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-సి
ప్రాథమిక ప్రకటన

గెజిట్ నెం. 20/2023 తేది: 19.04.2023
నెం: జ/194/2023 తేది: 19.04.2023

తెలంగాణ ప్రభుత్వానికి/మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం క్రింద ప్రెస్సర్ మెయిన్ లట్టుపల్లి కాలువ మరియు మామిడిమాడ కాలువ యొక్క కర్నే తండ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం KM 4.575 నుండి KM 5.050 వరకు భూమి ఎకరములు 4-10 గుంటలు వనపర్తి జిల్లాలో ఘనపూర్ మండలంలో గల పర్వతాపూర్ గ్రామం పరిమితిలో అవసర నిమిత్తం సేకరించనైనది. భూసేకరణ పునరావాస పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లా గోపాలపేట మండలంలో గల బుద్ధారం గ్రామము ప్రామాణిక కొలత కంటే తక్కువ (ఎకరములు 4-10 గుంటలు) కొలిచే డివిజన్ భూమి, దీని వివరాల వివరణ ఈ క్రింది సముపార్జన కోసం ప్రతిపాదించబడినట్లు తెలియజేయబడింది.

షెడ్యూల్

| క్ర. సం. | సర్వే నెం. | పట్టా వర్గీకరణం | భూ వర్గీకరణం | భూసేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం | పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు | సరిహద్దులు ఉ | ద | తూ | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | 186 | పట్టా | మెట్ట | 0-27 | ఇస్లావత్ రవి తండ్రి: ఇస్లావత్ హరియ | 187 | 185 | 189 | VB |
| 2 | 186 | పట్టా | మెట్ట | 0-27 | ఇస్లావత్ నాను తండ్రి: భాస్కర్ | 187 | 185 | 189 | VB |
| 3 | 186 | పట్టా | మెట్ట | 0-27 | ఇస్లావత్ చిట్టి భర్త : శ్రీను | 187 | 185 | 189 | VB |
| 4 | 186 | పట్టా | మెట్ట | 0-01 | కొమిరెడ్డిపల్లి బాలమ్మ భర్త: కె.కృష్ణయ్య | 187 | 185 | 189 | VB |
| 5 | 186 | పట్టా | మెట్ట | 0-07 | పి.మధు తండ్రి: పి.పెద్ద వెంకటయ్య | 187 | 185 | 189 | VB |
| 6 | 186 | పట్టా | మెట్ట | 0-07 | పి.చిన్నవెంకటయ్య తండ్రి:కేశన్న | 187 | 185 | 189 | VB |
| 7 | 187 | పట్టా | మెట్ట | 0-32 | పి.మధు తండ్రి: పి.పెద్ద వెంకటయ్య | 188 | 186 | 189 | VB |
| 8 | 187 | పట్టా | మెట్ట | 0-32 | పి.చిన్న వెంకటయ్య తండ్రి : కేశన్న | 188 | 186 | 189 | VB |
| 9 | 187 | పట్టా | మెట్ట | 0-05 | ఇస్లావత్ రవి తండ్రి : చందియ | 188 | 186 | 189 | VB |
| 10 | 187 | పట్టా | మెట్ట | 0-05 | ఇస్లావత్ శంకర్ తండ్రి : చందియ | 188 | 186 | 189 | VB |
| | | | మొత్తం | 4-10 | | | | | |

| చెట్లు | | | నిర్మాణములు | | |
|---|---|---|---|---|---|
| సర్వే నెం. | చెట్ల వివరములు | చెట్ల సంఖ్య | సర్వే నెంబర్లు | వర్గము | విస్తీర్ణం |
| - | - | - | - | - | - |

ఈ నోటిఫికేషన్ భూసేకరణ, పునరావాసం మరియు పునరావాస చట్టం 2013 (నెం.30/2013)లోని నిబంధన 11(1) ప్రకారం సరసమైన పరిహారం మరియు పారదర్శకత వివరముల కొరకు కార్యాలయం పని సమయములో ఏదైనా పని రోజున జిల్లా కలెక్టర్, వనపర్తి, భూసేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, యల్.ఎ.ఆర్.యల్.ఐ.పి.II పెబ్బేర్ కార్యాలయంలో భూమి యొక్క ప్రణాళికను పరిశీలించవచ్చు.

తెలంగాణ ప్రభుత్వం తగిన ప్రభుత్వం ఆఫీసర్-కమ్-కలెక్టర్/భూసేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, యల్.ఎ.ఆర్.యల్.ఐ.పి.II పెబ్బేర్ వద్ద మరియు అతని సిబ్బందికి భూమిపైకి ప్రవేశించడానికి మరియు భూమిని ప్రవేశపెట్టడానికి, ఏదైనా భూమిని తీసుకోవటానికి, త్రవ్వటానికి అధికారం ఇవ్వడానికి సంతోషిస్తున్నాము మరియు చెప్పిన చట్టంలోని సెక్షన్ 12 అమలు చెయ్యడానికి పేర్కొన్న విధంగా వారి పనిని సరిగ్గా అవసరమైన అన్ని చర్యలను చెయ్యండి.

చట్టం యొక్క సెక్షన్ 11(4) ప్రకారం, ఏ వ్యక్తి ఎటువంటి లావాదేవీలు చేయకూడదు లేదా భూమి యొక్క ఏదైనా లావాదేవీకి కారణం కాదు, అమ్మకం/కొనుగోలు మొదలైనవి చేయకూడదు లేదా ముందస్తు అనుమతి లేకుండా అటువంటి నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి అటువంటి భూమిపై ఏదైనా ఆక్రమణలను సృష్టించకూడదు.

అధీకృత అధికారి చట్టం యొక్క ఏదైనా ఉంటే సముపార్జనకు అభ్యంతరాలు మరియు వారి భూముల పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ ప్రభావితమైన వ్యక్తుల నుండి వచ్చిన వాదనలు, ఈ నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 60 (అరవై రోజులు) లోపు భూమిపై ఆసక్తి ఉన్న వ్యక్తి భూసేకరణ చట్టంలోని సెక్షన్ 15 క్రింద భూసేకరణ అధికారికి తెలియజేయగలరు.

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(యల్.ఎ.) ఆర్.యల్.ఐ.ఎస్పి.II పెబ్బేర్, వనపర్తి | సం/-అదనపు కలెక్టర్, వనపర్తి | సం/-జిల్లా కలెక్టరు వనపర్తి

DIPR RO.NO: 179/LA/PP/Advt/Pub/2023-24



తెలంగాణ ప్రభుత్వం
జిల్లా విద్యాశాఖాధికారి & పదవి రీత్యా జిల్లా ప్రాజెక్ట్ అధికారి కార్యాలయము, సమగ్ర శిక్షా, యాదాద్రి భువనగిరి జిల్లా
టెండరు ప్రకటన

సంఖ్య: ఎ1/స.శి/1466/కె.జి.బి.వి./యాదాద్రి భువనగిరి/2023 తేది: 10.05.2023

2023-24 విద్యాసంవత్సరమునకు గాను సమగ్ర శిక్షా, యాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న (11) కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయములకు, (07) ఆదర్శ పాఠశాలలకు మరియు (1) అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలకు కిరాణం, కూరగాయలు, పండ్లు, గ్రుడ్లు, చికెన్ మరియు మటన్ సరఫరా చేయుటకు గాను ఆసక్తి గల సప్లయర్స్ నుండి సీల్డు టెండర్లు కోరనైనది. (1) టెండర్ ఫారం లభించు తేది: 15.05.2023, 2) సీల్డు టెండర్ల సమర్పణకు చివరి తేది: 25.05.2023, 3) సీల్డు టెండర్లు తెరవడానికి తేది: 26.05.2023, 4) టెండరు షెడ్యూలు లభించు స్థలము: జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయము, యాదాద్రి భువనగిరి. టెండరు ఫారం ధర రూ: 5,000/- మరియు ఇ.యం.డి. రూ: 50,000/-లు శ్రీయుత జిల్లా విద్యాశాఖాధికారి యాదాద్రి భువనగిరి గారి పేరున చెల్లుబాటు అయ్యే విధంగా జాతీయ బ్యాంకుల నుండి తీసిన డి.డి.లు మాత్రమే అంగీకరించబడును. పాఠశాలల వివరములు మరియు ఇతర వివరములు టెండరు ఫారం నందు పేర్కొనబడినది. ఇతర వివరములకు ఫోన్ నెం.9573153533 & 9346333836లను సంప్రదించగలరు.

DIPR.No.1491-PP/CL/Advt/1/2023-24, తేది: 10.05.2023 సం/- జిల్లా విద్యాశాఖాధికారి, యాదాద్రి భువనగిరి

వార్త

ఖర్చుపెట్టాక బాధపడే బదులు, ఖర్చుపెట్టడానికి ముందు పడే బాధను బడ్జెట్ అంటారు.

-వాల్

# మేల్కొంటారా?

యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి యువతీయువకులే రేపటి దేశ భవిష్యత్ నిర్ణేతలు. యువజన శక్తియుక్తులే దేశాభివృద్ధికి బాటలంటూ పథకాలమీద పథకాలు ప్రవేశపెట్టడంతోపాటు జీవనోపాధి, ఉద్యోగాలకల్పన, స్వయం ఉపాధిలాంటి ఎన్నోప్రకటిస్తుంటారు.అందుకోసం లక్షలాది కోట్ల రూపాయలు కేంద్ర,రాష్ట్రాల ప్రభుత్వాలు వెచ్చిస్తూనే ఉంటాయి. అయినా ఆశించిన మేరకు ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకూ నిరుత్సాహం పెరిగిపోతుంది. నిరక్షరాస్యులైన యువకులే కాదు, ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. పట్టణాలు, నగరాల్లో ఉన్న యువజనుల పరిస్థితి అందుకు భిన్నంగా లేదు. కానీ దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత పరిస్థితి అత్యంత దారుణంగా తయారవుతున్నది. చదివిన చదువుకు తగ్గట్టుగా ఉపాధి దొరక్కపోయినా జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకు సైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు.డిగ్రీపోస్టుగ్రాడ్యుయేషన్ పూర్తిచేసి గ్రామాల్లో రోజువారీ కూలీలకు వెళ్లలేక, ఒకవేళ పరిస్థితుల ప్రభావంతో వెళ్లినా అలవాటులేని కష్టం చేయలేక దేశంలో కోట్లాది మంది యువతీయువకులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీకావు. పనిచేసే శక్తిఉంది. ఉన్నంతలో గొద్దోగొప్పో మేధాశక్తిఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. తమకో స్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. అయినా ఏ ఆధారం లేక నిరుత్సాహంతో అర్థాకలితో, అసంతృప్తులతో అల్లాడిపోతున్నారు. ఇకపోతే మెడికల్, ఇంజినీరింగ్ చేసిన మెరికల్లాంటి యువతీయువకులు విదేశాల బాటపడుతున్నారు. లక్షలాది రూపాయలు ప్రజాధనంతో తాము చదువుకున్నామని వారికి కూడా తెలుసు. ఇక్కడ ప్రజల డబ్బుతో చదువుకొని ఈ ప్రాంత ప్రజలకు సేవలు అందించాల్సిన యువతరం ఏదో ఒకరకంగా విదేశాలకు వెళ్లి తమ విజ్ఞానాన్ని మరింత పెంపొందించుకొని అక్కడి ప్రజలకు సేవలు అందించాలని ఆరాటపడుతున్నారు. ఇలా విదేశాలకు వెళ్తున్నవారిలో తెలుగు రాష్ట్రాలే అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. అయితే ఇటీవల కాలంలో రాజకీయపార్టీలు యువతను ఆకర్షించేందుకు అనేక వాగ్దానాలు చేస్తున్నాయి.కానీ ఆ వాగ్దానాలను పరిపూర్ణంగా నెరవేర్చడంలో మాత్రం విఫలమవుతున్నాయి. అందుకే హామీలపై రానురాను యువతలో అంతగా విశ్వాసం కలగడం లేదు. ఏదో ఎన్నికల కోసం, ఓట్ల కోసం ఈ ఆపదమొక్కులు మొక్కుతున్నారనే అభిప్రాయం అధికశాతం యువతలో వ్యక్తమవుతుంది. నిన్న సోమవారం కాంగ్రెస్‌నేత ప్రియాంకగాంధీ ఉపన్యాసం అంతా యువతను ప్రత్యర్థి పార్టీలు మోసగించాయని, తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు అగ్రపీఠం వేస్తామని సభాముఖంగా ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన తొలియేడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలతోపాటు నిరుద్యోగులకు నెలకు నాలుగువేల రూపాయలునిరుద్యోగ భృతి కల్పిస్తామని ప్రకటించారు. యేటా జూన్ రెండున అన్నిశాఖల్లోని ఖాళీల వివరాలతో క్యాలెండర్‌ను విడుదల చేసి అదే యేడాది సెప్టెంబరు 17 కల్లా ఉద్యోగాలు భర్తీ చేస్తామని సభాముఖంగా వెల్లడించారు. నిరుద్యోగులకు ఉపాధికి పదిలక్షల రూపాయల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తామని లాంటి ఎన్నో వరాలు కురిపించారు. ఇవన్నీ ఒక ఎత్తైతే తెలంగాణరాష్ట్రంలో పద్దెనిమిదేళ్లు నిండినప్రతి విద్యార్థినికి ఉచితంగా విద్యుత్ స్కూటర్ అందిస్తామని కూడా హామీ ఇచ్చారు. ఈ హామీలన్నింటికి వేదిక మీద ఉన్న కాంగ్రెస్ నేతలందరూ బాధ్యతవహిస్తారని ఆమె సభాముఖంగా ప్రకటించారు. ఒకవేళ అధికారం వచ్చిన ఐదేళ్లలోపల పూర్తి చేయలేకపోతే తిరస్కరించాలని కూడా ఆమె ఆ వేదిక నుండే స్పష్టం చేశారు. నిరుద్యోగుల్లో కాంగ్రెస్‌పట్ల నాయకుల పట్ల విశ్వాసం కల్పించేందుకు తన ఉపన్యాసంలో శక్తిమేరకు ప్రయత్నించారు. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన యువసంఘర్షణ సభకు భారీగానే యువజనం హాజరయ్యారు. జాతీయ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారి హైదరాబాద్‌కు వచ్చిన ప్రియాంక గాంధీ కాంగ్రెస్‌శ్రేణులు ఘనంగానే స్వాగతం పలికారు.రాష్ట్ర కాంగ్రెస్‌నేతలందరికీ ముక్కుతాడు వేసి ఒకచోటుకి లాగడం అసాధ్యకాదనే విషయం అందరికి తెలిసినా, ఒకరిద్దరు ముఖ్య నాయకులు తప్ప సోమవారం ప్రియాంక పర్యటనలో అది సాధ్యమైందనే చెప్పొచ్చు. ఆమె ఢిల్లీలో బయలుదేరారని తెలియగానే నాయకులు కొందరు బేగంపేట్ విమానాశ్రయానికిపోతే, మరికొందరు సరూర్‌నగర్ స్టేడియంకు చేరుకున్నారు. అక్కడ వేసిన వేదిక వద్దకు ఆమె రాగానే దర్శనం కోసం సీనియర్లు సైతం వేదిక కిందా,పైనా క్రమశిక్షణగల కార్యకర్తలుగా భక్తివిశ్వాసాలు ప్రదర్శించుకున్నారు. వర్గవిబేధాలు, తోపులాటలు, పోటాపోటీగా హోరెత్తించే నినాదాలన్నీ పక్కకు పెట్టడంతో వాతావరణం హుందాగా కన్పించింది.కాంగ్రెస్ పార్టీకి సంబంధించినంత వరకు ఇది మంచిపరిణామమే. అయితే ఇది తాత్కాలిక మేననే సందేహాలు లేకపోలేదు. ఏదిఏమైనా ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటనలో మనసులో ఎలా ఉన్నా తామంతా ఐక్యంగా ఉన్నట్లు కొంతసేపు అయినా కంటికి కన్పించారు.ఇది కాంగ్రెస్ కార్యకర్తల్లో కొంతలోకొంతనూతనోత్సాహనికి నాంది పలికిందనే చెప్పొచ్చు. ఇప్పటికైనా కాంగ్రెసు నేతలు మేల్కొంటారా?వర్గాలు,ముఠాలు,కక్షలు కార్పణ్యాలు,వెన్నుపోట్లు,వదలి సమిష్టగా ఎన్నికల పోరులో పాల్గొంటారా? నిరుద్యోగ యువత ఏమేరకు ఈ హామీలు విశ్వసిస్తుందో కాలమే నిర్ణయిస్తుంది.



మేధావులు తమ మేధను చదువుకోవడానికి ఉపయోగించే లాంతరులా కాక, అందరికీ దారి చూపే లైట్‌హౌస్‌లా ఉపయోగించాలి.

హెచ్.డబ్ల్యు.బీచర్



నీతిలేని వాణిజ్యం, కృషిలేని సంపద, శీలం లేని విద్య, త్యాగం లేని ఆరాధన, మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్ఠలు లేని రాజకీయం ఇవి సామాజిక దురాచారాలు.

గాంధీజీ

# ప్రజావాక్కు



## కరోనా కోరల పదును తగ్గింది

ప్రపంచ ఆరోగ్యసంస్థ కరోనా ఇకఎమర్జెన్సీ అనారోగ్యం కాదంటూ ప్రకటించడం విశేషం.దాదాపు మూడేళ్లకుపైగా ప్రపంచ స్థాయి అత్యయిక వ్యాధిగా కోరలు చాచి దేశాల్ని వణికించిన కరోనా తన స్థాయిని కోల్పోవడం మానవ విజయం. అయితే కోరలు పదును కోల్పోయినా ముప్పు పూర్తిగా తప్పిపోలేదని గుర్తించడంఅవశ్యకం.కరోనా తన మహమ్మారి హోదాని కోల్పోవకపోవడం గమనార్హం.ధనిక, పేద దేశాల తారతమ్యం లేకుండా లక్షలాది ప్రాణాల్ని తోడేసిన కరోనా కోట్లాది కుటుంబాల్ని రోడ్డున పడేసింది.ప్రపంచ ఆర్థిక వ్యవస్థని చిన్నాభిన్నం చేసింది. అలలు అలలుగా విజృంభించి ఎప్పటికప్పుడు రూపాలు మార్చుకుంటూ ఈ వైరస్ విస్తృతంగా వ్యాపించి ప్రజారోగ్య వ్యవస్థను కుప్పకూల్చింది.అందుకనే గతంలో నేర్చిన పాఠాల్ని దేశాలు, అంటే ప్రభుత్వాలు,ప్రజలు మరువరాదు. ప్రజారోగ్య వ్యవస్థను పటిష్టం చేసి, సన్నద్ధంగానే ఉండాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## ఇడుపులపాయలో పేదలు లేరా?

రాష్ట్ర రాజధాని అమరావతిని ఎడారి, స్మశానం అని కీర్తించిన పాలకులుఇప్పుడక్కడ భూములు రాష్ట్రంలో పేద వారికందరికీ పంచుతారట! మరి ఇడుపులపాయలో పేదవారికి తమ తాత గారుఆక్రమించిన భూములు తరతరాలుగా అనుభవిస్తున్నారు. ఆ భూములు ముందు అక్కడి పేదవారికి పంచవచ్చు కదా? ఇడుపులపాయలో పేదలుఎవరు? పెత్తందార్లు ఎవరు? అలాగే మూడురాజధానులు అంటున్నవారు విశాఖలో ఆక్రమించుకుంటూ, అమరావతిలో పంచుతారా? అసలు కోర్టులోవ్యాజ్యం నడుస్తుండగా భూములు ఎలా పంచుతారు? రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మాండమస్ ఆర్డర్ అమలు చేయకుండా ఈవిధంగా చేయడం చట్ట విరుద్ధం!

-జి.భారతీ, ఏలూరు, ఏలూరుజిల్లా

## డిపాజిట్‌లకు ప్రత్యేక వెబ్‌పోర్టల్

బ్యాంకు ఖాతాలోని నగదు పదేళ్లుగా లేదా అంతకు ముందు నుంచీ వాడుకలో లేకుండాపోతే దాన్ని అన్‌క్లెయిమ్డ్ డిపాజిట్‌గాపరిగణిస్తారు.బ్యాంకుల్లోని ఈ విధంగా మూలుగుతున్న నగదు ఖాతాదారుల వివరాల సమాచారంతో కూడిన వెబ్ పోర్టల్‌నుప్రారంభించనున్నట్లు ఆర్.బి.ఐతెలిపింది. ఇటు వంటి డిపాజిట్లు పేరుకుపోవడానికి బ్యాంకులు డిపాజిట్లు స్వీకించినప్పుడే ఖాతాదారుల పూర్తివివరాలు,నామినీ, వారి అడ్రస్‌లు తీసుకోక పోవడమేకాకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఖాతాదారులకు లేదా వారి వారసులకు తెలియచేయకపోవడమే.

-డి.జె.మోమన్‌రావు, శ్రీకాకుళం జిల్లా

## జైలుశిక్ష సబబే!

కోర్టు ధిక్కరణ కేసులో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు జైలుశిక్ష, జరిమానా విధించడం పూర్తిగా సబబే! నిజానికి వారు ఆయా ఉద్యోగాల్లో కొనసాగడానికి అనర్హులు అని చెప్పాలి. సమస్య మూలాల్లోకి వెళ్లితే సామాన్యులకు కోర్టు వరకు రాకుండా న్యాయం చేయాల్సిన అధికారులు కోర్టు తలుపులు తట్టే పరిస్థితి తీసుకువస్తున్నారు.ఆపైన కోర్టు ఆదేశాలను కూడా ధిక్కరించడం,మరలబాధితులు ఆదేశాలు అమలుకోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించాల్సిన పరిస్థితి. కనీసం కోర్టు ఆదేశాలను అమలు చేయకుండా అప్పీలుకు వెళ్లడం మరో దుర్మార్గం. ఇలా వేల సంఖ్యలో కోర్టు ధిక్కార కేసులు రాష్ట్ర హైకోర్టులో పరిష్కారంకావలసి ఉంది.కోర్టు ఆదేశాలు అమలుకాక, కోర్టు వరకు రానివి మరిన్ని ఉండి ఉంటాయి? చిన్న చిన్న సమస్యలను కోర్టు వరకు రాకుండా చూడవలసిన పాలకులు, ప్రజాధనాన్ని, కోర్టులసమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ప్రతిపక్ష నేతపై విమర్శలు తగదు

ఆరుగాలం కష్టించి పండించినధాన్యాన్ని కొనే దిక్కులేక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రాప్ నమోదు, తేమ, నూక అంటూ రకరకాల ఆంక్షలు పెట్టడంతో రైతులను దళారులు,మిల్లర్లు అడ్డంగా దోచుకున్నారు. ఆపైన అకాల వర్షాలతో కల్లాల్లో ధాన్యం తడిసి మొలకలు వచ్చి రైతులు పూర్తిగా నష్టపోయారు. అయినా ప్రభుత్వ యంత్రాంగం చేష్టలుడిగి చోద్యం చూస్తున్న నేపథ్యంలో ప్రతిపక్ష నేత గోదావరి జిల్లాలో రైతుల వద్దకు రావడంతో మంత్రులు ప్రభుత్వ యంత్రాంగంలో కదలిక వచ్చింది. ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. ఇది వాస్తవం.ప్రభుత్వ తీరును అధికారపార్టీ స్థానిక ప్రజాప్రతినిధులే తప్పుపడుతున్నారు.ఇప్పటివరకు కుంటిసాకులు, వక్రభాష్యాలు చెప్పిన మంత్రులు, అధికార యంత్రాంగం యధావిధిగా ప్రతిపక్ష నేతపై ఎదురుదాడికి దిగారు.

-ఉప్పలపాటిరాజా,గంగన్నగూడెం, ఏలూరుజిల్లా

## సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు?

భారత్‌లో ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి. అయితే ధరలు ఇలా మండిపోవడానికి గత ప్రభుత్వాల తీరే కారణమని ప్రధాని నరేంద్రమోడీ ఆరోపించారు. ఇంధన దిగుమతుల విషయమై గత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు.మరి ఆర్థికపరిస్థితులు, సంపద సృష్టిలో మా వాటాయేది? మరి మనం ఎక్కడున్నాం? మరి సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆర్థిక విద్యపై అవగాహన అవసరం

భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి.

డాక్టర్ కృష్ణకుమార్ వేపకొమ్మ

భారతదేశం అన్ని రంగాలలో ముందంజ వేస్తున్నప్పటికీ ఆర్థిక సమ్మేళనాన్ని సాధించడంలో కొంతవరకు విఫలమైందని, దీని సాధనకు కీలకమైన ప్రాథమిక ఆర్థిక పరిజ్ఞానం దేశ జనాభాలో ఎక్కువ శాతం మందికి లేకపోవడం, అంతేకాకుండా ఆర్థిక అక్షరాస్యతకు తగినంత ప్రోత్సాహం కల్పించకపోవడం అని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. ఆర్థిక విద్య అవగాహనాలోపం కారణంగా వ్యక్తులు ఆర్థిక నిర్ణయాలు దృఢంగా తీసుకోలేకపోవడం, వారికి ఆర్థిక సంస్థలపై విశ్వాసం సన్నగిల్లడం, ఆర్థిక చేరికకు ఆటంకం కలిగిస్తున్నాయన్నది పలువురి వాదన. ప్రపంచ సగటు 35శాతంతో పోలిస్తే భారతదేశం ఆర్థిక అక్షరాస్యత రేటు 24 శాతం మాత్రమే ఉంది. యుఎస్, కెనడా వంటి అభివృద్ధి చెందిన దేశాలలో వరుసగా 57 శాతం,68 శాతం రెట్లు కలిగి ఉండడం ఆశ్చర్యం. భారతదేశం ఇతర దేశాల మధ్య నెలకొని వున్న ఈ ఆర్థిక అక్షరాస్యత అంతరాన్ని తొలగించడానికి ఆర్థిక విద్యను భారతదేశ విద్యావ్యవస్థలో విలీనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది. అంతేకాకుండా జీవిత ప్రారంభం నుంచి యువతకు ఆర్థిక అవసరాలకు సంబంధించి జ్ఞానం, నైపుణ్యాలు ఉండేలా చూడాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానిదే. దేశజనాభాలో కేవలం 76 శాతం వయోజనులకు మాత్రమే ప్రాథమిక ఆర్థిక అంశాలలో అవగాహన ఉండడం విదితమే. ప్రస్తుతం మనదేశంలో కేవలం 5.5 శాతం పాఠశాలలు మాత్రమే ఆర్థిక విద్య కోర్సులను అందిస్తున్నాయి. ఆర్థిక విద్య పిల్లలకు బడ్జెట్, పొదుపు, పెట్టుబడి వంటి ప్రాథమిక ఆర్థిక అక్షరాస్యత నైపుణ్యాలను అభివృద్ధి చేయడంలో సహాయపడుతుంది. ఈ నైపుణ్యాలు వారి డబ్బును మరింత ప్రభావంతంగా నిర్వహించడంలోనూ, భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కోవడంలోనూ వారికి సహాయపడతాయి. ప్రభుత్వం ఆర్థిక విద్యాబోధనకు మరింత ప్రాధాన్యమిచ్చి అన్నీ పాఠశాలలో విద్యార్థులకు ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కొంత ఆర్థిక ఎరిజ్ఞానాన్ని అందించే దిశగా చర్యలు చేపట్టాలి. ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడానికి, ఆర్థిక ఉత్పత్తులు, సేవలపై అవగాహన కల్పించడానికి భారత ప్రభుత్వం నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్‌సిఎఫ్ఇ జనాభాలోని వివిధ వర్గాలలో ఆర్థిక అక్షరాస్యతను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తుంది. మహిళలు, గ్రామీణ సంఘాలు, తక్కువ ఆదాయ కుటుంబాలు వంటివారిపై ప్రత్యేక దృష్టిసారించి, వారికి విద్యావనరులు, శిక్షణా కార్యక్రమాలు, ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించిన పరిశోధనలను తెలియచేయడం, అంతేకాకుండా ఆర్థికమోసాలు, వాటి అవగాహనను పెంచడానికి ఈ మిషన్ తోడ్పడుతుంది. ఎన్‌సిఎఫ్ఇ ప్రారంభించిన




కొన్ని కార్యక్రమాలు ముఖ్యంగా నేషనల్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ క్యాంపెయిన్, ఫైనాన్షియల్ లిటరసీ వీక్ ఎంచుకోతగ్గవి. పాఠశాలలకు సంబంధించి ప్రామాణికమైన ఆర్థిక అక్షరాస్యత పాఠ్యాంశాల అభివృద్ధి కూడా ఇందులోభాగమే. దేశవ్యాప్తంగా ఆర్థిక విద్యను ప్రోత్సహించడానికి పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, ఎన్‌జిఓలు వంటి వివిధ వాటాదారులతో కలిసి వారికి సహకరిస్తూ పనిచేస్తుంది. మొత్తం మీద భారతదేశంలోని నేషనల్ సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ ఎడ్యుకేషన్ దేశంలో ఆర్థిక అక్షరాస్యత విద్యను ప్రోత్సహించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వ్యక్తులు సంఘాలు వారి ఆర్థిక విషయాల గురించిన సమాచారం అందించి ఎవరికి వారు నిర్ణయాలు తీసుకునేలా శక్తివంతం చేయడంలోనూ సహాయపడుతుంది. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలతోసహా ప్రైవేట్ రంగ కంపెనీలు ప్రజలకు బడ్జెట్, పొదుపు,పెట్టుబడి, క్రెడిట్ నిర్వహణలను గురించిన అవగాహన కల్పించడానికి వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, ఆన్‌లైన్ కోర్సులను నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను కూడా చేపట్టడం జరిగింది. డిజిటల్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, క్రిప్టోకరెన్సీ పెరుగుదలతో పాఠశాల విద్యార్థులలో ఆర్థిక అక్షరాస్యత ప్రాధాన్యత మరింత పెరిగింది. ఆర్థిక నిర్వహణలు తమకు తామే బలవంతంగా చేసుకునేలా కొవిడ్ మహమ్మారి ఆర్థిక అక్షరాస్యత పాఠాలను నేర్పింది. భారతదేశంలోని ఆర్‌బిఐ, సెబి, ఐఆర్‌డిఎఐ, పిఎఫ్‌ఆర్‌డిఎ వంటి నియంత్రణ సంస్థలు చిన్న వ్యాపారాలలో ఆర్థిక అక్షరాస్యతను మెరుగుపరచడానికి ప్రాధాన్యతనిస్తాయి. ముఖ్యంగా చిన్న చిన్న వ్యాపారాలు, భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటివి కాబట్టి ఆర్థిక అక్షరాస్యత కలిగిన చిన్న వ్యాపార యజమానులు ఫైనాన్సింగ్, పెట్టుబడి పెట్టడం, నగదు ప్రవాహాన్ని నిర్వహించడం వంటి లావాదేవీలకు సంబంధించిన నిర్ణయాలు వారే తీసుకోవచ్చు. ఇది మెరుగైన ఆర్థిక ఫలితాలకు దారితీస్తుంది. అదనంగా, ఇది వివిధ ఆర్థిక ఉత్పత్తులు, సేవల నష్టాలను ప్రయోజనాలను అర్థం చేసుకోవడంలో వ్యక్తులకు సహాయపడుతుంది. ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ప్రశంసనీయమైనవి అయినప్పటికీ, భారతదేశంలో ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను మరింత మెరుగుపరచడానికి దీర్ఘకాలిక ప్రయత్నం చాలా అవసరం. ఆర్థిక అక్షరాస్యత స్థాయిలను పెంచడం వల్ల పేదరికాన్ని తగ్గించవచ్చు. దేశాభివృద్ధికి అవసరమైన ఆర్థిక వృద్ధిని పెంచవచ్చు. ఏదేమైనప్పటికీ ఈ లక్ష్యాన్ని సాధించడానికి యువకులు తమ ఆర్థిక నిర్వహణ గురించి అవగాహన చేసుకోవడానికి చొరవ తీసుకోవడం, ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో సహాయపడే సమాచార ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడం అవసరం. ఆర్థిక విద్యను విద్యావ్యవస్థలో చేర్చడం, భారతదేశంలోని పెద్దలకు అందుబాటులో ఉంచడం చాలా కీలకం. ఒక విధంగా చెప్పాలంటే ఆర్థిక అక్షరాస్యత మొత్తం ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా మరింత సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థకు దోహదం చేస్తుంది. ఆర్థిక అక్షరాస్యత అనేది ప్రభుత్వం, ప్రైవేట్‌రంగం, పౌర సమాజం, విద్యాసంస్థలతోసహ బహుళ వాటాదారులతో కూడిన సహకార ప్రయత్నంగా ఉండాలి. ఆర్థిక విద్య సమాజంలో అవసరమైన ప్రతి ఒక్కరికీ చేరేలా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ●

# మణిపూర్ రావణకాష్ఠం చల్లారేనా?

డా.యం.సురేష్‌బాబు

రిజర్వు, రక్షిత అడవులు,చిత్తడి నేలలకు సంబంధించి మణిపూర్‌లోని బిజెపి ప్రభుత్వం చేసిన సర్వేపై ఆదివాసీ గిరిజనులు తీవ్ర అభ్యంతరాలు చెబుతున్నారు.అలాగే, రాష్ట్ర ప్రభుత్వం చర్చిలను కూల్చివేస్తోందని గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇదే సమయంలో మణిపూర్ జనాభాలో కీలకంగా ఉన్న మైతీలకు ఎస్టీ హోదాపై కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు వివాదానికి మరింత ఆజ్యం పోశాయి. దీంతో ఎనిమిది జిల్లాల్లో పరిస్థితి ఆందోళనకరంగా మారి ఎక్కడికక్కడ హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయి. బుధవారం చురచంద్పుర్ జిల్లా టోర్బంగ్ ప్రాంతంలో గిరిజన విద్యార్థుల సంఘం ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ భారీ ర్యాలీ చేపట్టింది. ఇంపాల్ లోయలో అధిక సంఖ్యలో ఉండే మైతీ సామాజిక వర్గం తమను ఎస్టీల్లో చేర్చాలని డిమాండ్ చేస్తోంది. దీనిని వ్యతిరేకిస్తూ ఎటిఎస్యూఎం నిరసన ప్రదర్శన చేపట్టింది. ఈ ఆందోళనకు వేలాది మంది గిరిజనులు హాజరయ్యారు. ఈ ర్యాలీలో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య ఘర్షణలు చెలరేగి తీవ్రరూపం దాల్చాయి. వీటిని అదుపు చేసేందుకు పోలీసులు బాష్పవాయువు గోళాలు ప్రయోగించారు. మణిపూర్ జనాభాలో 53 శాతం ఉన్న ప్రధానంగా మణిపూర్ లోయలో నివసించే మైతీ కమ్యూనిటీని ఎస్టీ జాబితాలో చేర్చాలని డిమాండ్ అశాంతిని నెలకొల్పింది. కానీ అది కారణం మాత్రమే. అంతర్లీనంగా ఉన్న కోపం, చాలా కాలం పాటు తెగల మధ్య వైరుధ్యాలు అన్నీ కలిసి మణిపూర్‌లో రావణకాష్టానికి దారితీసింది. మండిపడటానికి ఇతర కారణాలున్నాయి. ఇవి రాష్ట్రంలోని కొండ ప్రాంతాల్లో రిజర్వ్ చేయబడిన రక్షిత అడవులపై ప్రభుత్వం నిర్బంధానికి మాత్రమే కాకుండా కుకీల హింసకు గురవుతున్న భావనతో కూడా ముడిపడి ఉంది. మయన్మార్‌లోని సరిహద్దుకు ఆవల ఉన్న ఒకే జాతికి చెందిన అనేక మంది చిన్‌లు, హింస నుండి పారిపోతూ భారతదేశంలోకి ప్రవేశించారు. అక్రమ వలసదారులు అని పిలవబడే వారిపై ప్రభుత్వం కఠినమైన వైఖరి అవలంభించడం కుకీలకు కోపం తెప్పించింది. వారి బంధువులు, మణిపూర్‌లోని కొండల్లోని రిజర్వ్‌డ్ రక్షిత అడవీ ప్రాంతాలను గిరిజన సంఘాలు ఆక్రమించడాన్ని వ్యతిరేకిస్తున్నాయి. బిజెపి ముఖ్యమంత్రి కఠినమైన వైఖరి వివిధ కారణాల వల్ల ఈ ఘటనలు జరుగుతున్నాయి. కొండల్లోని అనేక ఎకరాల భూములు గసగసాల సాగుకు ఉపయోగించబడుతున్నాయి. మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జరిగేయుద్ధంలో భాగంగా అటవీ ప్రాంతాలపై దాని అణచివేతను ప్రభుత్వం చూస్తుంది. అయితే కుకి ప్రజలందరికీ వ్యతిరేకంగా డ్రగ్‌లార్డ్స్ అనే పదాన్ని ఉపయోగించడాన్ని కూడా తప్పుబట్టింది. రెండవది మణిపూర్‌లో భూమిపై తీవ్రమైన ఒత్తిడి ఉంది. గిరిజన గ్రామాల్లో జనాభా పెరగడంతో వారు తమ చారిత్రక, పూర్వీకుల హక్కుగాభావించే చుట్టుపక్కల అటవీ ప్రాంతాలకు వ్యాపిస్తున్నారు. దీన్ని ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. అదే సమయంలో లోయలలో నివసించే



మెయిటీలు, కొండ ప్రాంతాల్లో స్థిరపడటానికి లేదా భూమిని కొనుగోలు చేయడానికి అనుమతించనందున కోపంతో ఉన్నారు. గిరిజన ప్రజలు లోయలో భూమిని కొనుగోలు చేయవచ్చు. కొత్తగ్రామాలను ఎలా గుర్తించాలనే దానిపై ప్రభుత్వానికి అసలు విధానం లేదు. అలాగే మణిపూర్‌లో పారదర్శకమైన అటవీ విధానం లేదు. దీంతో సొంత పార్టీలోనే దుమారం రేగింది. మణిపూర్‌లో గిరిజనులు, గిరిజనేతరుల మధ్య జరిగిన హింసాత్మక ఘర్షణల్లో మృతుల సంఖ్యపై అధికారులు తొలిసారిగా ప్రకటన చేశారు. ఈ హింసలో 54 మంది మృతిచెందినట్టు తెలిపారు. అయితే అనధికారిక వర్గాల ప్రకారం ఈ సంఖ్య 100కిపైగా ఉంటుందని తెలుస్తోంది. ఘర్షణలో దాదాపు 200 మందికిపైగా గాయపడినట్టు పేర్కొంటున్నాయి. కాగా చురచందాపూర్ జిల్లా మోర్గే ఆస్పత్రిలో 16, తూర్పు ఇంఫాల్ జిల్లా జవహర్‌లాల్‌నెహ్రూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 15 మృతదేహాలున్నాయి. ఆర్మీ, అసొం రైఫిల్స్ పహారా మధ్య ఇంఫాల్ లోయలో జనజీవనం సాధారణ స్థితికి చేరుకుంటోంది. శనివారం మార్కెట్లు, దుకాణాలు తెరచుకున్నాయి. భారీ స్థాయిలో రంగంలోకి దిగిన కేంద్ర బలగాలు ప్రధాన రహదారులు, కీలక ప్రాంతాల్లో మోహరించాయి. ఇంఫాల్ లోయలోని తిరుగుబాటుదారులు శిబిరాల్లో చేరితే మైతీ గిరిజన వర్గాల మధ్య పూర్తిస్థాయి సాయుధ పోరాటంగా సంక్షోభం తీవ్రరూపం దాల్చుతుందనే భయాల మధ్య సైన్యం, అసొం రైఫిల్స్ ఫ్లాగ్ మార్చ్‌లను కొనసాగించడంతో శనివారం కొంత సాధారణ స్థితి తిరిగి వచ్చింది. ఇదే సమయంలో భారత్, మయన్మార్ సరిహద్దుల్లో అస్థిర పరిస్థితి నెలకొంది. మణిపూర్‌లో సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి జరుగుతున్న ప్రయత్నాలకు ఇది హానికరం అని భద్రతా వర్గాలు వెల్లడించాయి. బుధవారం నుంచి ఉద్రిక్తంగా మారిన మణిపూర్‌లో 10వేల మంది సైన్యం పారామిలిటరీ బలగాలతో పహారా కాస్తున్నారు. ఇప్పటివరకు 13వేల మందిని శిబిరాలకు తరలించినట్లు రక్షణశాఖ ప్రతినిధి వెల్లడించారు. మరోవైపు ప్రజలు శాంతిని పాటించాలని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విజ్ఞప్తి చేశారు. జాతుల మధ్య చర్చలు జరగాలనిఆయన పిలుపునిచ్చారు. చాలా మంది చనిపోయారు. ఆస్తులకు భారీ నష్టం కలిగింది. మైతీలైనా, కుకీలైనా అందరూ ఒక రాష్ట్రానికి చెందిన వారు. శాంతి నెలకొంటేనే సమాజం ముందుకు సాగుతుంది. ఇదే సమయంలో శుక్రవారం రాత్రి జరిగిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో ఐదుగురు మిలిటెంట్లు హతమయ్యారని, ఇద్దరు జవాన్లు గాయపడ్డారని అధికారులు తెలిపారు. తమను షెడ్యూల్డ్ తెగలో చేర్చాలన్న మైతీల డిమాండుకు అనుకూలంగా నాలుగు వారాల్లో కేంద్రానికి సిఫార్సు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మణిపూర్ హైకోర్టు ఆదేశించడంతో హింస చెలరేగింది. మైతీల డిమాండును మైనారిటీలైన కుకీ, నాగా గిరిజనులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. హైకోర్టు ఆదేశాల అనంతరం గిరిజన సంఘాలు నిర్వహించిన ర్యాలీలో ఘర్షణ చెలరేగింది. రెండు వర్గాలు దాడులు, ప్రతిదాడులు చేసుకోవడంతో రాష్ట్రం అట్టుడికిపోయింది. మరోవైపు, మణిపూర్‌లో చిక్కుకున్న తమ పౌరులను తరలించేందుకు విమానాలు నడపాలంటూ తాము చేసిన విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించిందని మిజోరం అధికారి ఒకరు తెలిపారు. దీనిపై కేంద్రం ఇంకా స్పందించలేదు.●

# మీడియా స్వేచ్ఛలో జోక్యం వద్దు!



మేకిరి దామోదర్

భారతదేశంలో గత కొన్ని సంవత్సరాలుగా పౌరులు అనుభవిస్తున్న స్వేచ్ఛక్రమంగా దిగజారిపోతుంది. రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛలో అంతర్భాగమైన మీడియా స్వేచ్ఛకు స్వయం ప్రతిపత్తి కల్పించడం జరిగింది. తద్వారా మీడియా స్వతంత్రంగా వ్యవహరిస్తూ వాస్తవాలు చెప్పే హక్కు కలిగి ఉంది. దీన్ని అడ్డుకుంటే ప్రజాస్వామ్య మనుగడకే ప్రమాదం ఏర్పడనుంది.అందుకే ప్రజాస్వామ్యానికి మీడియా స్వేచ్ఛను నాలుగో స్తంభం (ఫోర్త్ ఎస్టేట్)గా పేర్కొంటారు. ఈ మీడియా స్వేచ్ఛ యాజమాన్యాలకు ఇచ్చింది కాదు. ప్రభుత్వాల, వ్యవస్థీకృత వర్గాల నుండి ఆంక్షలు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా, సరైన రీతిలో సంపూర్ణంగా వార్తలను సేకరించడం, ప్రచురించడంలో నిజాయితీగా వ్యవహరించాలి. మీడియా పత్రిక స్వేచ్ఛ అటే? దేశ పౌర, రాజకీయ, మత స్వాతంత్ర్య, స్వేచ్ఛ పరిరక్షణ కల్పవృక్షం.ఈ ప్రజా కల్పవృక్షాన్ని ప్రశ్నించడానికి న్యాయస్థానాలకు, చట్టసభలకు కూడా వీలుండదు. ఎంతో విశిష్టతను, స్వతంత్రతను కల్పించారు రాజ్యాంగ నిర్మాతలు. ప్రజలకు వాస్తవాలు తెలిపే హక్కు మీడియాకు ఉంది. కఠిన వాస్తవాలను ప్రజల ముందు ఉంచితేనే వారు సరైన ప్రత్యామ్నాయాలను ఎంపిక చేసుకుంటారు. అలా మీడియా ఎన్నో సంస్కరణలకు, సామాజిక, రాజకీయ మార్పులకు దోహదపడింది,పడుతుంది. ఈ మధ్య మళయాల వార్త ఛానల్ మీడియా వన్‌పై కేంద్ర ప్రభుత్వం విధించిన నిషేధాన్ని తొలగిస్తూ, ప్రజాస్వామ్య మనుగడకు మీడియా స్వతంత్ర ముఖ్యమని సుప్రీం భావించి తీర్పును వెలువరించింది. విమర్శిస్తే ప్రభుత్వ వ్యతిరేకత అంటే ఎలా అన్ని ప్రశ్నించింది. ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువైన మీడియా స్వేచ్ఛలో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవడం భావ్యంకాదు. ప్రపంచంలో భారతదేశ స్థానం మీడియా స్వేచ్ఛలో దిగజారిపోతుంది. ప్రభుత్వాన్ని విమర్శించే మీడియా సంస్థలు, స్వతంత్ర మీడియా సంస్థలను సంపాదకీయ వర్గాన్ని, జర్నలిస్టుల మీద ఉగ్రవాదం, రాజద్రోహం లాంటికఠిన శిక్షలకింద తప్పుడు కేసులను బనాయించడమే కాకుండా దాడులు, హత్యలు జరుగుతున్నాయనిహ్యూమన్ రైట్స్ వాచ్ పేర్కొంది. అలాగే ఈ మధ్య అధ్యయనం చేసిన పారిస్‌కు చెందిన స్వతంత్ర ఎన్‌జీఓ రిపోర్ట్ వితౌట్ బోర్డర్స్ రిపోర్టర్స్ సాన్స్‌రపాంటియర్స్ అనే సంస్థ రాజకీయ, ఆర్థిక, లెజిస్లే టివ్,సామాజిక భద్రత లాంటి ప్రధాన అంశాలు, మీడియా స్వేచ్ఛ సూచీల మీద 'ప్రపంచ పత్రిక దినోత్సవం మే-3'న నివేదికను విడుదల చేసింది. ఆ మేరకు 21వ ఎడిషన్ వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ ఇండెక్స్‌లో ప్రపంచంలోని 180దేశాల్లో భారత్ 2023 సంవత్సరంలో 161 స్థానంతో బలహీన ర్యాంకులో ఉంది. మనకన్న చిన్న దేశాల కన్నా దిగజారిపోవడంతో ఇది ప్రజాస్వామ్యవాదులను దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇలా గతంలో 2009 సంవత్సరంలో 105వ ర్యాంకులో ఉండేది. 2019 నాటికి దాని పరిస్థితి 140వ ర్యాంకుకు దిగజారిపోయింది. ఆ తరువాత 2020-21 నాటికి భారత ర్యాంకు 142కు, 2022 నాటికి 150వ స్థానానికి పడిపోయింది. తాజాగా 2023కి వచ్చేసరికి ఇంతకన్నా 11స్థానాలు దిగజారి 161వ స్థానానికి కుదేలయింది. మన పొరుగుదేశాలు భూటాన్, నేపాల్ అఫ్ఘానిస్థాన్, మయన్మార్ కన్నా తక్కువ స్థానాల్లో ఉండడం గమనార్హం. నాడు బ్రిటిష్ పాలనలో పాశ్చాత్య మీడియా వలస దోపిడీని సమర్థించడం జరిగింది. వారి దోపిడీకి ఆకృత్యాలకు, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా భారత జాతిప్రయో జనాలను కాపాడుకోవడం కోసం భారతీయ మీడియా ఏర్పడింది. పత్రికా రంగంలో నాడు ఎలాంటి సౌకర్యాలు, స్వేచ్ఛలేని నిర్బంధ కాలంలో స్వాతంత్రోద్యమ ఆకాంక్షను, ఉద్యమ భావజాల వ్యాప్తికై భారత జాతిని చైతన్యపరుచుటకు సొంత ఆస్తులు అమ్ముకొని అష్టకష్టాలు పడి పత్రికలను నడిపినారు. ఆనాడు మన మీడియా స్వాతంత్రోద్యమానికి వెన్నుదన్నుగా నిలిచింది. దేశ స్వాతంత్ర్యానికి నిస్వార్థంగా మీడియా పని చేసింది. ఆ తదనంతరం గత మూడు దశాబ్దాల నుండి ప్రపంచీకరణలో భాగంగా పెట్టుబడిదారీ విధానాలు పాలనలోకి మనదేశంలో ప్రవేశించడంతో ప్రజాప్రయో జనాలు కాపాడాల్సిన మీడియా కార్పొరేట్ ప్రయోజనాలకు వత్తాసు పలుకుతుంది. అయినా నేటికీ పత్రిక విలువల కోసం నిబద్ధతతో వ్యవహరిస్తూ, పాలకుల నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజల ప్రయోజనాల కోసం పనిచేస్తున్న పత్రికా సంస్థలు చాలానే ఉన్నాయి. ప్రజల కోసం రాజ్యాంగం ప్రసాదించిన మీడియా స్వేచ్ఛను కాపాడుతుంది. వారి ఆకాంక్షలకు, ఆశయాలకు కట్టుబడి రాస్తున్నాయి. వినిపిస్తున్నాయి. మీడియా స్వేచ్ఛను అడ్డుపెట్టుకొని కార్పొరేట్ మీడియా చేసే అసత్యప్రచారాలు ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా కీర్తించబడుతున్నవేళ రాజ్యాంగబద్ధంగా ప్రజాపాలన సాగించాల్సిన చట్టసభలు పదవీ ప్రమాణాలకు కట్టుబడి మీడియా స్వేచ్ఛలో తలదూర్చకుండా సంక్షేమ, శ్రేయోరాజ్యంగా పాలన అందించాలి. లేదంటే నాటి బ్రిటిష్ పాలకులను నేటి ప్రజాపాలకులు మించిపోతున్నారనే అపకీర్తిని మోయాల్సి వస్తుంది. మనదేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యానికై పరితపించిన ఆనాటి ఉద్యమ నాయకుల భారత జాతి ఆకాంక్షలైన సమభావన, భావప్రకటనా స్వేచ్ఛ, పౌర స్వేచ్ఛలను పరిరక్షించాలి. పౌర సమాజం ఆకాంక్షల్ని పాలకుల ఆకృత్యాన్ని చెప్పని చూపని మీడియా ఉన్నా ఒకటే లేకున్నా ఒక్కటే అన్ని ప్రజాస్వామ్యవాదులు భావిస్తున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉన్నా సరే భావ ప్రకటనా స్వేచ్ఛను, మీడియా స్వేచ్ఛను హరించడానికి, విమర్శలను తొక్కిపెట్టడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. వాస్తవంగా నిర్మాణాత్మక విమర్శలు ప్రజాస్వామ్యానికి ప్రాణవాయువు లాంటివి. చాలా అవసరం. ప్రజల భావవ్యక్తీకరణ హక్కును పరిరక్షించడం, ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు ఉండాల్సిన అతి ముఖ్యమైన లక్షణం. మన రాజ్యాంగం పౌరులకు ఆ భరోసా నిస్తుంది. అందుకే మీడియా స్వేచ్ఛ దిగజారడం వలన పౌర సమాజం గతి ఏమవుతుంది? కావున పాలకులు వెంటనే నిర్బంధం, ఒత్తిడి లేని ప్రజాజీవనానికి పాటుపడుతూ మీడియా స్వేచ్ఛ పరిరక్షణలో ప్రపంచంలోనే అగ్రభాగాన నిలవాలి. ●

# ప్లే ఎక్విప్‌మెంట్‌ను పార్క్‌లో ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,మే 9,ప్రభాతవార్త** కృష్ణలంక,జాతీయ రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ పార్క్‌లో వేసిన గ్రానైట్ డిజైన్స్,కొత్తగా వచ్చిన ప్లే ఎక్విప్‌మెంట్ చూసి పార్క్‌లో ఆకర్షణీయంగా ఉండేలా ఏర్పాటు చేయాలని,మరింత సుందరంగా తీర్చి దిద్దాలమని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన



సిబ్బందికి సూచనలిస్తున్న కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

అధికారులతో కలిసి కృష్ణలంక వారధి పక్కన రాణీగారితోట రిటైనింగ్ వాల్ వద్ద ఉన్న రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్క్‌ను,కృష్ణలంక జాతీయ రహదారి పక్కన ఉన్న అంబేద్కర్ పార్క్‌ను క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పార్క్‌లో జరుగుతున్న పనులను,గ్రీనరీని పరిశీలించారు. రిటైనింగ్ బ్యూటిఫికేషన్ పార్క్‌లో ఎటువంటి అభివృద్ధి లేకపోవడం గమనించి ఆయన అధికారులను హెచ్చరించారు. వర్కర్లను,యంత్రాలను పెట్టి పనులు త్వరగా పూర్తి చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు.అంబేద్కర్ పార్క్‌లో గ్రీనరీని పరిశీలించి పార్కులో పచ్చదనం పెంపుపై ఏడిహెచ్ మరింత దృష్టి సారించాలన్నారు. నిర్ధేశిత గవువు లోపు కాంట్రాక్టర్‌లు పని చేసేలా అవసరమైతే షిఫ్ట్‌ల వారీగా పనులు జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పర్యటనలో చీఫ్ ఇంజనీర్ యం.ప్రభాకరరావు,డిప్యూటీ సిటీ ప్లానర్ జుబిన్ శిరన్ రాయ్,ఎఇలు ఏఎస్ఎన్ ప్రసాద్,వి.చంద్రశేఖర్,డిఇఇ కరీముల్లా,ఎఇ నర్సింహమూర్తి,ఏడిహెచ్ శ్రీనివాస్,శానిటరీ ఇనస్పెక్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి విక్రయదారులపై పిడి యాక్ట్

**: సిపి క్రాంతి రాణా టాటా**

**విజయవాడ క్రైం,మే 9,ప్రభాతవార్త**

ఎన్టీఆర్ జిల్లాలో గంజాయిని విక్రయిస్తూ పరోక్షంగా శాంతి భద్రతలకు భంగం కల్గించడానికి కారణమవుతున్న అజిత్‌సింగ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన బొంతుల దుర్గారావు అలియాస్ గొంతులు,నున్న పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన మున్నంగి సురేష్‌లపై పిడి యాక్ట్‌ను అమలు చేస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాలు జారీ చేశారు. దుర్గారావు 12 కేసుల్లో నిందితునిగా ఉన్నాడని, నున్న,పాయకాపురం,శాంతినగర్ ప్రాంతానికి చెందిన మున్నంగి సురేష్ 10 కేసుల్లో నిందితునిగా ఉన్నాడని తెలిపారు. పలు మార్లు వీరు గంజాయి కేసుల్లో పట్టుబడి,అరెస్ట్ అయి బయటకు వచ్చినప్పటికి తమ ప్రవృత్తిని మార్చుకోక పోవడంతో వారిపై పిడి యాక్ట్‌ను ప్రయోగిస్తున్నట్లు ఆయన తెలిపారు.

**గంగుల గోపి నగర బహిష్కరణ**

శాంతి భద్రతలకు విఘాతం కల్గిస్తున్న గంగుల గోపికి నగర బహిష్కరణ విధిస్తూ సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాలు జారీ చేశారు. ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధికి చెందిన గంగుల గోపి పలు కేసుల్లో అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి వచ్చిన అనంతరం కూడ తన నేర ప్రవృత్తిని మార్చుకోకపోవడంతో అతనికి నగర బహిష్కరణ విధించినట్లు ఆయన పేర్కొన్నారు.

# అతావుల్లా బాబా సూఫీ తత్వమార్గం..

**ఎఎబిఎస్‌టి దర్బార్ ఫౌండర్ నిజాంబ వెల్లడి**

**వేమూరు, మే 9, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్ దర్గాలో వేంచేసి ఉన్న సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా



(ర.అ) ఔలియా అల్లాను సోమవారం రాత్రి వేమూరు మంలం జంపని ఎఎబిఎస్‌టిఎ దర్బార్ షరీఫ్ ఫౌండర్ అతామొహమ్మద్ నిజాముద్దీన్ నిజామిషాతాజ్ ఖాదరీ బాబా వారి భక్తులతో విచ్చేసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిజాంబ మాట్లాడుతూ హజరత్ అతావుల్లా బాబా చూపిన సూఫీ మహనీయుల బాట ప్రేమతత్వం, సమైక్యవాదం, శాంతి, సామరస్యం పరమత సహనం, మానవ సేవే మాధవ సేవ మార్గం ద్వారా ఇహ పరలోకాల్లో ముక్తికి సోపానాలని బాబా వారి బోధన ప్రతి ఒక్కరికి అనుసరణీయమని నిజాంబ అన్నారు. అతావుల్లా బాబా దర్గా అండ్ దర్బార్ పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్, ప్రముఖ వాస్తు శాస్త్ర నిపుణులు జాఫర్ సాదిక, ఆధ్యాత్మిక గురువులు పాల్గొన్నారు. అనంతరం హజరత్ ఖమ్రున్నీసా అమ్మాజాన్ దర్గాను దర్శించుకొని ప్రత్యేక చాదర్, పూలు, ఈతర్ సమర్పించి దువా జరిపారు.

విజయవాడ వార్త

# విశ్రాంత సైనికుల ఆరోగ్యం సంక్షేమాల పై ప్రత్యేకశ్రద్ధ

**గుంటూరు కల్చరల్, మే 9, ప్రభాతవార్త :** ఉమ్మడి గుంటూరు జిల్లాల్లోని మాజీ సైనికులు,వారి కుటుంబాల సాంఘీక భద్రత,సంక్షేమం,ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నట్లు తెల ంగాణా,ఆం ధ్ర సబ్‌ఏరియా కమాండింగ్ అధికారి మేజర్ జనరల్ రాకేష్ మనోచ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక శ్యామలానగర్ మాజీ సైనికుల ఆరోగ్య సేవా కేంద్రాన్ని సందర్శించి ఇటీవల ఏర్పాటుచేసిన ఫార్మసీ,ఫిజియోథెరఫీ విభాగాలను,సైనికుల విశ్రాంతి హాలును సందర్శించారు.క్యాంటిన్ ద్వారా సైనికులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం హిందూ కళాశాల ఎదురుగా గల జిల్లా మాజీ సైనిక సంక్షేమ కార్యాలయాన్ని సందర్శించి అమరవీరుల స్థూపానికి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేజర్ జనరల్ రాకేష్ మనోచ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా ఉన్న 30వేల మంది విశ్రాంతి సైనికుల పట్ల ప్రత్యేకశ్రద్ధ కనపరుస్తామని సమస్యలు ఏమైనా నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్.ఎం.చంద్రశేఖర్,ఆరోగ్య కేంద్రం అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కల్నల్ సుధాకర్,ఎన్‌సిసి క్యాంటిన్,సబ్ ఏరియా క్యాంటిన్ మేనేజర్లు విశ్రాంత సైనికుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## 'జగనన్నకు చెబుదాం'తో

# ప్రజాసమస్యలకు చక్కటి పరిష్కారం

విజయవాడ, మే 9, ప్రభాతవార్త: ప్రజల వ్యక్తిగత స్థాయి సమస్యలను 'జగనన్నకు చెబుదాం ' కార్యక్రమం ద్వారా పరిష్కరించేందుకు కృషిచేయాలని జిల్లా ప్రత్యేకాధికారి, స్టేట్ ట్యాక్స్ చీఫ్ కమిషనర్‌గిరిజా శంకర్ అధికారులకు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం.. కార్యక్రమాన్ని మంగళవారం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని ఆయన కా ్యంపు కార్యాలయం నుంచి లాంఛనంగా ప్రారంభించారు.. కార్యక్రమాన్ని కలెక్టరేట్ విసి కాన్ఫరెన్స్ హాలు నుంచి ప్రత్యక్ష ప్రసాదరం ద్వారా వీక్షించిన అనంతరం గిరిజా శంకర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలను అందించటంతోపాటు పారదర్శకమైన సేవలనుగ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా అందుబాటులోకి తీసుకురావటం జరిగిందన్నారు.ప్రజలకు ఎదురయ్యే వ్యక్గిత సమస్యలను పరిష్కరించేందుకు వినూత్నమైన పద్ధతిలో స్పందన కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలను సంతృప్తిస్థాయిలో పరిష్కరించేందుకు సిఎం స్వయంగా రంగంలోకి దిగి జగనన్నకుచెబుదాం.. ద్వారా నేరుగా ప్రజల సమస్యలను తెలుసుకునే అవకాశం కల్పించామనానరు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అందుకోవటంలో ఎదురయ్యే ఇబ్బందులు అర్హత ఉండి, వైఎస్సార్ పెన్షన్‌కానుక, రేషన్‌కార్డులు అందుకోవటం



మంగళవారం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి వీక్షిస్తున్న జిల్లా ప్రత్యేకాధికారి, స్టేట్ ట్యాక్ చీఫ్ కమిషనర్ గిరిజాశంకర్. చిత్రంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ప్రభృతులు



అందుకోవటంలో రెవెన్యూ రికార్డులకు సంబంధంచిన సమస్యలతోపాటు ప్రభుత్వ సేవలకు సంబంధించిన ఇతర వ్యక్తిత ఇబ్బందులను 1902 టోల్‌ఫ్రీ నెంబర్ ద్వారా జగనన్నకు చెబుదాం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలకు సంబంధించి ఎలాంటి సమస్యల పరిష్కారానికైనా జగనన్నకు చెబుదాం 1902 టోల్ ఫ్రీ నెంబర్ ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. .1902 నెంబర్‌కు ఫోన్ చేయగానే కాల్ సెంటర్‌ప్రతినిది సమస్యను నమోదు చేసుకుని ఐడి నెంబర్ కేటాయించి ఎస్ఎంఎస్ ద్వారా అర్జీ స్టేటస్ తెలియజేస్తారన్నారు. సమస్యలకు అత్యున్నత స్థాయిలో పరిష్కార ప్రక్రియను ప్రాజెక్టు మానిటరింగ్ యూనిట్లతోపాటు సిఎం కార్యాలయం ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. అనంతరం జగనన్నకు చెబుదాం 1902 టోల్‌ఫ్రీ నెంబర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో సిపి కాంతి రాణా టాటా, జెసి డాక్టర్ పి.సంపత్‌కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు అవుతు శ్రీ శైలజారెడ్డి, బెల్లం దుర్గా, కార్పొరేషన్ చైర్మన్లు అడపా శేషగిరి, టి.శ్రీకాంత్, కె.గీతాంజలి దేవి, ఎం. శివరామకృష్ణ,టి.పద్మావతి, కనకదుర్గ దేవస్థానం చైర్మన్ కె.రాంబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డ్రోన్‌తో భూరక్ష సర్వే

**ఎ కొండూరు, మే 9, ప్రభాత'వార్త' :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు రెవెన్యూ డివిజన్ ఎ కొండూరు మండలంలో డ్రోన్ ఫ్లయింగ్ కార్యక్రమాన్ని కంభంపాడులో నిర్వహించారు. రీసర్వే 2020 జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష




కార్యక్రమంలో భాగంగా సెకండ్ ఫేజ్ 2వేల గ్రామాలు రీసర్వేలో భాగంగా డ్రోన్ ఫ్లయింగ్ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంబించారు. ఈ ఫ్లయింగ్ డ్రోన్‌కార్యక్రమంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి చెన్నారావు (రాడ్), తిరువూరు ఆర్డీవో వైవి ప్రసన్నలక్ష్మి, మండల తహసీల్దారు చాట్ల వెంకటేశ్వర్లు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయరు, మండల సర్వేయరు శివశంకర్, మురళి, సీనియర్ అసిస్టెంట్, ఇన్‌చార్జ్ ఆర్ఐ స్రవంతి, సిబ్బంది పాల్గొన్నారు.

# జీళ్లకుంటలో గడపగడపకు మన ప్రభుత్వం

**ఎ కొండూరు, మే 9, ప్రభాత'వార్త' :**

ఎ కొండూరు మండలం జీళ్లకుంట గ్రామంలో తిరువూరు ఎమ్మెల్యే కె.రక్షణనిది ఆధ్వర్యంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రక్షణనిధి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ఎంతో పారదర్శకంగా జనరంజకంగా ఉందని, అన్ని వర్గాల ప్రజలు



ప్రభుత్వ పథకాల లబ్ది ద్వారా సంతోషంగా ఉన్నారని తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, ప్రజలు నేరుగా తమ సమస్యలు తమ దృష్టికి తీసుకొనివస్తే వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. సమస్యలు అడిగి తెలుసుకొని వినతి పత్రాలు స్వీకరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) సర్పంచ్ బద్దు, జడ్పీటిసి మెంబర్ బి.గనియా, కంభంపాడు ఎంపిటిసి మెంబర్ కోట పుల్లారావు, తిరువూరు నియోజకవర్గ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, కోడూరు సర్పంచ్ టి.సురేష్, గోపాలపురం సర్పంచ్ కోలా శ్రీను, మాజీ ఉపసర్పంచ్ భూక్యా శ్రీను, మండల వైసిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు మూడు రవి, మండల గృహ సారధుల కన్వీనర్ దాసరి సతీష్, జాలా ముత్తు, చిమట రామకృష్ణ (రేజా) ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు, తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు, గ్రామ సెక్రటరీలు, సచివాలయాల కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఇండియాలో ప్రతి నలుగురిలో ముగ్గురికి నోమో ఫోబియా

**విజయవాడ, ఏప్రియల్ 9, ప్రభాతవార్త** ప్రపంచస్థాయి స్మార్ట్ ఉపకరణం బ్రాండు అయిన ఒప్పో.. విశ్లేషణా సంస్థ అయిన కౌంటర్ పాయింట్ సమన్వయంలో బ్యాటర ఉత్కంటంగా అనిపంచే నోమో ఫోబియాపై ఒక వినియోగదారు అధ్యయనాన్ని విడుదల చేసింది. ఇండియాలో ప్రతి నలుగురిలో ముగ్గురు వ్యక్తులు తమ స్మార్ట్ ఫోన్ నుండి తాము విడిపోతామేమో అనే భయం అయిన నోమో ఫోబియా కలిగి ఉన్నట్లుగా ఈ నివేదిక ఎత్తి చూపింది. నోమో ఫోబియా కలగడానికి అయిపోతున్న బ్యాటరీలు ఎలా ప్రధాన కారకాంశాలు అవుతున్నాయో అర్థం చేసుకోడానికి వినియోగదారుల మనోభావాలను పరిశోధించిందని ఒప్పో ఇండియా సిఎంవో దమయంత్ సింగ్ ఖనోరియా తెలిపారు.

# ఇయర్ బడ్స్ కోసం స్నేహితుడిని తుదముట్టించిన నిందితులు

**విజయవాడ క్రైం,మే 9,ప్రభాతవార్త**

పెనమలూరు మండలం,ఎనికేపాడు వద్ద జరిగిన హత్యలో మిస్టరీని పోలీసులు ఛేధించారు. మంగళవారం కృష్ణా జిల్లా ఎస్‌పి జాషువా,ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ క్రాంతి రాణాటాటాలు సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధి లోని ఎనికేపాడు,విజయసాయి ఇంజనీరింగ్ కళాశాల వెనుక ఉన్న ఖాళీ మైదానంలో జరిగిన హత్య కేవలం ఖరీదైన ఇయర్‌బడ్స్ కోసం స్నేహితుల మధ్య జరిగిన స్వల్ప

**గంజాయితో కేసును ముడి పెట్టద్దన్న వైనం**
**సామాజిక మాధ్యమాల ద్వారా వాస్తవాలను మాత్రమే ప్రచారం చేయాలని వినతి**
**ఆధారాలు లేకుండా అవాస్తవాలు ప్రచారం చేస్తే చట్టపరంగా చర్యలు**

వివాదం కారణమేనని పేర్కొన్నారు. ఈ కేసులో హతుడు చెన్నూరి అజయ్ సాయి కేసులోని నిందితులు స్నేహితులు.ఈ నెల 7న రాత్రి సమయంలో సంతోష్ అనే ఒక స్నేహితుని ఇంటి వద్ద వీరంతా కలిసారు. అనంతరం ఇందులో ఒకరైన మణికంఠకు చెందిన ఖరీదైన ఇయర్‌బడ్స్ కనిపించకపోవడంతో వీరు చెన్నూరి అజయ్ సాయిపై అనుమానం వ్యక్తం చేశారు. అతనిని ప్రశ్నించగా ఒకసారి తీసానని, ఒకసారి తీయలేదని పొంతన లేని సమాధానాలు చెప్పడంతో 8వ తేదీ అజయ్ సాయి,అతని ఐదుగురు స్నేహితులు వాటిని వెతకడానికి ఉదయం విజయ ఇంజనీరింగ్ కళాశాల వెనుక ఉన్న ఖాళీ ప్రదేశానికి రమ్మని పిలిచారు. రెండు మూడు చోట్ల వెతికినా ఇయర్ బడ్స్ కనిపించక పోవడంతో వారు అజయ్ సాయిని కొట్టగా అతను అస్వస్థతకు గురయ్యాడు. అనంతరం నిందితులు అక్కడి నుండి ఉడాయించారు. నిందిఉతులైన మణికంఠ,నరాగార్జునలు విజయ హాస్పటల్ నందు ఫిట్స్ కారణంగా రోడ్డుపై స్పృహ కోల్పోయి పడిపోయినట్లు పేర్కొని అడ్మిట్ చేశారు.చికిత్స తీసుకుంటూ అజయ్ సాయి మృతి చెందడంతో ఆస్పత్రి సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పెనమలూరు పోలీసులు అజయ్‌సాయి మృతదేహాన్ని పరిశీలించి అతని స్నేహితులైన నాగార్జున, మణికంఠలను విచారించి వారి నుండి వెల్లడైన సమాచారం మేరకు దీనిని హత్య కేసుగా నమోదు చేశారు. ఈ కేసులో మరొక నిందితుడిని కూడ అదుపులోకి తీసుకున్నామని మరో ఇద్దరు నిందితుల కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు.

ఈ సందర్భంగా నిందితులు మత్తు పదార్థాలను సేవించి ఆ ఘర్షణలో హత్య చేసినట్లు సామాజిక మాధ్యమాల్లో ఆధారాలు లేకుండా ప్రసారం చేశారని,అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి జాషువా,ఎన్టీఆర్ జిల్లా సిపి క్రాంతి రాణా టాటాలు

# ప్రజా వ్యతిరేకతను కప్పిపుచ్చుకునేందుకే జగనన్నకు చెబుదాం కార్యక్రమం

**-భారాస ఏపి అధ్యక్షులు డాక్టర్ తోట**

**గుంటూరు కలెక్టరేట్, మే 9, ప్రభాతవార్త :** వైసీపీ ప్రభుత్వంపై వస్తున్న తీవ్ర వ్యతిరేకతను గ్రహించే సీఎం జగన్మోహనరెడ్డి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల చెవుల్లో పూలు పెడుతున్నారని భారత రాష్ట్ర సమితి ఆం ధ్రప్రదేశ్ అధ్యక్షుడు డాక్టర్ తోట చంద్రశేఖర్ విమర్శించారు.హైదరాబాదులోని బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార ్యక్రమంలో తోట మాట్లాడుతూ ఎన్నికల హామీలు నెరవేర్చలేని వైకాపా ప్రభుత్వం ప్రజలి ్న మరోమారు మోసగించేందుకు రకరకాల పేర్లతో ప్రజల్ని మోసగిస్తుందిన దుయ్య బట్టారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలతో



కుదేలైన రైతాంగాన్ని పరామర్శించే తీరిక లేని సీఎం,మంత్రుల తీరును ప్రజలు అసహ్యించుకుంటున్నారని ఆరోపించారు.అధికారంలోనికి రాగానే సిపిఎస్ రద్దుచేస్తామని ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలుఇప్పటివరకు నేరవేర్చలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.నాలుగున్నరేళ్ళు గడుస్తున్నా నిరుద్యోగులకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి హామీ తుంగలో తొక్కారని ఎద్దేవ చేశారు.అలాగే గ్రామాల అభివృద్ధికి కేంద్రం కేటాయించిన నిధులు ప్రభుత్వ పథకాలకు మరల్చుతూ పాలకులు సర్పంచ్‌ల నోట్లో మట్టి కొడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.వైకాపా ప్రభుత అసమర్థ పాలనలో ఏ వర్గం వారు సంతృప్తితో లేరని ఆగ్రహం వ్యక్తంచేశారు.ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తునన ్న వైకాపా ప్రభుత్వానికి పతనం మొదలైం దని హెచ్చరించారు.తొలుత గుంటూరు జిల్లాకి చెందిన సినీ నిర్మాత ఎస్.పద్మావతి,ఆధ్యరెడ్డి, శివప్రసాద్,తెనాలి కి చెందిన హర్షిణి,భవాని ప్రసాద్,విశాఖపట్టణం జిల్లాకు చెందిన వి.నందిని,ఎం.కృష్ణవేణి,తిరుపతి జిల్లాకి చెందిన మైలా సురేఖా,చరణ్ తేజ్,నిహారిక కాకినాడకు చెందిన రిషిసాగర్,సహా పలు జిల్లాలకు చెందిన నేతలు తోట సమక్షంలో భారాసా పార్టీలో చేరారు.

## టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లాకు రెండో స్థానం

### బాలికలదే పైచేయి, 98.65 శాతం ఉత్తీర్ణత

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట జిల్లా మరో సారి సత్తా చాటి రాష్ట్రంలో రెండో స్థానం దిక్కించుకుంది. గత యేడు టెన్త్ ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలువగా ఈ యేడు ఫలితాల్లో రెండో స్థానంలో నిలిచింది. గత యేడాది కంటే ఈ యేడు 1.4 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలో 14,177 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13,985 మంది విద్యార్థులు పాసై 98.65 ఉత్తీర్ణత సాధించారు. 7,053 మంది బాలురులకు గానూ 6,927 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. 7,124 మంది బాలికలు పరీక్షలు రాయగా 7,058 ఉత్తీర్ణత సాధించారు. బాలురులు 98.21 శాతం, బాలికలు 99.07శాతం ఉత్తీర్ణత సాధించారు. టెన్త్ ఫలితాల్లో సైతం బాలికలతే పై చేయి నిలిచింది. కాగా మంత్రి తన్నీరు హరీష్‌రావు పదోతరగతిఫలితాల్లో ఉత్తమ ప్రతిభను కనబరి చిన విద్యార్థులను అభినందించారు. టెన్త్ ఫలితాల్లో సిద్దిపేట రెండో స్థానం సంగారెడ్డి మూడో స్థానంలో నిలువడం సంతోషంగా ఉందన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యేలా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

## వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల్లో టాప్-2గా రాష్ట్రం

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల ఎగుమతుల్లో దేశంలోనే తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది. వివిధ విదేశాలకు వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులను ఎగుమతులు చేయడంలో అగ్ర స్థానంలో మహారాష్ట్ర ఉండగా, తదుపరి స్థానం తెలంగాణకు దక్కింది. వ్యవసాయ రంగం, ఉత్పత్తుల ఎగుమతులపై కేంద్రం నిర్వహించిన సర్వేలో ఈ విషయం వెల్లడైంది. వ్యవసాయ ఎగుమతులు రాష్ట్రం నుండి భారీగా పెరుగుదల నమోదైంది. ఉత్పత్తుల ఎగుమతులు 40 శాతానికి పెరిగి 10 వేల కోట్ల రూపాయల మేర మార్కును దాటడం విశేషం. తెలంగాణలో 2017-18 సంవత్సరంలో 5 వేల కోట్ల రూపాయల మేర వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు ఎగుమతి కాగా, 2021-22 సంవత్సరం నాటికి అది 10 వేల కోట్ల రూపాయలకు పెరిగాయి. తెలంగాణ నుండి జరిగే ఎగుమతుల్లో ప్రధానంగా సుగంధద్రవ్యాలు, తృణ ధాన్యాలు, పత్తి, మాంసం తదితర వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులు ఉన్నాయి. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తుల ఎగుమతుల్లో 2021-22 సంవత్సరంలో 3,055 కోట్ల రూపాయల విలువైన పత్తి, 1,936 కోట్ల రూపాయల విలువైన సుగంధ ద్రవ్యాలు, టీ, కాఫీలు, 1,480 కోట్ల రూపాయల మేర తృణ ధాన్యాలు, 268 కోట్ల రూపాయల మాంసం ఎగుమతులు ఉన్నాయి.

## చుక్కలు చూపుతున్న జీలకర్ర

### కిలో రూ. 560కు చేరిన ధర

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** ధనిక, పేద అనే బేధం లేకుండా ప్రతీ ఇంట్లో తప్పనిసరిగా వినియోగించే సుగంధద్రవ్యం జీలకర్ర ధర సామాన్యులకు చుక్కలు చూపిస్తోంది. హైదరాబాద్‌తో పాటు, తెలంగాణలో జీలకర్ర ధర క్వింటాలు 56వేల రూపాయలకు చేరింది. అదే కిలో లెక్కన చూస్తే 540 రూపాయల నుండి 560 రూపాయలకు పైగా ధర పలుకుతోంది. దేశంలో జీలకర్ర సాగు ఆశించిన స్థాయిలో లేకపోవడంతోపాటు, విదేశాలు సైతం దీన్ని దిగుమతి చేసుకోవడంలో పోటీ పడుతుండటంత ధరలు పెరుగుదలకు కారణమైనట్లు మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. దీనికి తగినట్లుగా దేశీయంగా ఉత్పత్తి అవుతున్న జీలకర్రకు గ్లో బల్ మార్కెట్‌లో అత్యధిక డిమాండ్ ఉంది. ముఖ్యంగా గత మూడు వారాల్లో దేశం నుండి 300 నుండి 350 కంటెయినర్ల జీకర్రను చైనా దిగుమతి చేసుకుంది. అలాగే బంగ్లాదేశ్ కూడా గణనీయమైన స్థాయిలో జీలకర్రను కొనుగోలు చేసింది. ప్రపంచ వ్యాప్తంగా జీలకర్ర పంట ఉత్పత్తిలో 70శాతం వాటా భారత్‌ది కావడం విశేషం. దేశంలో జీలకర్ర గుజరాత్, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఎక్కువగా సాగవుతుంది. సుగంధ ద్రవ్యాల వ్యాపారానికి కేంద్రమైన గుజరాత్‌లో హోల్‌సేల్ ధర క్వింటాలుకు 56వేలరూపాయలుగా ఉన్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. తర్వాత అధికంగా సాగుచేసే రాజస్థాన్‌లో వర్షాల కారణంగా జీలకర్ర ఉత్పత్తి తగ్గిందని అంటున్నారు. ఈవిధంగా దేశంలో ఉత్పత్తి తగ్గడమే కాకుండా, ఇదే సమయంలో ఎగుమతులు పెరగడంతో జీలకర్ర ధరలు పెరుగుదలకు కారణమంటున్నారు.



## అమల్లోకి విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థ

### ప్రారంభించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** గడప గడపకూ ఆర్టీసీ కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకువచ్చే లక్ష్యంతో విలేజ్ బస్ ఆఫీసర్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ ఎండి సజ్జనార్ తెలిపారు. హైదరాబాద్‌లో బుధవారం ఈ వ్యవస్థను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తద్వారా ప్రజా రవాణా వ్యవస్థను ప్రజలకు చేరువ చేసేందుకు దీన్ని అమలు చేస్తున్నామన్నారు. తొలి దశలో రాష్ట్రంలో 1,730 మంది ఆఫీసర్లను నియమించినట్లు చెప్పారు. వీరి సేవలను బ్రాండ్ అంబాసిడర్లని తెలిపారు. శుభకార్యాలకు అద్దె బస్సుల బుకింగ్, తిరుమల, కార్గో ద్వారా సరుకు రవాణా తదితర వాటిని ప్రజలకు తెలియచేయాల్సి ఉంటుందన్నారు. రద్దీగా ఉన్న సమయంల్లో డిపో మేనేజర్లతో సమన్వయం చేసుకుని బస్సులను నడిపిస్తూ ఓఆర్ పెంచేలా కృషి చేయాలని సూచించారు. ఈ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. సంస్థ విశ్వసనీయతను పెంచేలా పనిచేస్తూ స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలన్నారు. సంస్థను ప్రజలకు మరింతగా దగ్గర చేయాలని సూచించారు. అత్యుత్తమ ప్రతిభ కనపరచిన విలేజ్ బస్ అధికార్లను గుర్తిస్తామన్నారు.

## విశ్రాంత ఉన్నతాధికారులను సలహాదారులుగా నియమించడం రాజ్యాంగ విరుద్ధం

### సిఎం కెసిఆర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్నత హోదాలో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉన్నతాధికారులను ప్రభుత్వ సలహాదారులుగా నియమించడం రాజ్యాంగ విరుద్ధమని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ పేర్కొంది. రాజ్యాంగానికి విలువలేని ఉన్నతాధికారులను రాజకీయ నాయకులకు విధేయులుగా మారడం అంటే ఇదేనని ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి తెలిపారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు ఆయన బుధవారం ఒక లేఖ రాశారు. రాష్ట్రంలో 12 మంది వరకు ఉన్నతాధికారులు పదవీ విరమణ తరువాత సర్కారుకు సలహాదారులుగా నియమించబడ్డారని, వీరందరికి కేబినెట్ ర్యాంక్ కూడా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. సగటున ఒక సలహాదారుడికి నెలకు అన్ని ఖర్చులు కలిపి 50 లక్షల రూపాయల వరకు ప్రజాధనం ఖర్చువుతుందని పద్మనాభ రెడ్డి తెలిపారు. ఉన్నతస్థానాల్లో వుండి పదవీ విరమణ చేసిన వారిని పదవీ విరమణ తరువాత సలహాదారులుగా తీసుకోవడం వల్ల ఉద్యోగార్తులకు సర్కారునుంచి తప్పుడు సంకేతం ఇచ్చినట్లవుతుందని ఆయన వెల్లడించారు. మీరు మాకు విధేయులుగా వుంటే పదవీ విరమణ చేశాక మీకు సలహాదారులుగా నియమించి కేబినెట్ హోదా ఇస్తామని ఉన్నతాధికారులకు సర్కారు చెబుతున్నట్లుగావుందని ఆయన ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పదవీ విరమణచేసిన పలువురు చీఫ్ సెక్రెటరీలు, డిజిపిలు సలహాదారులుగా నియమించబడ్డారని, 2015 మే రెండవ తేదీన సర్కారు జారీ చేసిన జిఓ నంబర్ 55 ప్రకారం ఇది చెల్లదని పద్మనాభ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన జిఒను ప్రభుత్వమే ఉల్లంఘించిందని ఎంతవరకు సరైందని ఆయన ప్రశ్నించారు. ఎపిలో పెద్ద సంఖ్యలో సలహాదారులు నియమించిదంపై ఆ రాష్ట్ర హైకోర్టు మండిపడిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదహరించారు. లెక్కకుమించిన మందిని సలహాదారులుగా నియమించుకుంటూ పోతే చివరకు కలెక్టర్లు, తహశీల్దార్లను కూడా సలహాదారులుగా నియమించాల్సి వుంటుందని ఎపి హైకోర్టు చెప్పిందన్నారు ఆయన పేర్కొన్నారు. పదవీ విరమణచేసిన ఉన్నతాధికారులను సలహాదారులుగా నియమిస్తూ పోతే దాని ప్రభావం పాలనపై కచ్చితంగా వుంటుందని, దీనివల్ల చట్టబద్ద పాలన, అవినీతి అదుపుకు వంటివి కనుమరుగవుతాయని ఆయన తెలిపారు.

# సోమేష్‌కుమార్‌ను పదవి నుంచి తొలగించాలి : భట్టి



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త :** ఉద్యోగ విరమణ చేసిన సోమేష్‌కుమార్ కు మళ్లీ సిఎం ముఖ్య సలహాదారుడిగా నియమించడం సరికాదని, వెంటనే ఆయనను పదవి నుంచి తొలగించాలని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రంగారెడ్డిజిల్లా మామిడిపల్లి క్రాస్‌రోడ్డు వద్ద బుధవారం పాదయాత్ర సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఐఎఎస్‌లు ఏ రాష్ట్రానికి కేటాయిస్తే అక్కడికి వెళ్లి పనిచేసుకోవడానికి సిద్ధంగా ఉండాలని, అయితే సోమేష్‌కుమార్ ఏపీకి వెళ్లకుండా విఆర్‌ఎస్ తీసుకుని ముఖ్యమంత్రి వద్ద సలహాదారుడిగా చేరడంలో దురుద్దేశం ఉందని ఆయన అన్నారు. ధరణి తతీసుకువచ్చిన తరువాత పార్ట్ బీలో ఉన్న భూములను దిగమింగడానికి ప్రభుత్వంలో ఉన్న పెద్దలకు, భూబకాసురులకు సోమేష్‌కుమార్‌లాంటి అధికారులు ఉపయోగపడుతున్నారని ఆయన ఆరోపించారు. పేదలకు కాంగ్రెస్ ఎపార్టీ ఇచ్చిన భూములను ధరణి పేరుతో లాక్కుంటున్నారని, దానితో రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఒక్క ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనే 5 లక్షల కోట్ల రూపాయల విలువైన భూములు లాక్కున్నారని ఆయన వివరించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దలు చేసే భూముల దోపిడీలోసూత్రధారి, పాత్రధారిగా సోమేష్‌కుమార్ వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. బ్యూరోక్రాట్స్ ప్రజలకు ఉపయోగపడే పథకాలను తీసు కురావ డానికి ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని, అవినీతికి పాల్పడి ప్రజలను ఇబ్బందిపెట్టే విధంగా పథకాలు తీసుకురావద్దని ఆయన అన్నారు. సోమేష్‌కుమార్ సిఎస్‌గా ఉన్న సమయంలో ప్రైవేటు వ్యక్తులకు క్లియరెన్స్ చేసిన ప్రభుత్వ భూముల వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తామని ఆయన వివరించారు. అవసరమైతే రాష్ట్రపతిని కలిసి ఫిర్యాదు చేస్తామని ఆయనఅన్నారు. విద్యార్థులను రెచ్చగొట్టి రాజకీయ ఉచ్చులోకి దింపుతున్నారని వ్యాఖ్యలు చేసిన మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస యాదవ్‌లు సెక్యూరిటీ లేకుండాయూనివర్సిటీలకు వెళ్లి వస్తే నిరుద్యోగుల బాధ ఏమిటో తెలుస్తుందని అన్నారు. ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీగురించి మాట్లాడే స్థాయి తలసానికి లేదన్న విషయం గ్రహించాలని భట్టి విక్రమార్క విమర్శించారు.

# జూనియర్ పంచాయితీ కార్యదర్శులను తొలగిస్తామనడం సరికాదు

### ప్రభుత్వంవారిని రెగ్యూలరైజ్ చేయాలి : బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు ఎంపి ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, మే 10,ప్రభాతవార్త::** గత 13రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులను విధుల నుంచి తొలగిస్తామని అనడం సరికాదని ముఖ్యమంత్రి కెసిఆర్ నిరంకుషత్వానికి ఇది నిదర్శనమని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య అన్నారు. ఈమేరకు బుధవారం తెలంగాణ పంచాయితీ సెక్రటరీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యానగర్‌లోని బిసిభవన్‌లో పంచాయితీ కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. దీనికి కృష్ణయ్య ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ సెక్రటరీల సమ్మె న్యాయమైందన్నారు. వీరిని ఉద్యోగంలోకి తీసుకున్నప్పుడు మూడు సంవత్సరాల లో రెగ్యూలరైజ్ చేస్తామని నోటిఫికేషన్‌లో స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. తర్వాత జీవో 26ద్వారా మరో సంవత్సరం పొడిగించి ఉత్తర్వులు జారీ చేసి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు ఏఒక్కరినీ రెగ్యూలర్ చేయకపోవడంతో అనివార్య పరిస్థితుల్లో పంచాయతీ రాజ్ కార్యదర్శులు సమ్మెకు వెళ్లడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి సమ్మె చేసే హక్కు రాజ్యాంగం కల్పించిందని తమ న్యాయమైన డిమాండ్లకై సమ్మె చేస్తే తప్పా అని అన్నారు. సిఎం కెసిఆర్ ఉద్యమాల ద్వారానే తెలంగాణ తెచ్చారని అదే ఉద్యమాలను అణిచివేయడం న్యాయమా అని ప్రశ్నించారు. మూడేళ్లపాటు రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయితీ కార్యదర్శులు ఎన్నో ఒత్తిడులు ఎదర్కొంటూ సుమారు 50రకాల విధుల నిర్వహిస్తూ ఎన్నో జాతీయ అవార్డులు తీసుకురావడం జరిగిదన్నారు. వెంటనే సిఎం కెసిఆర్ స్పందించి జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యూలర్ చేస్తూ గ్రేడ్‌ఫోర్ ఉద్యోగులుగా గుర్తించి నాలుగు సంవత్సరాల సర్వీసును కలుపుతూ ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్, నందగోపాల్, రాఘవ, జోషి, వేముల రామకృష్ణ, పగిడాల సుధాకర్, నిఖిల్, తెలంగాణ పంచాయితీ సెక్రటరీ ఫెడరేషన్ నాయకులు ఆకారం సురేష్, కృష్ణంరాజు, గిరిబాబు, శ్రీనివాస్, వినయ్‌కుమార్, కిరణ్ పాల్గొన్నారు.



తెలంగాణ పంచాయితీ సెక్రటరీ ఫెడరేషన్ ప్రతినిధులతో కలిసి మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

# ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

### పంచాయతీ కార్యదర్శులపై ఇంత కఠినన్ని ర్ణయాలా?: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



ప్రభుత్వ ఉత్తర్వులను వినిపిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల,బ్యూరోప్రభాతవార్త :** పంచాయతీ కార్యదర్శుల విషయంలో ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని, జిల్లా స్థాయి క్యాడర్ పోస్టలని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొని, మళ్లీ క్యాడర్ నిర్ణయించలేదని రాష్ట్ర ప్రభుత్వం సాకు చెప్పడం విడ్డూరంగా ఉందని, పంచాయతీ రాజ్ శాఖ మంత్రికి చదువు వస్తదా, రాదా తెలువదని కానీ రాష్ట్ర పంచాయతీ రాజ్ కార్యదర్శికి చదువు రావాలే కదా..అని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వులను ఎమ్మెల్సీ చదివి వినిపించారు. రాజ్యాంగ నిబంధనల అనుగుణంగా నియామకం పొందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మూడేళ్లలో రెగ్యులరైజ్ చేయాల్సి ఉన్నా నాలుగేళ్లు గడిచినా అలా చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను ఉల్లంఘించి బెదిరింపులకు గురిచేస్తుందని జీవన్‌రెడ్డి ఆరోపించారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన హక్కుల సాధనలో తోడుగా నిలుస్తామని జీవన్‌రెడ్డి భరోసా ఇచ్చారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని టౌన్ హాల్లో పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వస్తే కాంట్రాక్ట్ వ్యవస్థ తొలగిస్తారని భావించినా నిరాశే ఎదురైందన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన కోరికలు తీర్చి, తప్పును సరిదిద్దుకోవాలని హితవు పలికారు. అలాగే జగిత్యాల మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామ పంచాయతీలో పనిచేసే కారోబార్లు, సఫాయి కార్మికులు చేపట్టిన నిరసనకు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పిసిసి నేత బండ శంకర్, ఎంపిటిసి భూమారెడ్డి, జైనా ఎంపిటిసి కుంట సుధాకర్, కాంగ్రెస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుండా మధు, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రామకృష్ణ, చందన, రాజు, శిరీష, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

### వ్యవసాయమంత్రిని కోరిన తెలంగాణ ఐక్యవేదిక అధ్యక్షుడు షేర్ నర్సారెడ్డి

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కాలంలో ఈదురు గాలులతో పాటు అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు ఐక్య వేదిక అధ్యక్షులు శేర్ నర్సా రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారీ ఈదురుగాలుల, అకాల వర్షాల కారణంగా మామిడి, నువ్వు, రవి, మొక్కజొన్న, ఎర్రజొన్న, కూరగాయాల పంటల పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. జరిగిన పంట నష్టాన్ని అధికార యంత్రాంగం వెంటనే క్షేత్రస్థాయిలో సమగ్రసర్వే జరిపి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు తగు నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. నష్టపోయిన రైతలకు ఎకరానికి 20వేల రూపాయల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఎస్ఐ, ఎఎస్ఐ పరీక్షల కీ నేడు విడుదల

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** రాష్ట్రపోలీసు శాఖలో జరుగుతున్న కొలు వుల భర్తీలలో భాగంగా ఇటీవల నిర్వహించిన ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టుల తుది రాత పరీక్షల కు సంబంధించిన ప్రాథమిక కీ గురువారం విడుదల కానుంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పోలీసు నియామక మండలి పూర్తి చేసింది. ప్రాథమికకీ పై అభ్యంతరాలు వుంటే ఈ నెల 14వ తేదీ సాయం త్రం ఐదు గంటలలోపు తెలపాల్సి వుంటుంది. ఈ ప్రక్రియ ముగిసిన తరు వాత తుది ఫలితాలను విడుదలచేస్తారు. ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టులు 587 వుండగా తుది రాతపరీక్షలకు సుమారు 60వేల మంది వరకు హాజరయ్యారు.

## ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం చేయాలి

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రైతుల నుంచి పండిన ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు పోరాటం చేయాలంటూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఈమేరకు ట్వీట్ చేశారు. తడిసిన వడ్లు కొనకుండా రైతన్నలను దగా చేస్తున్న సిఎం కెసిఆర్ సర్కారుపై మరొక్కసారి గళాన్ని వినిపించిన పార్టీ శ్రేణులందరికి పేరుపేరునా దన్యవాదాలు తెలిపారు. మిల్లర్లు, వ్యాపారుల మోసాలతో నష్టపోతున్న రైతన్నలను ఆదుకోకుండా మొద్దు నిద్రపోతున్న కెసిఆర్‌ను నిద్రలేపి, ప్రతి గింజ కొనేవరకు పోరాటం చేయాలన్నారు.

# టిడిపికి పూర్వవైభవం తీసుకురావాలి

### పొలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్



బుధవారం నర్సాపూర్‌లో జరిగిన తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు లో మాట్లాడుతున్నటిడిపి పొలిటీ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, పక్కన నర్సాపూర్ ఇంచార్జీ వెంకటరమణారావు తదితరులు

**నర్సాపూర్, మే 10.ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకురావాలని టిడిపి పొలిటీ భ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, టిడిపి రాష్ట్ర నాయకులు కాసాని వీరేశ్‌లు అన్నారు. బుధవారం నర్సా పూర్ పట్టణంలోని సాయికృష్ణా గార్డెన్‌లో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన రావుల చంద్రశేఖర్‌రెడ్డి, కాసాని వీరేశ్ లు మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వర్గీయ ఎన్టీరామారావు అన్నారు. ఇంటింటికి తెలుగు దేశం కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్టీఆర్ హాయాంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్టీఆర్ మొట్టమొదటగా వృద్ధాప్య ఫించన్లు, మహిళలకు ఆస్తిలో సగభాగం, 2 రూపాయిలకు కిలో బియ్యం, మహిళా యూనివర్సిటి, వైద్య ఆరోగ్య యూనివర్సిటి, ఏర్పాటు చేసి ప్రజలకు మంచి పరిపాలన అందించారని అన్నారు. ఢిల్లీలో తెలుగు ప్రజలను మదరాసి అనే వారని ఎన్టీఆర్ వచ్చిన అనంతరం తెలుగు ప్రజల ఖ్యాతిని ఇనుమడింప జేసి తెలుగు ప్రజలకు ఢిల్లీలో మంచి గుర్తింపు తెచ్చారని అన్నారు. అంతేగాక పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మండలాల ఏర్పాటు, ప్రజల వద్దకు పాలన వంటి ఎన్నో అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టాడన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అధ్వర్యంలో హైద్రాబాద్ నగరం ఐటి రంగంలో ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు.

ఆనాటి అభివృద్ధి పనులే నేడు కనిపి స్తున్నాయని అన్నారు. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తీసుకువచ్చి తెలంగాణాలోని 119అసెం బ్లీ నియోజక వర్గాల్లో 17 పార్లమెంట్ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నర్సాపూర్‌లో జరిగిన మినీ మహానాడులో 8 తీర్మానాలను చేశామని అట్టి తీర్మానాలను ఈనెల 27,28 తేదీల్లో రాజమండ్రిలో జరిగే తెలుగుదేశం పార్టీ మహానాడులో అందరి ఆమోదంతో తీర్మానిస్తామని వారు వెల్లడించారు. ఈకార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు చరితరెడ్డి టిడిపి అధికార ప్రతినిధి జోత్స్న, మాజీ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకె గంగాధర్‌రావు, మెదక్ పార్లమెంట్‌రీ అధ్యక్షులు ఇల్లందుల రమేశ్, నియోజకవర్గ కన్వీనర్ హన్మంతు వెంకట రమణారావు, మెదక్ పార్ల మెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొల్చారం ఏ. మల్లేషంగౌడ్, కాసాని సాయన్న, భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.





# రైతు బంధుకు నేటితో ఐదేళ్లు

### ఇప్పటి వరకూ రూ.65 వేల కోట్లు జమ

**హైదరాబాద్, మే 10, ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో ఒక వినూత్నమైన విప్లవాత్మకమైన పథకం రైతుబంధు' తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టి నేటికి 5 సంవత్సరాలు పూర్తయింది. ఈ పథకం ప్రవేశపెట్టి బుధవారంతో ఐదేళ్లు పూర్తి కావడం విశేషం. తెలంగాణ సాధన కోసం కొట్లాడినప్పుడు తెలంగాణ నీటివసతులు, వ్యవసాయరంగం గురించిన బాధలు తెలిసిన నాటి తెలంగాణ ఉద్యమ నేత, రాష్ట్ర సాధకులు, నేటి ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాముఖ్యతను ఇచ్చి రైతుల ఆత్మహత్యలులేని రాష్ట్రంగా చేయాలని నీటివసతిని ప్రతి ఎకరానికి ఇవ్వాలని, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వాలని కలలు కని వాటిని సాకారం చేశారు. అందుకే 2014లో తెలంగాణ రాగానే మొదటగా చెరువులు బాగు చేసుకొని, పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, కొత్త ప్రాజెక్టులు త్వరితగతిన నిర్మించి వారికి పెట్టుబడి సాయం అందిస్తే వ్యవసాయాన్ని పండుగ చేయవచ్చనే ఉద్దేశంతో రైతుబంధు పథకం ద్వారా పంట పెట్టుబడిని 2018లో మొదలు పెట్టారు. ఎకరానికి సంవత్సరానికి రూ.10వేలు చొప్పున ఇప్పటి వరకు 70 లక్షల మంది రైతులకు 10 విడతలో 65 వేల 500 కోట్ల రూపాయలను అందించారు. రైతుల బ్యాంకు ఖాతాల్లో పెట్టుబడి సాయం కింద జమ చేశారు. రైతులు ఒక్కో సీజనులోను లబ్దిపొందుతున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోనే మొదలు పెట్టిన ఈ పథకాన్ని ప్రపంచంలోనే అత్యంత ప్రభావితం చేసే పథకాలలో ఇదొక్కటని యుఎన్ఓ కీర్తించడం. భారత వ్యవసాయ రంగానికి పితామహుడైనే స్వామినాథన్ మెచ్చుకోవడం, ప్రముఖ వ్యవసాయ ఆర్థికవేత్త అశోక్ గులాటి లాంటి వాళ్ల బాగుందని చెప్పడం జరిగింది. అందుకే తెలంగాణ వ్యవసాయ రంగం భారత దేశానికితలమానికంగా తయారయ్యింది. ఆత్మహత్యలులేని రాష్ట్రంగా మారింది. పంటవిస్తీర్ణంలో 2014-15లో131.34 లక్షల నుంచి 2022-23లో 209 లక్షల ఎకరాలకు పెరగడం, వరి సాగుబడిలో 2014-15లో 15వ స్థానం నుంచి నేడు 2వ స్థానానికి చేరింది. పత్తి దేశంలోనే 2వస్థానంలో, మిర్చి ప్రథమ స్థానంలో ఉంది. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా 7000పైగా వరి ధాన్యం సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేసి మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే. రైతుబంధు పథకం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత కేంద్ర ప్రభుత్వం, వివిధ రాష్ట్రాలు పేరు మార్చి కొద్ది మేరకు అమలు చేశారు అంటే అది మనకు గర్వకారణం, ఇంతటి అద్భుతమైన పథకాన్ని రాష్ట్రరైతాంగానికి అందించిన సిఎం కెసిఆర్‌గారికి యావత్ తెలంగాణ రైతాంగం కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలంగాణ రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు.

## వడదెబ్బకు వృద్ధ రైతు మృతి

**పాపన్నపేట, మే 10, ప్రభాతవార్త:** వడదెబ్బతో ఓ వృద్ధ రైతు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన బెస్త భూపతి కాశయ్య (60) మత్స్యకార వృత్తితో పాటు వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుంటాడ న్నారు. వరి పంట కోతకు రావడంత గత రెండు రోజులుగా వరిని కోసే యంత్రం కొరకు మందు టెండను లెక్కచేయకుండా వ్యవసాయ క్షేత్రం వద్ద పడిగాపులుకాస్తూ ఉండటంతో బుధవారం ఒడ్డుపై నుంచి నడుస్తూ పంట పొలంలో పడి అక్కడికి అక్కడే మృతి చెందాడన్నారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకుని కాశయ్యను కుటుంబ సభ్యులు పరిశీలించగా మృతి చెందినట్లు గుర్తించి లబోదిమో మంటూ రోధించారు. మృతుడికి భార్య గంగవ్వ, కుమారుడు హన్మంతులు ఉన్నారు.



కాశయ్య (ఫైల్ )

## వచ్చే ఎన్నికలలో డిపాజిట్లు రావు

### అధికారం కాంగ్రెస్‌దే: టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీ తెలంగాణ యువతకు భరోసా ఇచ్చేం దుకు వచ్చారని, దీనిపై బిఆర్ఎస్ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారంటూ టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ మండిపడ్డారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రి కెటిఆర్ కుటుంబపాలన గురించి మాట్లాడుతున్నారని, తెలంగాణలో ఏ పాలన జరుగుతుందో చూసుకోవాలన్నారు. నా జీవితం తెలంగాణాకే అంకితం అని చెప్పిన కెసిఆర్ కుటుంబం నుంచి ఎవరూరారు అని చెప్పి ఇప్పుడు మంత్రులుగా చెలామణి అవుతున్నారన్నారు. తెలంగాణలో మొదటి ముఖ్యమంత్రి దళితుడు అన్న హామిని తుంగలోతొక్కారన్నారు. ఒకశాతం కూడాలేని మీ సామాజికవర్గానికి అంత మంది మంత్రులు ఎలా అయ్యారన్నారు. మీ పాలన లో సామాజిక న్యాయం ఎక్కడ ఉందని ప్రశ్నించారు. త్యాగాల కటుంబం గురించి మాట్లాడం సరికాదన్నారు. మీ కుటుంబం నుంచి తెలంగాణ కోసం త్యాగాలు చేశారా అంటూ ప్రశ్నించారు. మీరు బలిదానాలపై చేసిన వారి శవాలమీద నుంచి పాలన చేస్తున్నారన్నారు. రాజీవ్‌గాంధీ తీవ్రవాదాన్ని తరిమికొట్టే నేపథ్యంలో బలయ్యారన్నారు. మరోవైపు ప్రియాంక గాంధీ గురించి ఇష్టంవచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. దేశంలో ధనవంతుల కుటుంబంలో కెసిఆర్ కుటుంబం మాత్రమే ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో మీకు డిపాజిట్లు కూడా రావన్నారు. ప్రియాంకగాంధీ రాకతో ప్రజలలో కొత్త ఉత్సాహంవచ్చిందన్నారు. మేము ఇచ్చిన యూత్ డిక్లరేషన్‌తో మంచి స్పందన వచ్చిందన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలో వస్తుందన్నారు.

## ఉత్తమ్‌తో సమావేశమైన ఆస్ట్రేలియా అంబాసిడర్

**హైదరాబాద్, మే 10 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో ఆస్ట్రేలియా అంబాసిడర్ బృందం సమావేశం అయింది. బుధవారం గాంధీ భవన్‌లో ఈ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గాంధీభవన్ నిర్మాణం అప్పటిలా శిలా ఫలకాలను పరిశీలించి, రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఈ సమావేశంలో ఆస్ట్రేలియా హై కమిషనర్ బేరి ఓ ఫెరల్, కౌన్సిల్ జనరల్ సారా కిర్లే, జాక్ టేలర్‌లతో పాటు టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్‌లు ఉన్నారు.

## జూనియర్ పంచాయితీ సెక్రటరీలను క్రమబద్ధీకరించండి

### సిఎం కెసిఆర్‌కు లేఖ రాసిన నల్గొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గత 13 రోజులు నుంచి పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నారని, వారి డిమాండ్‌లను పరిగణలోకి తీసుకుని క్రమబద్ధీకరణ చేయాలని ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖ రాసారు. పంచాయతీ కారన్యదర్శుల సమ్మె కారణంగా గ్రామాల్లో అభివృద్ధి అడుగంటి పోయిందన్నారు. 2018 నూతన పంచాయతీరాజ్ చట్టం మేరకు గ్రామాల అభివృద్ధి కోసం మూడేళ్ల ప్రొబేషన్ పిరియడ్‌తో 2019 ఏప్రిల్ 12న 9355 మంది పంచాయతీ కార్యదర్శులుగా నియమించి పలురకాల షరతులతో ఉద్యోగాల్లో తీసుకున్నారన్నారు. ప్రొబేషన్ కాలం ముగిసినప్పటికీ వారిని క్రమబద్ధీకరణ చేయకపోవడం దారుణం అన్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి ఇచ్చిన హామిని నిలబెట్టుకోవాలన్నారు.

## సలహాదారుల నియామకాలు రాష్ట్రానికి ప్రయోజమేనా?

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్ మే 10 ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం రిటైర్డ్ అయిన వారిని సలహాదారులుగా నియమించుకోవడం ఆనవాయితీగా మారిందని, అయితే ఈ నియామకాలవల్లన రాష్ట్రానికి ప్రయోజనం కలిగిస్తున్నాయా? లేదంటే పాలంలో మెరుగులు దిద్దడానికి ఏమైన ఉపయోగపడుతున్నాయా? అని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ ప్రశ్నించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రిటైర్డ్ అయిన అధికారులు కేవలంపొలిటికల్ నామినేషన్‌గానే మిగిలిపోయా రన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఖజానా దివాళా తీసింది.

తెలంగాణ ఇంటర్-2023 ఫలితాల్లో

## నారాయణ విజయవిహారం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** తెలంగాణ రాష్ట్ర ఇంటర్-2023 ఫలితాల్లో నారాయణ విద్యార్థులు సత్తా చాటారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు రాష్ట్ర స్థాయి అత్యుత్తమ మార్కులు 468 మార్కులు 7గురు విద్యార్థులు సాధించగా, అందులో ముగ్గురు నారాయణ విద్యార్థులే కావటం గమనార్హం. అలాగే 467 మార్కులు 96 మంది, 466 మార్కులు 269 మంది, 465 మార్కులు 439 మంది విద్యార్థులు సాధించారు. జూనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో 440 మార్కులకు గాను 437 అత్యుత్తమ మార్కులతో పాటు 436 మార్కులు 10 మంది, 435 మార్కులు 13 మంది కైవసం చేసుకున్నారు. అలాగే సీనియర్ ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 993 మార్కులతో ఇద్దరు విద్యార్థులు టాప్ మార్కు సాధించగా, 992 మార్కులు సాధించిన వారు 9 మంది,991 మార్కులు సాధించిన వారు 17 మంది,సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో1000 మార్కులకుగాను 991 మార్కులు ఒకరు సాధించగా, 990 మార్కులు ఆపైన సాధించిన వారు ఇద్దరు 989 మార్కులు ఆపైన సాధించిన వారు ఆరుగురు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరంభం నుంచి ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ను పటిష్టమైన మైక్రోషెడ్యూల్స్‌గా రూపొందించి కాన్సెప్ట్యువల్ ఒరియంటేషన్‌లో విద్యాబోధన చేయటం వల్లనే తమ విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలను సాధించగలిగామని తెలిపారు. తద్వారా తెలంగాణలోని నారాయణ విద్యా సంస్థల్లో జూనియర్,సీనియర్ ఇంటర్‌లలో అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించటం జరిగిందని చెప్పారు. సబ్జెక్టుల వారీగా విశ్లేషణాత్మక ధోరణిలో విద్యార్థుల మేధో సంపత్తిని పెంపొందించే విధంగా పాఠ్యాంశ బోధన చేయటం అనేది నారాయణ ప్రత్యేకంగా చెప్పారు. 44 సంవత్సరాల ఈ మహాప్రస్థానానికి కొనసాగింపుగా,నేటి ఈ ఇంటర్‌లో సాధించిన అత్యద్భుత మార్కులే రేపటి జెఈఈ మెయిన్,అడ్వాన్స్‌డ్,నీట్ ఫలితాలకు ఆరంభమని, ఆ ప్రవేశ పరీక్షలన్నింటిలోనూ తమ విద్యార్థులే అత్యద్భుత ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించిన తమ విద్యార్థులకు,తల్లిదండ్రులకు,అధ్యాపక బృందానికి నారాయణ విద్యా సంస్థల తరఫున అభినందనలు తెలియజేశారు.

## గొర్రెలు, మేకల దొంగల ముఠా అరెస్టు

### 48 గొర్రెలు, రూ.2.50లక్షల నగదు స్వాధీనం

**ఇబ్రహీంపట్నం, మే 9, ప్రభాతవార్త:** తాగుడుకు బానిసై ఈజీ మని కోసం గొర్రెలు,మేకలు దొంగతనానికి పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు.ఈ ఘటన ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.ఈ సందర్భంగా సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ రవికుమార్ కథనం ప్రకారం.. వండర్‌లా సమీపంలో టాటాఇండికా కారులో అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను ప్రశ్నించగా పొంతన లేని సమాధానం చెప్పారు.వారిని విచారించగా వరుస దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు.షేక్ ఇక్బాల్(26),షేక్ జాఫర్(26)సయ్యద్ అహ్మద్(33),మహ్మద్ గౌస్(23),షేక్ అమీర్ (20) వీరందరు ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు. మేకలు,గొర్రెలు దోంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను చాకచిక్యంగా పట్టు కొని నగదు,మేకలు,గొర్రెలను రీకవరి చేసినందుకు గాను ఎస్ఐ సురేష్,హెడ్ కానిస్టేబుల్ గిరి,కానిస్టేబుల్ ప్రసాద్,శివచంద్ర,ఉపేందర్‌రెడ్డి,వెంకన్నలకు రివార్డులను అందజేశారు.వారి సేవలను గుర్తించి అభినదించారు.

## ఇదేనా కిసాన్ సర్కార్ అంటే?

### నేడు రాష్ట్రవ్యాప్తంగా ఐకెపి కేంద్రాల వద్ద వైఎస్సార్‌టిపి ధర్నాలు

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో తడిసిన వడ్లు కొనాలని, కోతులు పెట్టవద్దని రైతులు కాళ్ల వేళ్లా పడుతున్నారని, అయినా నీ గుండె కరగడం లేదా? కెసిఆర్ దొరా అంటూ వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఇదేనా కిసాన్ సర్కార్ అంటూ ప్రశ్నించారు. ఎండనకా, వాననక, రైతులు కొనుగోలు సెంటర్‌లలో పడిగాపులు కాస్తున్నాన్నారు. గడీల్లో దర్జాగా బతకడమా? పెద్ద రైతును అని చెప్పుకునే స్వయం ప్రకటిత మేధావికి అన్నారు. రైతుల బాధలు నెత్తికెక్కడం లేదా అంటూ ప్రశ్నించారు. ఇంతైనా చలించని నికృష్టపాలనకు నిరసనగా ప్రతి గింజా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ఐకెపి కేంద్రాల వద్ద ధర్నాలు చేస్తుందన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 29

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి.మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 29 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,940పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 4640 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,41,312మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,617 మంది కోలుకోగా (99.49శాతం) మంగళవారం 44 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 212కు చేరింది. మంగళవారం జిహెచ్ఎంసి పరిధిలో 20 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# నా కూతురు భూములను ఎక్కడా కబ్జా చేయలేదు

### ● కావాలనే బదనాం చేస్తున్నారు: ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** తన కుమార్తె భూములను ఎక్కడా కూడా కబ్జా చేయలేదని, తనపేరిటనే ఉందని, కేవలం అగ్రిమెంట్ మార్చుకున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే తీవ్ర బావోద్వేగానికి గురయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చేర్యాల భూమి విషయంలో కావాలనే తనను బదనాం చేస్తున్నారన్నారు. హైదరాబాద్ ఉప్పల్ పీఎస్‌లో కూతురు తనపై ఫిర్యాదు చేసిన మాట వాస్తవమేనని, హబ్సిగూడలోని స్వాగత్ గ్రాండ్ భవనం తన కూతురుపేరిటనే ఉందని, కిన్నెర గ్రాండ్ అని పేరు మారడంతో లీజు అగ్రిమెంట్ మాత్రమే మార్చుకోవడం జరిగిందన్నారు. ఎన్నికలు దగ్గరపడుతుండడంతో రాజకీయ ప్రత్యర్థులు తన కుమార్తెను అడ్డంపెట్టుకుని ఈ విధంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. చేర్యాలలో 1402 సర్వే నంబర్ పరిధిలో తన కుమార్తె పేరిట 12వందల గజాల స్థలం ఉందని దీనిపై కొంతమంది రాజకీయంచేసి కోర్టు, లోక్ అదాలత్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ప్రభుత్వం, ఇరిగేషన్ శాఖ సైతం ఇక్కడ ఎటువంటి కబ్జాలేదని అధికారిక ప్రకటన చేసిన సంగతి అందరికి తెలిసిందేనన్నారు. గతంలో ఎన్నికల సమయంలో కూడా తనపై అనేక కుట్రలు జరిగాయని, అయినా సీఎం కేసీఆర్ టికెట్ ఇచ్చి ఆశీర్వదించగా ప్రజలు భారీ మెజార్టీతో అక్కున చేర్చు కున్నారన్నారు. కుటుంబంలోని జరిగే విషయాలను ఇలా చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానన్నారు.



### తండ్రి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై కేసుపెట్టిన కుమార్తె

**హైదరాబాద్ (తార్నాక), మే 9, ప్రభాతవార్త:** వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిన బీఆర్ఎస్ పార్టీ జనగావ నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై ఆయన కూతురు తుల్జా భవానిరెడ్డి ఉప్పల్ పోలీస్ స్టేషన్‌లో ఫోర్జరీ కేసు పెట్టారు. తన స్థలాన్ని తండ్రి కాజేశారని ఫిర్యాదు చేశారు. హబ్సిగూడలోని 159 గజాల కమర్షియల్ బిల్డింగ్ విషయంలో ఆమె ఫిర్యాదు చేశారు. నాచారం హబ్సిగూడ కినారా గ్రాండ్ హోటల్‌కు తన తండ్రి ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అక్రమంగా అగ్రిమెంట్ చేసి తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని ఫిర్యాదు చేశారు. దీంతో ముత్తిరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరిలో ఫిర్యాదు చేసినా ఉప్పల్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆమె ఆరోపించారు.

## ముంబయి ఇండియన్స్ బ్యాటింగ్‌కు ఆర్సీబి గడబిడ

### ఆరు వికెట్ల తేడాతో ఆర్సీబి ఓటమి

**ముంబయి, మే 9:** ఐపిఎల్ 2023సీజన్‌లో 54వ మ్యాచ్ ఫ్యాన్స్‌కు ఆసక్తికరంగా మారింది. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్ జట్లమధ్య వాంఖడేలో జరిగిన మ్యాచ్‌లో ముంబయి ఆరువికెట్ల తేడాతో 20 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. ఆర్సీబీ బౌలర్ల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనిపించడంతో ముంబయి ఇండియన్స్ ఛాన్స్‌తీసుకుని నెగ్గింది. తొలుత బ్యాటింగ్‌చేపట్టిన ఆర్సీబీ ఆరువికెట్ల నష్టానికి 199 పరుగులుచేసి ముంబయికి 200 పరుగుల లక్ష్యం విధించింది. కట్టుదిట్టంగా ఆడి పరుగులు బ్రేక్‌చేసిన ముంబయి ఇండియన్స్ 21 బాల్స్ ఉండగానే నాలుగు వికెట్ల నష్టానికి 200 పరుగులుచేసి విక్టరీ నమోదుచేసింది. తొలుత బ్యాటింగ్ 199కే పరిమితం అయిన ఆర్సీబీ ముంబయి ఇన్నింగ్స్‌లో తమ బౌలింగ్ పేలవంగా చేసారు. భారీ టార్గెట్‌ను ప్రత్యర్థి ముందుంచినా బౌలర్ల పేలవ ప్రదర్శన ఆర్సీబీకి ఓటమి ఖాయంచేసింది. సూర్యకుమార్ యాదవ్ 35 బంతుల్లో 83 పరుగులుచేసి రాణించాడు. ఆరుసిక్స్‌లు, ఏడుఫోర్లు తనఖాతాలో వేసుకున్నాడు. నెహాల్ వధేరా 33 బంతుల్లో 52పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. నాలుగుఫోర్లు రెండు సిక్స్‌లతో కలిపి అర్ధసెంచరీతో మెరిసాడు. సిక్సర్‌తో వధేరా మ్యాచ్‌ను ముగించి విక్టరీనమోదుచేసాడు. భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ముంబయి ఇండియన్స్‌కు ఇషాన్‌కిషన్ 21 బంతుల్లో 4 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 42 పరుగులుచేసి బోణీచేసాడు. మరో ఎండ్‌లో ఉన్న రోహిత్‌వర్మ ఏడు పరుగేచేసి మరోసారి నిరాశపరిచాడు. ఇషాన్‌కిషన్‌క్రీజులో ఉన్నంతవరకూ రోహిత్ ప్రేక్షకపాత్రపోషించాడు. అయితే బౌలింగ్‌కు వచ్చిన హసరంగ ఒకేఓవర్‌లో ఇద్దరినీ ఔట్‌చేసి ఆర్సీబీకి బ్రేక్‌ఇచ్చాడు. అయితేక్రీజులోనికి వచ్చిన వధేరా సూర్యకుమార్‌యాదవ్ ఆర్సీబీ ఆశలపై నీళ్లుచల్లారు. వీరిద్దరూ వాంఖడేలో సిక్సర్ల వర్షంకురిపించారు. మూడో వికెట్‌కు ఏకంగా 140 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. అనంతరం సూర్యకుమార్‌యాదవ్ ఔట్ అయ్యాడు.



అయితే సిక్సర్‌బాదిన వధేరా తన అర్ధసెంచరీతోపాటు మ్యాచ్‌నుసైతం ముగించేసాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆర్సీబీ 20 ఓవర్లలో ఆరువికెట్లనష్టానికి 199 పరుగులుచేసింది. గ్లెన్‌మ్యాక్స్‌వెల్ 33 బంతుల్లోఎనిమిదిఫోర్లు, నాలుగు సిక్స్‌లతో 68 పరుగులుచేసాడు. ఫాఫ్‌డుప్లెసిస్ 41 బంతుల్లో 65 పరుగులుచేసాడు. ఐదుఫోర్లు మూడు సిక్స్‌లుకూడాసాధించాడు. చివరిలో దినేశ్‌కార్తీక్ 18 బంతుల్లో 30 పరుగులుచేసాడు. నాలుగుఫోర్లు ఒకసిక్స్‌తో ధాటిగా ఆడాడు. జేసన్ బెహ్రాండార్ఫ్ 3 వికెట్లుతీసాడు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ ఆరంభంలోనే వికెట్లను నష్టపోయింది. ఫామ్‌లో ఉన్న విరాట్‌కోహ్లీ ఒకటి, అనూజ్‌రావత్ ఆరు పరుగులతో వెంటవెంటనే ఔట్ అయ్యారు. దాంతో ఆర్సీబీ 16 పరుగులకే రెండు వికెట్లను కోల్పోయి కష్టాల్లోపడింది. ఈ దశలోక్రీజులోకి వచ్చిన మాక్స్‌వెల్ మెరుపులు మెరిపించాడు. మరో ఎండ్‌లో ఉన్న డుప్లెసిస్‌తోకలిసి ఆర్సీబీ స్కోరు పరుగులు పెట్టించాడు. ఇద్దరూ మూడో వికెట్‌కు 120 పరుగులు సోడించారు. సెంచరీచేసేలా కనిపించిన మ్యాక్స్‌వెల్ భారీ షాట్‌కువెళ్లి ఔట్ అయ్యాడు. కాసేపటికే డుప్లెసిస్‌కూడా ఔట్ అయ్యాడు. చివరిలో కార్తీక్‌ధాటిగా ఆడటంతో ఆర్సీబీ 199 మార్కుచేరింది.

## కన్నడ ఎన్నికలపై తెలుగు రాష్ట్రాల్లో జోరుగా బెట్టింగ్

### బిజెపి, కాంగ్రెస్ గెలుపుపై బెట్టింగ్ జోరు, చేతులు మారుతున్న రూ.కోట్లు

### కర్ణాటక ఎన్నికల ఫలితాల తీరు తెలంగాణలో మరింత ప్రభావం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** కర్ణాటక ఎన్నికలు దేశ వ్యాప్తంగా ఆసక్తిని రేపుతున్నాయి. బుధవారం పోలింగ్ జరగనుండగా, 13వ తేదీన ఫలితాలు వెల్లడి కానున్నాయి. మరోపక్క,కర్ణాటక ఎన్నికల ఫలితాలపై తెలుగు రాష్ట్రాల్లో జోరుగా బెట్టింగ్ జరుగుతోంది. కాంగ్రెస్,బిజెపి గెలుపుపై హైదరాబాద్,కొంపల్లి,కూకట్‌పల్లి,గచ్చిబౌలి,భీమవరం తదితర ప్రాంతాల్లో జోరుగా బెట్టింగ్ కొనసాగుతోంది. కొట్లాది రూపాయలు చేతులు మారుతున్నట్లు మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 114 నుంచి 116 సీట్లు, బిజెపికి 80 నుంచి 82 సీట్లు వస్తాయని బెట్టింగ్‌లు కాస్తున్నారు. మొదట కాంగ్రెస్, ఆ తర్వాత బిజెపి,ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి రావొచ్చునని బెట్టింగ్‌లు కడుతున్నారు. జెడీఎస్‌కు 21 సీట్ల నుంచి 23 సీట్ల వరకు వస్తాయని మొదటి నుంచి బెట్టింగ్ కడుతున్నారు. బుధవారం పోలింగ్ సరళిని బట్టి కూడా బెట్టింగ్ మారవచ్చునని తెలుస్తోంది. ఇదిలా ఉండగా, కర్ణాటక ఎన్నికల ఫలితాల ప్రభావం తెలుగు రాష్ట్రాలపై తప్పకుండా ఉండనుంది. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంపై ఉండనుంది. ఈ ఏడాదిలో చివరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ మరింత ఊపును అందుకోనుంది. ఇటీవలే ప్రియాంకగాంధీ సరూర్‌నగర్ స్టేడియంలో హైదరాబాద్ డిక్లరేషన్ కూడా ప్రకటించి వెళ్లారు.
బిజెపి కర్ణాటకలో ఫలితాలు ఎలా ఉన్నా తెలంగాణను వదిలే ప్రసక్తే లేదన్నట్లుగా వ్యూహ రచన చేసుకుంటోంది. కర్ణాటకలో ఒకసారి ఒక రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తే రెండోసారి అదే పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం లేదు. ప్రస్తుతం అక్కడ బిజెపి అధికారంలో ఉండగా, ఎన్నికలు జరుగుతున్నాయి. ప్రధాని నరేంద్రమోడీ కర్ణాటకలో మకాం వేసి ఎన్నికల ప్రచారం చేశారు. కర్ణాటకలో స్థానిక బిజెపి నేతల పనితీరును చూడకుండా తన ముఖం చేసి బిజెపికి ఓటు వేయాలన్న విధంగా ప్రచారం చేశారు. మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామి నేతృత్వంలోని జనతాదళ్ ఎస్ పార్టీకి బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మద్దతు ఇస్తామని చెప్పినప్పటికీ కర్ణాటకకు వెళ్లి ప్రచారం చేయలేదు.

## ఒడిశా సిఎం నవీన్‌పట్నాయక్‌తో నితీశ్ భేటీ

**భువనేశ్వర్, మే 9:** బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మంగళవారం ఒడిషా ముఖ్యమంత్రి, బిజూ జనతాదళ్ అధినేత నవీన్‌పట్నాయక్‌తో భేటీ కావడం ఊహాగానాలకు తావిస్తోంది. 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి వ్యతిరేకంగా ఏర్పాటు చేసే కూటమిలోకి పట్నాయక్‌ను ఆహ్వానించేందుకే నితీశ్ వెళ్లినట్లుగా భావిస్తున్నారు. అయితే,వీరిద్దరి భేటీ అనంతరం నవీన్‌పట్నాయక్ మీడియాతో మాట్లాడ్తూ అలాంటిదేమీ లేదన్నారు. తమ మధ్య ఉన్న వ్యక్తిగత సంబంధాల గురించే ముచ్చటించామని నవీన్‌పట్నాయక్ అన్నారు. చాలాయేళ్లుగా తామిద్దరం మంచి మిత్రులమని ఆయన గుర్తు చేశారు. తమ మధ్య సంభాషణల్లో రాజకీయ పొత్తుల గురిం చిన ప్రస్తావన రాలేదన్నారు. నవీన్‌పట్నాయక్ మొదటినుంచీ కాంగ్రెస్, బిజెపికి సమదూరం పాటిస్తున్నారు. కేంద్రంలో ఎవరి ప్రభుత్వం ఉన్నా వారితో మైత్రీ సంబంధాలు కొనసాగించడం ఆనవాయితీగా చేస్తున్నారు. అయితే,నితీశ్‌తో ఉన్న సన్నిహిత సంబంధాల వల్లే ఆయనతో చర్చించేందుకు నవీన్‌పట్నాయక్ ఆసక్తి చూపినట్లు భావిస్తున్నారు.

## త్వరలోనే రోబోటిక్స్ వినియోగంలో ఐదో స్థానానికి చేరుకోవాలి

### స్టేట్ రోబోటిక్ ఫ్రేమ్ వర్క్‌ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** నూతన టెక్నాలజీలు అన్నింటిని అలవాటు చేసుకునే ప్రభుత్వంగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో రోబోటిక్స్ ఎకో సిస్టంను మెరుగుపరిచే లక్ష్యంతో మంగళవారం సాయంత్రం తెలంగాణ స్టేట్ రోబోటిక్ ఫ్రేమ్ వర్క్‌ను కెటిఆర్ టీ-హబ్‌లో ప్రారంభించారు. ప్రస్తుతం సమాజంలో జరిగే చాలా సమస్యలను పరిష్కరించేందుకు రోబోటిక్స్ ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధిలో ఐటీ వినియోగం పెంచాలని, టెక్నాలజీని వాడాలని సూచించారు. రోబోటిక్స్ సాంకేతిత వేగంగా పెరుగుతోందని తెలిపారు. గత మూడు దశాబ్దాల్లో మూడు రెట్లు వాటి వినియోగం పెరిగిందని అన్నారు. ప్రపంచంలోనే భారతదేశం రోబోటిక్స్ వినియోగంలో పదో స్థానంలో ఉందని గుర్తు చేశారు. త్వరలోనే ఐదో స్థానానికి చేరుకోవాలని సూచించారు.

### ఎమ్మెల్సీగా ప్రమాణస్వీకారం చేసిన మీర్జా రహమత్‌బేగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 9:** నూతనంగా హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఏకగ్రీవంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన మిర్జా రహమత్ బేగ్ మంగళవారంనాడు ప్రమాణ స్వీకారం చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తన ఛాంబర్‌లో ఆయన చేత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ వ్యవహారాల మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు, నాంపల్లి ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మిరాజ్, కార్వాన్ ఎమ్మెల్యే మొయినుద్దీన్, అసెంబ్లీ సెక్రటరీ డాక్టర్ వేదాంతం నరసింహాచార్యులు, టిఆరెసెల్పీ రమేశ్‌రెడ్డి, ఎంఐఎంఎల్పీ సెక్రటరీ షఫీ, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు. రహమత్ బేగ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



కళా సుబ్బారావు స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక సాహితీవేత్త నోరి సుబ్రహ్మణ్యశాస్త్రికి అందించిన దృశ్యం

## కళాకారులకు ఆత్మీయులు కళా సుబ్బారావు

### ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మే 9, ప్రభాతవార్త:** రెండున్నర దశాబ్దాల క్రితం కళాసుబ్బారావు శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఎందరో కళాకారులకు వేదిక ఇచ్చి ప్రోత్సహించి వారికి ఆత్మీయులుగా నేటికి గుర్తు చేసుకుంటున్నారని తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి కొనియాడారు. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి అధ్యక్షతన గానసభ నిర్వహణలో మూడు రోజుల పాటు జరిగే గానసభ వ్యవస్థాపకులు కళాసుబ్బారావు జయంతి సమావేశం ఆరంభమైంది. ముఖ్యఅతిథిగా మధుసూదనాచారి హాజరై సుబ్బారావు స్మారక సాహితీ పురస్కారాన్ని ప్రముఖ ఆధ్యాత్మిక సాహితీవేత్త నోటి సుబ్రహ్మణ్యశాస్త్రికి బహుకరించి ప్రసంగించారు. గానసభను జంటనగరాలలో కళావేదికగా రూపొందించి ప్రతిష్టను పెంచిన సుబ్బారావు సేవలు చిరస్మరణీయంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి ముందు రత్నమాల శిష్యబృందం ఆధ్వర్యంలో కర్ణాటక సంగీత కార్యక్రమం జరిగింది.

# హైదరాబాద్‌లో మళ్లీ ఉగ్రవాదుల కదలికలు

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరోసారి ఉగ్ర కదలికలు వెలుగు చూడడం సంచలనం రేపింది. కొంత కాలంగా ఉగ్రవాద కదలికలు పెద్దగా లేని భాగ్య నగరంలో హిజ్బ్ ఉత్ తహరీర్ (హెచ్‌యుటి) అనే ఉగ్రవాద సంస్థ బలపడేందుకు పన్నిన కుట్రను కేంద్ర నిఘా వర్గాలు పసిగట్టడంతో ఐదుగురు ఉగ్రవాదులు దొ రికిపోయారు. ఒకవేళ కేంద్ర నిఘా వర్గాలకు దీనిపై సమాచారం అందడం ఆలస్యం అయివుంటే పరిస్థితి ఏమిటనే దానికి పోలీసులే సమాధానం చెప్పాలి. 2021 ఫిబ్ర వరిలో బిహార్‌లోని దర్భంగా రైల్వే స్టేషన్‌లో ఉగ్రవాదులు జరిపిన బాంబుదాడిలో పాల్గొన్న నిందితుల్లో ఇద్దరు హైదరాబాద్‌లో వుండగా ఎన్ఐఎ అధికారులు పట్టుకోవ డం అప్పట్లో సంచలనం రేపింది. అంతకు ముందు రెండుసార్లు ఐసిస్ ఉగ్రవాదులను ఎన్ఐఎ అధికారులు హైదరాబాద్‌లో పట్టుకున్నారు. తాజాగా హెచ్‌యుటి అనే ఉగ్రవాద సంస్థకు చెందిన ఐదుగురు టెర్రరిస్టులు హైదరాబాద్‌లో దొరికిపోవడం మరింత సంచలనం రేపింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక మావోయిస్టులను కట్టడి చే సేందుకు వున్న ఎస్ఐబిని, ఉగ్రవాదులను నిర్మూలించేందుకు వున్న కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ (సిఐ సెల్)ను బలోపేతం చేయడం తెలిసిందే. అయితే మావోయిస్టులను కట్టడి చేయడంలో విజయం సాధించిన పోలీసులు ఉగ్రవాదుల విషయంలో ఆశించినంతగా ఫలితాలు అందుకోవడం లేదనే విమర్శలు వున్నాయి. హైదరాబాద్‌లో తల దాచు కుంటున్న ఉగ్రవాదుల గురించి ఇతర రాష్ట్రాల పోలీసులు లేదా ఎన్ఐఎ అధికారులు వచ్చి అరెస్టు చేసే వరకు ఇక్కడి పోలీసులకు సమాచారం లేక పోవడం పెద్ద వెలితిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు.

హైదరాబాద్‌ను ఉగ్రవాదులు మరోసారి టార్గెట్ చేశారు. వాస్తవానికి ఉగ్రవాదుల హిట్‌లిస్టులో హైదరాబాద్ చాలాకాలం క్రితమే చేరిందనేది అందరికి తెలిసిందే. మ క్కా మసీదులో బాంబు పేలుడు తరువాత లుంబినీ పార్క్, గోకుల్ చాట్‌లలో సంభవించిన జంట పేలుళ్ల దేశ వ్యాప్తంగా సంచలనం రేపాయి. అంతకు ముందు పలు మార్లు పాకిస్తాన్ కేంద్రంగా పనిచేసే పలు ఉగ్రవాద సంస్థలకు చెందిన అనేక మంది ఉగ్రవాదులను పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో అనేక కుట్రలు వుండడం విశేషం. వీటిలో సికింద్రాబాద్ గణేష్ దేవాలయంతో పాటు మరికొన్ని చోట్ల ఉగ్రవాదులు ముంబాయి తరహాలో వరుస పేలుళ్లకు కుట్ర పన్నడం గమనార్హం. అయితే గడచిన దశాబ్ద కాలంగా హైదరాబాద్‌లో ఉగ్రవాదుల కార్యకలాపాలు పెద్దగా లేకున్నా కొన్ని సందర్భాలలో వెలుగుచూస్తున్న ఉగ్రవాద కుట్రలు ప్రజల్లో భయాందోళనలు రేపుతు న్నాయి. ఇందులో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది ఐసిస్ ఉగ్రవాదులు పలువురు పట్టుబడడం గురించి చెప్పుకోవాలి. ఎన్ఐఎ అధికారులు రెండుసార్లు ఐసిస్‌కు చెందిన ప లువురిని అరెస్టు చేశారు. వీరంతా బిహార్‌తో పాటు పలు ఉత్తరాది రాష్ట్రాల్లో వరుస పేలుళ్లకు కుట్రలు పన్నారు. దీంతో పాటు హైదరాబాద్‌లో యువతను

> **మొన్న ఐఎస్ఐ, నిన్న ఐసిస్, పిఎఫ్ఐ,**
> **నేడు హెచ్‌యుటి టెర్రరిస్టుల కదలికలు**
> **పొరుగు రాష్ట్రాల పోలీసులు లేదా ఎన్ఐఎ అధికారులు అరెస్టు చేస్తే తప్ప ఇక్కడి పోలీసులకు అందని సమాచారం**

ఐసిస్‌లో చే ర్పించేందుకు వ్యూహాలు రచించారు. ఈ క్రమంలో అన్య మతస్తులు కూడా కొందరు ఐసిస్‌లో చేరారు. ఈ కుట్రలను ఎన్ఐఎ అధికారులు ఛేదించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఇక ఇదే సమయంలో హైదరాబాద్‌కు చెందిన పలువురు యువకులు ఐసిస్‌లో చేరి సిరియా అంతర్యుద్ధంలో పాల్గొని మృత్యువాత పడ్డారు. హైదరాబాద్ నుం చి ఐసిస్‌లో చేరిన కొందరి జాడ ఇప్పటి వరకు తెలియరాలేదు. అయితే ఐసిస్ కార్యకలాపాలపై ఎన్ఐఎ కఠినంగా వుండడంతో ఆ సంస్థ కార్యకలాపాలు ప్రస్తుతం పెద్ద గా లేవనే చెప్పాలి. ఐసిస్ ఉగ్రవాదుల కార్యకలాపాలను నియంత్రించడంలో ఎన్ఐఎ అధికారులదే ప్రధాన పాత్రగా చెప్పాలి. దీని తరువాత 2021 ఫిబ్రవరి నెలలో బిహార్‌లోని దర్భంగా రైల్వే స్టేషన్‌లో జరిగిన పేలుడులో పాల్గొన్న నిందితుల్లో ఇద్దరు హైదరాబాద్‌లోని ఆసిఫ్‌నగర్‌లో ఏడాదిపాటు వస్త్రాల వ్యాపారుల ముసుగులో వుండడం సంచలనం రేపింది. వీరి ని అక్కడి పోలీసులు అరెస్టు చేసే వరకు ఇక్కడి పోలీసులకు కనీసం సమాచారం కూడా లేక పోవడం మరో వెలితిగా చెప్పాలి. దర్భంగా పేలుడు రెండేళ్ల క్రితం దేశ వా ్యప్తంగా సంచలనం రేపడం తెలిసిందే. దీని తరువాత నిజామాబాద్‌లో వెలుగు చూసిన పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా (పిఎఫ్ఐ) ఉగ్రవాద కార్యకలాపాలు కూడా రాష్ట్రంలో సంచలనం రేపాయి ఈ సంస్థ కార్యకలాపాల గురించి బిజెపి నాయకులు చెప్పే వరకు పోలీసులకు తెలియక పోవడం పెద్ద వెలితిగా చెప్పాలి. చివరకు బిజెపి నాయకులు దీనిపై ఆందోళనకు దిగి కేంద్ర హోం శాఖకు ఫిర్యాదు చేశాక కానీ ఇక్క డి పోలీసులు ఆ సంస్థ ఉగ్రవాదులపై చర్యలు తీసుకోలేక పోయారు. ఈ సంస్థకు కాశ్మీర్‌తో పాటు పలు రాష్ట్రాలలో వున్న ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయని తేలడంతో దీనిపై విచారణకు ఎన్ఐఎ రంగంలో దిగింది. ఇక తాజా విషయానికి వస్తే హెచ్‌యుటి అనే ఉగ్రవాద సంస్థ హైదరాబాద్‌లో వేళ్లానుకునేందుకు ప్రయత్నాలు చేయసాగింది. ఈ సంస్థ ఐసిస్ తరహాలో ప్ర పంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది.
పొరుగు దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లోనూ ఈ సంస్థ బలంగా వుంది. ఈ క్రమంలోనే భారత్ లో బలపడేందుకు హెచ్‌యుటి ప్రయత్నాలు చేయసాగింది. ఈ సంస్థకు చెందిన కొందరు ఉగ్రవాదులు హైదరాబాద్‌లో వివిధ రంగాల్లో మకాంవేసి అమాయకులను ఉ గ్రవాదం ఉచ్చులో లాగేందుకు కుట్రలు పన్నసాగారు. పట్టుబడ్డ ఐదుగురు ఉగ్రవాదుల్లో మహమ్మద్ సలీం అనే వైద్యుడు ఒక వైద్య కళాశాలలో కీలక విభాగానికి హెచ్‌ఓ డిగా వుండడం విశేషం. అబ్దుల్ రెహమాన్ అనే మరో ఉగ్రవాది మరో బడా సంస్థలో క్లౌడ్ ఇంజనీర్‌గా షేక్ జునైద్ అనే ఇంకో ఉగ్రవాది పాతబస్తీలో డెంటిస్ట్‌గా పని చేస్తున్నాడు. వీరితో పాటు దొరికిన మరో ఇద్దరు ఉగ్రవాదులు దినసరి కూలీలు. కాగా హెచ్‌యుటి కుట్రలను కేంద్ర నిఘా వర్గాలు సకాలంలో గుర్తించడంతో పెద్ద ము ప్పు తప్పిందని చెప్పాలి. రాష్ట్రంలో మరో ఐదారు నెలల్లో ఎన్నికలు రానుండడంతో ఈ సమయంలో ఉగ్రవాదుల కదలికలు వెలుగు చూడడం సంచలనం రేపింది. హె చ్‌యుటి ఉగ్రవాదులను పట్టుకోవడంలో తెలంగాణ పోలీసులతో పాటు మధ్యప్రదేశ్ పోలీసులు కూడా పాల్గొన్నా వీరి గురించి సమాచారం సేకరించిన కేంద్ర నిఘా వ ర్గాలకే ఇందులో కీలక పాత్రగా చెప్పాలి. మొత్తానికి హైదరాబాద్‌లో వెలుగు చూసిన మరో ఉగ్ర కుట్ర కేసులో రాష్ట్ర పోలీసు యంత్రాంగం పాత్ర కన్నా కేంద్ర నిఘా వ ర్గాలకే పెద్ద పీటగా మారింది. తాజా ఘటన నేపథ్యంలో ఉగ్రవాదుల విషయంలో సిఐ సెల్ మరిం అప్రమత్తం కావాల్సిన అవసరం వుందని చెప్పాల్సి వుంది.

## ఇద్దరి పిల్లలతో చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య

### భర్తను అదుపులోకి తీసుకున్న పోలీసులు

**సత్తుపల్లి, మే 9, ప్రభాత వార్త:** ఇద్దరు చిన్నారులతో ఓ తల్లి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. సత్తుపల్లి సిఐ టి. కరుణాకర్, ఎస్ఐ బి. రాము తెలిపిన వివరాల ప్రకారం .... సత్తుపల్లి పట్టణంలోనే ఎన్టీఆర్ నగర్‌కు చెందిన పాటిబండ్ల ప్రశాంత్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా అమెరికాలో విధులు నిర్వహిస్తూ స్థిరపడ్డారు. దాదాపు 12 సంవత్సరాల క్రితం దమ్మపేట గ్రామానికి చెందిన అడపా కృష్ణయ్య దంపతుల కుమార్తె మృధుల (38) ను ప్రశాంత్‌తో వివాహం జరిగింది. ఈమెకు ఇద్దరు పిల్లలు. ప్రజ్వాన్ (8), మహాన్ (5) కలరు. గత ఏడు సంవత్సరాల క్రితం అమెరికా నుంచి హైదరాబాదు వచ్చి ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ అమెరికాలోవిధులు నిర్వహించే టప్పుడు సంపాధించిన ఆస్తులను ప్రశాంత్ బెట్టింగ్,, షేర్ మార్కెటింగ్, ఆన్‌లైన్ కాయిన్స్ వంటి చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆ ఆస్తులను క్రమంగా మొత్తం కాజేసినట్లు పోలీసులు తెలిపారు. ఇది కాకుండా వివాహ సమయంలో తల్లిదండ్రులు మృధులకు ఇచ్చిన బంగారాన్ని సైతం ఆరు నెలల క్రితం రూ. 6.50 లక్షలకు అమ్మి కాజేసినట్లు మృతురాలి హ్యాండ్ బాగ్‌లో లభ్యమైన రసీదులను బట్టి పోలీసులకు ఆధారాలు దొరికాయి. ఇదే కాకుండా అత్తమామలు దమ్మపేటలో ఇచ్చిన ఏడున్నర ఎకరాల భూమిని సైతం మృధుల పేరున రాసిచ్చారు. ఇట్టి భూమిని కూడా అమ్మమని భార్య మృధులను ప్రశాంత్ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నట్లు ఆమె పేపర్‌లో రాసి ఉంచిన చిట్టీ పోలీసులకు దొరికింది. రాత్రి 10. గంటల సమయంలో తన పిల్లలను ఇద్దరిని తీసుకొని పట్టణ శివారులో ఉన్న తామర చెరువు వద్దకు వెళ్లి తన దగ్గర ఉన్న సెల్‌ఫోన్, హ్యాండ్ బ్యాగ్‌ను చెరువు కట్టపై ఉంచి పెద్ద పిల్లాడు తన చున్నీతో కట్టుకొని, చిన్న పిల్లవాడు మహన్‌ను చంకలో వేసుకొని తామర చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుంది. సెల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా పోలీసులు వేగవంతంగా ధర్యాప్తు చేయడంతో మంగళవారం ఉదయం తామర చెరువలో శవాలు పైకి రావడంతో మృత దేహాలను పోలీసులు స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టు మార్టం నిర్వహించి మృతదేహాలను బంధవులకు అప్పగించారు. మృతురాలి తండ్రి అడపా కృష్ణ ఫిర్యాదు మేరకు సీఐ టి. కరుణాకర్, ఎస్ఐ బి .రాము కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు. మృతురాలి భర్త ప్రశాంత్‌ను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు.

# నందమూరి బాలకృష్ణ మూవీలో అర్జున్ రాంపాల్....



గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ మాస్, యాక్షన్‌ఎంటర్‌టైనర్ ఎన్‌బికె 108లో పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటించనున్నారు. డెడ్లీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ఈ ప్రెస్టీజియస్ ప్రాజెక్టును షైన్‌స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, హరీష్ పెద్ది భారీఎత్తున నిర్మిస్తున్నారు.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రంలో శ్రీలీల కీలకపాత్రలో కన్పించనుంది.. ఇపుడు ఓ పవర్‌ఫుల్ పాత్ర కోసం బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్‌ను తెరపైకి తీసుకొచ్చారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో అర్జున్ రాంపాల్, బాలకృష్ణ లెజెండ్ చిత్రంలోని ఫ్లూటు జింక ముందు ఊదు..సింహం ముందు కాదు. అనే పాపులర్ డైలాగ్ చెప్పారు.. ఇందులో అర్జున్ రాంపాల్ అనిల్‌రావిపూడి మధ్య సంభాషణ కూడ ఉంది.. అర్జున్ రాంపాల్ ఈసినిమాతో బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తున్నారు.. హైదరాబాద్‌లో జరుగుతున్న షెడ్యూల్‌లోసినిమా షూటింగ్‌లో జాయిన్ అయ్యా రు. బాలకృష్ణ, అర్జున్ రాంపాల్ లను కలిసి తెరపై చూడటం ఆసక్తికరంగా ఉండబోతోంది.. ఉగాది సందర్భంగా బాలకృష్ణనురెండు డిఫరెంట్ లుక్‌లో ప్రజెంట్ చేస్తూ మేకర్స్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఎన్‌బికె 108కి థమన్ సంగీతం అందిస్తున్నారు. విజయదశమి కానుకగా థియేట్రికల్ విడుదల కానుంది.

# ఆర్.నారాయణమూర్తి 'యూనివర్సిటీ'

స్నేహ చిత్ర పిక్చర్స్ బ్యానర్‌లో పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రంయూనివర్సిటీ.. ఈచిత్రంసెన్సార్ పూర్తిచేసుకుంది.. ఈనెల 26న తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్‌కానుంది.. ఈసందర్భంగా ప్రసాద్ ల్యాబ్స్‌లో చిత్రాన్ని ప్రదర్శించారు.. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణగారు, శ్రీనివాస్, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీచైర్మన్ ఘంటా చక్రపాణి, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ . ప్రొఫెసర్ కోయి కోటేశ్వరరావు, తెలుగు ఫిలిం జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ వారణాసి, తెలుగు ఫిలింజర్నలిస్టు అసోసియేషన జనరల్ సెక్రటరీ వైజె రాంబాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రముఖ పత్రికా సంపాదకుడు శ్రీనివాస్ మాట్లాడుతూచరిత్రలో జరిగిన సంఘటనలు ఇపుడు జరుగుతున్నవి చాలా గుర్తుకువస్తాయని, విద్య, వైద్య రంగంలో ఉన్న సమస్యలను కళ్లకు కట్టినట్టు సినిమాగా తీశారన్నారు. మన వ్యవస్థలో ఇలాంటి సంఘటనలు జరుగుతూ ఉన్నాయని, కానీ మనం వ్యతిరేకించలేకపోతున్నామని అన్నారు. నారాయణమూర్తిలాంటి వారు మాత్రమే ఇలాంటి సినిమాలు తీయగలరని అన్నారు. ఈసినిమా ఘనవిజయం సాధించాలని అన్నారు.. ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ, పేపర్ లీకేజ్ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లోనేకాదు యావత్‌భారతదేశంలో చాలా దారుణంగా జరుగుతున్నాయని అన్నారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లోకూడజరిగాయని అన్నారు. మరి నిరుద్యోగులు ఏమైపోవాలన్నారు. విద్య, వైద్యం రెండు జాతీయం చేయాలని అనిచెప్పేది నా యూనివర్సిటీ సినిమా అన్నారు. లీకేజీల సమస్యలను జాతీయ సమస్యగా పరిగణించాలని రాష్ట్రపతి, ప్రధానికి విజ్ఞప్తిచేస్తున్నామని అన్నారు. ఈనెల26న ఈచిత్రం రిలీజ్ కానుందని తెలిపారు. సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరుతున్నానని అన్నారు.



# తేజ దర్శకత్వంలో 'అహింస'

వెండితెరపై వైవిధ్యమైన ప్రేమకథలను ఆవిష్కరించి ఘన విజయాలను సాధించిన క్రియేటివ్ జీనియస్ తేజ, అభిరామ్ అరంగేట్రం చేస్తున్నయూత్‌ఫుల్ లవ్, యాక్షన్ ఎంటర్‌టైనర్ అహింస.. తో ప్రేక్షకులముందుకు రాబోతున్నారు.. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై పి.కిరణ్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ మెటీరియల్ సినిమాపై చాలా క్యూరి యాసిటీని పెంచాయి.. తాజాగా ఈచిత్రం రిలీజ్ డేట్‌ను ప్రకటించారు.. ఈచిత్రాన్ని జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నారు.. ఈసందర్భంగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్‌లో అభిరామ్‌లుక్ ఆకట్టుకుంది.. ఈచిత్రానికి ఆర్పీ పట్నాయక్ సంగీతం అందిస్తున్నారు..



# 'అంతం కాదిది ఆరంభం'


క్రసెంట్ సినిమాస్ ,కృష్ణ ప్రొడక్షన్స్ సంయుక్తంగా కొత్త దర్శకుడు ఇషాన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం అంతం కాదిది ఆరంభం... పవర్‌ఫుల్ టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈచిత్రాన్ని ప్రభు పాల్‌రాజ్ ,సిరాజ్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.తాజాగా ఈచిత్రం మోషన్‌పోస్టర్‌ను దర్శకుడు దశరథ్‌ఆవిష్కరించారు.. అనంతరం ఆయన మాట్లాడారు. తమిళనాడులోని పొల్లాచ్చిలో జరిగిన వాస్తవ సంఘటన ఆధారంగా ఈసినిమా తెరకెక్కిందన్నారు.. అమ్మాయిలను ట్రాప్ చేసి, వాళ్ల నగ్న వీడియోలను వాట్సాప్ గ్రూపుల్లో షేర్‌చేసిన వ్యక్తిని బాధిత అమ్మాయిలు ఎలా పట్టుకున్నారు అనేది ఈచిత్రం కథ అన్నారు. ఇపుడు సమాజంలో జరుగుతునన కరెంట్ ఇన్సిడెంట్స్ బేస్ చేసుకుని తీశారని అన్నారు. సిరాజ్‌తో చాలా కాలం మంచి పరిచయం ఉందని,టైటిల్ బాగుందని అన్నారు. టీంకు ఆల్‌ది బెస్ట్ అన్నారు. నిర్మాతసిరాజ్ మాట్లాడుతూ, సూపర్‌స్టార్‌కృష్ణగారి మీద అభిమానంతో మా సినిమాకు ఈ టైటిల్ పెట్టామన్నారు.. ఎక్కడా రాజీపడకుండా సినిమాను తీశామన్నారు.. మహిళపై అత్యాచారాలకి పాల్పడే వారికి ఈ చిత్రం ఓ మెసేజ్ ఇస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్నవాస్తవ సంఘటనల ఆధారంగా హీరో కం దర్శకుడు ఇషాన్ చిత్రాన్ని చాలా చక్కగా తెరకెక్కించారని అన్నారు. త్వరలోనే చిత్రానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తామ న్నారు. సంగీత దర్శకుడు వినోద్‌యాజమాన్య, లిరిక్ రైటర్ రాంబాబు, గోసాల, హీరోయిన్లు శక్తి మహేంద్రా, నిష్మా, షేర్‌స్టూడియో అధినేత దేవీప్రసాద్, గీతాసింగ్, ఖాదర్ గౌరీ, వైష్ణవి నాగమధు తదితరులు పాల్గొన్నారు.



# ధనుష్ 'కెప్టెన్ మిల్లర్' విశేషాలు



నేషనల్ అవార్డు గ్రహీత, సూపర్‌స్టార్ ధనుష్‌భారీ పీరియాడికల్ మూవీ 'కెప్టెన్ మిల్లర్'.. 1930-40 నేపథ్యంలోప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా రూపొందుతోంది.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. .ఈచిత్రం సత్యజ్యోతి ఫిలింస్ బ్యానర్‌పై టిజి త్యాగరాజన్ సమర్పణలో సెంథిల్ త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, సందీప్‌కిషన్, ప్రియాంక అరుళ్ మోహన్, నివేదితా సతీష్ తదితరులు నటిస్తునానరు.. భారీ తారాగణం అత్యున్నత సాంకేతిక నిపుణులు పనిచేస్తున్న ఈచిత్రం ఇప్పటికే స్టన్నింగ్ మేకింగ్ విజువల్స్‌తో అందరి దృష్టిని ఆకర్షించింది.. తాజాగా మేకర్స్ అప్‌డేట్‌తో వచ్చారు. ఫస్ట్ లుక్, టీజర్ రిలీజ్ టైంను ప్రకటించారు.. ఫస్ట్‌లుక్ జూన్‌లో, టీజర్‌ను జూలైలో విడుదల చేయనున్నారు. ఈసందర్భంగా విడుదలచేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లోచేతిలో పెద్దగన్ పట్టుకుని యుద్ధభూమిలో నడుస్తూ వెళ్లటం టెర్రిఫిక్‌గా ఉంది.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. తమిళ, తెలుగు, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.



న్యూ ఫొటోషూట్ శ్రద్ధాకపూర్

# సుధీర్‌బాబు 'హరోం హర'

సుధీర్ బాబు పాన్‌ఇండియా చిత్రం హరోం హర.. సెహరిఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్‌ఎస్‌సి(శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జినాయుడు నిర్మిస్తున్నారు. కాగా సుధీర్‌బాబు పుట్టినరోజు జరుపుకోనున్నారు. అడ్వాన్స్ విషెస్ తెలియజేస్తూ మేకర్స్ ఫస్ట్ ట్రిగ్గర్ వీడియోను విడుదల చేశారు.. రేడియోలో వాతావరణం రిపోర్ట్‌తోవీడియో



ప్రారంభమవుతుంది.. కొంతమంది వ్యక్తులుతమ చేతుల్లో ఆయుధాలతో వస్తారు.. అతని ముఖరం కన్పించనప్పటికీ సుధీర్‌బాబు కుర్చీల కూర్చొని చేతిలోతుపాకీ పట్టుకుని కన్పిస్తారు. చివరగా అతని తుపాకీ నుంచి ఫస్ట్ ట్రిగ్గర్ విడుదల అవుతుంది. ఇందులోసుధీర్‌బాబు కుప్పం యాసలో అదరగొట్టారు.. మాండలికం, అతని వాయిస్ బేస్ పాత్రకు ఇంటెన్స్ తెస్తుంది.. సుధీర్‌బాబు సినిమా కోసం పూర్తిగా మేకోవర్ అయ్యారు. ఫస్ట్ ట్రిగ్గర్ యాక్షన్‌తో నిండిఉంది.. సినిమాపై ఆసక్తినిమరింత పెంచింది. హరోం హర.. కథ 1989లో చిత్తూరు జిల్లా కుప్పంలో జరుగుతుంది.. గ్లింప్స్ ద్వారా ఈ ఏడాది డిసెంబర్ 22న క్రిస్మస్ సెలవుల సందర్భంగా హరోం హర ను విడుదలచేస్తామని మేకర్స్ తెలిపారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ మూవీ పాన్‌ఇండియా విడుదల కానుంది.

అక్కినేని నాగచైతన్య, వెంకట్‌ప్రభు తెలుగు, తమిళ చిత్రం కస్టడీ...కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. శ్రీనివాసా సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు.. మే 12న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది. ఈసందర్భంగా నిర్మాత శ్రీనివాస చిట్టూరి మీడియాతో మాట్లాడారు.

**అందరూ మన దర్శకుల వైపు చూస్తుంటే మీరు బ్యాక్‌టు బ్యాక్ ఇద్దరుతమిళ దర్శకులను ఇక్కడకు తీసుకొచ్చారు?**

మన దర్శకులు కూడ బాగా బిజీగా ఉన్నారు కదా.. అందరికీ రెండు మూడు సినిమాలు ఉన్నాయి.. గ్యాంబ్లర్ సినిమా నుంచి వెంకట్ ప్రభుతో సినిమాచేయాలని అనుకున్నారు.. తన స్క్రీన్‌ప్లే ఆలోచించే విధానం నాకు చాలా ఇష్టం.. ఎంత పెద్ద సీరియస్ ఇష్యూని కూడ మంచి స్క్రీన్‌ప్లేలోఎంటర్‌టైన్‌మెంట్‌గా చెప్పగలరు.



# నాగార్జునగారికి 'శివ' ఎలాగో.. చైతుకు 'కస్టడీ' అలా..

**ఒక నిర్మాతగా ఇందులో మీకు ఆకర్షించిన అంశాలు ఏంటి?**

కథ, మంచి స్క్రీన్‌ప్లే ,తెలుగు ప్రేక్షకులకు నచ్చే ఎమోషన్స్, ఎంటర్‌టైన్‌మెంట్‌తో సీరియస్‌కథ ఉంటుంది.. సీరియస్‌లో కూడ ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. ఈ రెండింటినీ దర్శకుడు మిక్స్ చేసిన విధానం నాకు బాగా నచ్చింది.. తెలుగు ఎమోషన్స్‌తోఒక హాలీవుడ్ సినిమాచూసిన అనుభూతి కలుగుతుంది.

**తెలుగులోఎక్కువగా కమర్షియల్‌ని ఇష్టపడతారు. తమిళ్‌లో 'రా' సెన్సిబిలిటీ వేరుగా ఉంటుంది.. ఈ రెండింటినీ ఎలా బ్యాలెన్స్ చేశారు?**

మీరు చెబుతున్న రా, సెన్సిబుల్, కమర్షియల్ అన్నీ ఇందులో ఉంటాయి.

**రెండు భాషల్లో వేర్వేరు నటులు కన్పిస్తారా?**

తెలుగులో వెన్నెల కిశోర్‌గారు ఉన్నారు.. ఆ పాత్రని తమిళ్‌లోప్రేమ్‌జీ చేశారు. ఆ ఒక్కపాత్రలోమార్పు ఉంటుంది. మిగిలినవి యాజిటీజ్.

**కస్టడీ కథలోపోలీసు వ్యవస్థ గురించి ఉంటుందా?**

ఇది నిజాయితీ గల ఒక కానిస్టేబుల్ కథ. రూరల్ పోలీసుస్టేషన్‌లోని ఒక కానిస్టేబుల్ కథ. యాక్షన్‌తోపాటు ఫ్యామిలీఎమోషన్స్ ఉంటాయి

**ఇద్దరు మ్యూజిక్ డైరెక్టర్లను పెట్టటానికి గల కారణం?**

ఇది 90లో జరిగే కథ.. ఇలాంటి సినిమాకు నేపథ్య సంగీతం ఇళయరాజాగారు ఉంటే బావుంటుందని ఆయన్ని తీసుకోవటం జరిగింది.. కథ వినగానే ఇళయరాజాగారు, యువన్‌మేం చేస్తామని ముందుకు రావటం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**మీ సినిమాలకు ఇంగ్లీషు పేర్లు పెట్టటానికి గల కారణం?**

ప్రత్యేకంగా అలా ఏమీ లేదండి. .కథకు తగ్గట్టుగా కుదిరాయి.. ఈసారి మాత్రం చక్కని తెలుగు టైటిల్‌తోవస్తున్నాం.

**కస్టడీ ఎన్ని థియేటర్లలో విడుదల కానుది?**

తెలుగులో నాగచైతన్య గారి కెరీర్‌లోనే హయ్యస్ట్ థియేటర్లలోరిలీజ్ అవుతుంది. తమిళనాడులో 200 థియేటర స్కు పైగా విడుదల కాబోతోంది.

**అవుట్ పుట్ చూశాక ఏ స్థాయి సినిమా అవుతుందని భావిస్తున్నారు?**

చైతన్యగారి కెరీర్‌లోనే హయ్యస్ట్ ఫిల్మ్అవుతుంది.. నాగార్జునగారి కెరీర్‌లో 'శివ' ఎలా గుర్తుండిపోయిందో నాగచైతన్య కెరీర్‌లోకస్టడీ అలా గుర్తుండిపోతుంది.. శివ సినిమానే కాదు అందులో పాత్రలుఎలా గుర్తుండిపోతాయో కస్టడీలోని అరవింద్‌స్వామి, శరత్‌కుమార్, ప్రియమణి పాత్రలు గుర్తుండిపోతాయి.. ప్రతి పాత్ర యూనిక్‌గా ఉంటుంది.

**కస్టడీ 2 ఉంటుందా?**

కచ్చితంగా ఉంటుంది.. సక్సెస్ అవుతుందనే నమ్మకంతో చెబుతున్నాను.

**రామ్-బోయపాటి సినిమా గురించి చెప్పండి?**

షూటింగ్ కంటిన్యూగా జరుగుతోంది.. రామ్‌గారి బర్త్‌డేకి టీజర్‌ను విడుదల చేస్తాం.

**నాగార్జున సినిమా సంగతులు?**

జూన్ నుంచి షూటింగ్ ఉంటుంది.. పూర్తివివరాలు త్వరలో చెబుతాం.. అలాగే నాగచైతన్యతో మరోసినిమా చేయాలి

# 'భువన విజయమ్' యూనిక్ కంటెంట్

సునీల్ శ్రీనివాస్‌రెడ్డి,వెన్నెల కిశోర్, ధనరాజ్ ప్రధాన పాత్రల్లో నూతన దర్శకుడు యలమంద చరణ్ దర్శకత్వంలో హిమాలయ స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా బ్యానర్లపై కిరణ్ వివస్నే నిర్మిస్తున్న చిత్రం భువన విజయమ్.. ఈచిత్రం ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వస్తోంది.. టీజర్, ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచాయి... మే 12న ఈచిత్రం విడుదల కాబో



తోంది.. ఈనేపథ్యంలోచిత్ర యూనిట్‌ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. దర్శకుడు యలమంద చరణ్ మాట్లాడుతూ, ఈసినిమా ప్రయాణంలో నాతోనడిచిన అందరికీ కృతజ్ఞతలు అన్నారు. రాయలవారు భువన విజయ చక్రవర్తి మా చిత్రానికి మాత్రం మా నిర్మాతే అసలైన చక్రవర్తి అన్నారు. ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించారని అన్నారు. నా మొదటి చిత్రానికే గొప్ప నటీనటులతో కలిసి పనిచేసే అదృష్టం నాకు దక్కిందన్నారు. ఈవిషయంలోమా నిర్మాతకు కృతజ్ఞతలు అన్నారు. ఈచిత్రం కోసం అద్భుతమైన సెట్ వేయటం జరిగిందన్నారు. ప్రపంచంలో ప్రతి మనిషి గుర్తింపు కోరుకుంటాడని,ఆ గుర్తింపు గెలుపుతోనే వస్తుందన్నారు. ప్రతి మనిషి గెలుపు కోసమే పరిగెడతాడని, అయితే భువన విజయమ్ ఓడి గెలిచినవాడి కథఅన్నారు. గెలిచిన వాళ్లు ఓడిపోయిన వాళ్లని గెలిపించిన కథ అన్నారు. అదే ఈ భువన విజయమ్ అన్నారు.. ఇందులో కామెడీ, ఫాంటసీ, థ్రిల్స్ అన్నీ ఉంటాయన్నారు. అందరినీ అలరిస్తుందని అన్నారు. కార్యక్రమంలోధనరాజ్, పృధ్వీ, తదితరులుమాట్లాడారు.

# పంజా వైష్ణవ్‌తేజ్ మూవీలో అపర్ణాదాస్



స్టన్ ప్రకాశన్, మనోహరం, బీస్ట్‌వంటి సినిమాలతో మలయాళ, తమిళ సినీ పరిశ్రమల్లో తన కంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ నటి అపర్ణా దాస్ పివిటి 04 చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతోది.. ఎంతో ప్రతిభ గల ఈ నటిని తెలుగుప్రేక్షకులకు పరిచయం చేస్తుండ టం పట్ల యూనిట్‌ఉత్సాహంగా ఉంది.. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. శ్రీకర స్టూడియోస్ సమర్పణ లో ఎస్. నాగవంశీ, ఎస్ సాయిసౌజనయ ఈచిత్రాన్ని నిర్మిస్తు పంజా వైష్ణవ్‌తేజ్, శ్రీలీల ,జోజుజార్జ్ ప్రధాన పాత్రలు పోషి స్తు న్నా రు. ఈచిత్రంతో శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడి గా పరిచ యం అవుతున్నారు. పంజా వైష్ణవ్‌తేజ్ కెరీర్‌లోనాలుగో చిత్రం గా రూపొందుతున్న పివిటి04లో అపర్ణా దాస్ వజ్రా కాళేశ్వరి దేవి పాత్రను పోషిస్తున్నారు.. సినిమాకు ఎంతో కీలక మైన పాత్రలో నటిస్తున్న అపర్ణ తన అద్భుతమైన నటనా నైపుణ్యంతో పాత్రకు న్యాయం చేస్తుందని యూనిట్ విశ్వసిస్తోంది.. ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా యూనిట్ పక్కా ప్రణాళికతో ఈచిత్రాన్ని రూపొందిస్తోంది.. అపర్ణ ఇటీవల తమిళంలో నటించిన దాదా ప్రేక్షకు లను మెప్పించ టంతోపాటు విమర్శకుల ప్రశంసలు అందుకుంది.. త్వరలో ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది..

# మధ్యప్రదేశ్ బాటలో యోగి సర్కార్
## ది కేరళ స్టోరీకి పూర్తిగా పన్ను మినహాయింపు

**లక్నో, మే 9:** ట్రైలర్ విడుదలైనప్పటి నుంచే ది కేరళ స్టోరీ సినిమా వివాదలో చిక్కుకుంది. ఈ సినిమాపై పలు రాష్ట్రాలు తీవ్ర నిరసనలు వ్యక్తమవుతుండగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో మద్దతు లభిస్తోంది. తాజాగా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఈ సినిమాకు పన్ను మినహాయింపు నిస్తున్నట్లు ప్రకటించింది. ది కేరళ స్టోరి సినిమాపై ఉత్తరప్రదేశ్‌లో పన్ను రహితం చేస్తున్నాం అని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ట్వీట్‌చేశారు. యోగి ఆదిత్యనాథ్ సహా ఆయన క్యాబినెట్ మంత్రుల కోసం సినిమాను ప్రత్యేకంగా ప్రదర్శించనున్నారు. ఇప్పటికే ఈ వివాదాస్పద చిత్రానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం పన్ను మినహాయింపు ఇచ్చింది. దీంతో పన్ను రహితంగా ప్రకటించిన మొదటి రాష్ట్రంగా నిలిచింది. ఉత్తరాఖండ్ ప్రభుత్వం ఈ చిత్రానికి పన్ను రహితంగా ప్రకటించే అవకాశం ఉంది. ఆ రాష్ట్ర సిఎం ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి ప్రకటన చేస్తారని తెలుస్తోంది. డెహ్రాడూన్‌లోని పివిఆర్ మల్టీప్లెక్స్ ఆయన సినిమాను చూసే అవకాశం ఉంది. ఆయనతో పాటు క్యాబినెట్ మంత్రి గణేష్ జోషి కూడా పాల్గొననున్నారు. మరోవైపు, సినిమా విడుదలను ఆపేయాలని పలువురు కేరళ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేయగా స్టే విధించేందుకు నిరాకరించింది. ట్రైలర్‌లో ఏ ఒక్క వర్గానికి అభ్యంతకరమైన అంశాలు లేవని పేర్కొంది. సినిమా ప్రదర్శనకు వ్యతిరేకంగా కేరళ రాష్ట్రంలోని వివిధ యువజన సంఘాలు ప్రదర్శనలు నిర్వహించాయి. తమిళనాడులోని మల్టీప్లెక్స్ థియేటర్లు ఆ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితిని పేర్కొంటూ మే 7 నుంచి కేరళ స్టోరీ ప్రదర్శనను నిలిపివేశాయి. బెంగాల్ ప్రభుత్వం కూడా ఈ సినిమాను నిషేధించింది.

# మీ ప్రేమాభిమానాలు నాకు దేవుని ఆశీస్సులు
### కర్ణాటక ఓటర్లకు ప్రధాని
## మోడీ బహిరంగ లేఖ



**న్యూఢిల్లీ, మే 9:** అసెంబ్లీఎన్నికల పోలింగ్‌కు ముందురోజు ప్రధాని మోడీ కర్ణాటక ప్రజలకు బహిరంగ లేఖ రాసారు. ఆదేవుడే తనకు ఆశీస్సులు అందచేసినట్లు కర్ణాటకప్రజలంతా ఎంతో ప్రేమాభిమానాలుచూపించారని ఆజాదీకా అమృత్‌కాల్‌సమయంలో మన భారత దేశాన్ని అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం ఎంతో ఉంది. కర్ణాటక ప్రజలకు అభివృద్ధిపట్ల పూర్తిస్థాయిలో అవగాహణ ఉందని పేర్కొన్నారు పార్టీ అంకితభావంతో కర్ణాటక అభివృద్ధికి పనిచేస్తుందని,ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తుందని అన్నారు. కొవిడ్‌మహమ్మారి సమయంలోకూడా కర్ణాటకకు 90వేల కోట్ల వార్షిక పెట్టుబడులు వచ్చాయని, బిజెపి ప్రభుత్వంలో మాత్రమే ఇది సాధ్యం అయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేవలం 30 వేల కోట్లు మాత్రమే పెట్టుబడులు వచ్చాయన్నారు. పెట్టుబడులపరంగా కర్ణాటకను నంబర్‌వన్ స్థాయికి తీర్చిదిద్దుతామని, పెట్టుబడులు, పారిశ్రామికరంగం, సృజనాత్మక ఐటిరంగంలోను ప్రథమ స్థానానికి తెస్తామన్నారు. అలాగే విద్యారగంగం, ఉపాధిరంగం, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలనుప్రోత్సహించడంలోకూడా కర్ణాటక ముందడుగు వస్తుందని ఆయన అన్నారు. మంత్తం 5.2 కోట్లమంది ఓటర్లలో కర్ణాటకలో ఈసారి 9.17 లక్షలమంది మొదటిసారి ఓటుహక్కువినియోగించుకుంటున్నారు. గ్రామీణ,పట్టణ మౌలికవనరులపరంగా సమస్యలనుప్రస్తావిస్తూ రవాణరంగం, ఉపాధి రంగాలు వృద్ధిచెందానల్నఆరు. బిజెపి ప్రభుత్వం నిరంతరం భావితరం మౌలికవనరులను కల్పించేందుకు ఎంతోకృషిచేస్తుందన్నారు. రవాణారంగాన్ని ఆధునీకరిస్తుందన్నారు. గ్రామీణ,పట్టణప్రాంతాల్లోకూడా ప్రజల జీవనశైలిని మార్చేదిశగాకృషిచేస్తామని చెప్పారు. మహిళలు,యువతకు ఉపాధి అవకాశాలు మరింతపెరుగుతాయన్నారు. కర్ణాటకలో ప్రతి పౌరుని కలలు తనవిగానే భావిస్తానని ప్రధాని తన లేఖలో పేర్కొన్నారు. కర్ణాటక ఎన్నికల్లో బిజెపి 224 మంది అభ్యర్థులను పోటికి దించింది. కాంగ్రెస్ 223 మందిని పోటీకి దించితే జెడిఎస్ 207 మందిని పోటీలో ఉంచింది. మొత్తం అన్ని నియోజకవర్గాలకు పదవ తేదీ పోలింగ్ జరుగుతుంది. 13వ తేదీ ఓట్లలెక్కింపుతో ఫలితాలను వెల్లడిస్తారు.

# హైకోర్టు ఆవరణలోనే మాజీ ప్రధాని ఇమ్రాన్ అరెస్టు

**ఇస్లామాబాద్, మే 9:** పాకిస్థాన్ మాజీ ప్రధాని పిటిఐ అధినేత ఇమ్రాన్‌ఖాన్‌ను మంగళవారం ఇస్లామాబాద్‌హైకోర్టు ఆవరణలోనే అరెస్టుచేసారు. గత ఏడాది ఆయన పదవినుంచి ఉద్వాసనకు గురయిన తర్వాత డజ్జకొద్దీకేసులు ఆయనపై పెండింగ్‌లోఉన్నాయి. 70 ఏళ్ల మాజీ ప్రధానమంత్రిని కోర్టు ఆవరణలోనే పోలీసులు, మిలిటరీ అదుపులోకి తీసుకున్నారు.పారామిలిటరీ సిబ్బంది భారీ స్థాయిలో కోర్టు ఆవరణలోకి వచ్చారు.పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ తమ అధినేతను అరెస్టుచేయడంపై తీవ్రనిరసన వ్యక్తంచేసింది. అంతేకాకుండా కోర్టు ఆవరణలోకి పోలీసులు ప్రవేశించడాన్ని తప్పుపట్టింది. గదికి ఉన్న అద్దాలను పగులగొట్టారని, ఇమ్రాన్ బయోమెట్రిక్ డేటా తీసుకునే గదిని కూడా ధ్వంసంచేసారని ఆరోపించారు. గదినుంచి ఇమ్రాన్‌ను బయటికి లాక్కుని వచ్చి అరెస్టుచేసి ప్రత్యేకవాహనంలో తరలించారు. అయితేప్రస్తుతం ఇమ్రాన్‌ఖాన్‌ను మాత్రం ఖాదిర్‌ట్రస్ట్ కేసులో అరెస్టుచేసినట్లు పోలీసులు తెలిపారు. కోట్లాదిరూపాయల విలువైన భూమిని బహ్రియా పట్టణంలో అల్‌ఖాదిర్‌ట్రస్టుకు కేటాయించారని, ఈ ట్రస్టు పిటిఐ ఛైర్మన్ ఇమ్రాన్‌ఖాన్ ఆయన భార్యకు చెందినదని ఇస్లామాబాద్‌పోలీసులు ఉర్దూలో ట్వీట్‌చేసారు. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణల ఆధారంగానే ఆయన్ను అరెస్టుచేసామని పోలీసులు వెల్లడించారు. కోర్టు ఆవరణపరిసరాల్లో సెక్షన్ 144ను విధించారు. పిటిఐ కార్యకర్తలు రోడ్లపైకి వచ్చి ప్రదర్శనలుచేసినా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దేశ అంతర్గత వ్యవహారాలమంత్రి సనాముల్లా ఇమ్రాన్‌ఖాన్ కోర్టు ఎదుట హాజరయ్యేందుకు విఫలం అయ్యారని, అనేకసార్లు నోటీసులు జారీచేసినా ఆయన హాజరుకాలేదని అందువల్లనే పాక్‌నేషనల్ అకౌంటబిలిటీ బ్యూరో ఆధ్వర్యంలో అరెస్టుచేసారని, దేశ ఖజానాకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడినందువల్లనే ఆయన్ను అరెస్టుచేసినట్లు తెలిపారు. ఆయన అరెస్టుపరంగా ఎలాంటి హింస జరగలేదన్నారు. కోర్టును వీడే క్రమంలో ఇమ్రాన్‌ఖాన్ విడియోను కూడా విడుదలచేసారు. గతంలో ఐఎస్‌ఐకి చెందిన ఒక సీనియర్ అధికారిపై ఇమ్రాన్ నిరాధారమైన ఆరోపణలుచేయడాన్ని ఆదేశ ఆర్మీ తీవ్రంగా ఖండించింది. ఐఎస్ఐ అధికారి మేజర్‌జనరల్ ఫైసల్ నసీర్‌కు తనపై జరిగిన హత్యాప్రయత్నాల్లో ప్రమేయం ఉందని ఆరోపించారు. వజీరాబాద్‌లో తనపై హత్యాయత్నం సంఘటనలో ఆయనప్రమేయం ఉందని ఇమ్రాన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. ఐఎస్ఐ చీఫ్ తనను రెండుపర్యాయాలు హత్యచేసేందుకుకుట్రచేసారని ఆ ర్యాలీలో ఇమ్రాన్ ఆరోపించారు. అర్షద్‌షరీఫ్ హత్యకేసులో ఆయన ప్రమేయం ఉందని, తన పార్టీ సెనేటర్ ఆజమ్ స్వాతిని నగ్నంగా చేసి క్రూరంగా హింసించారని పిటిఐ చీఫ్ ఆరోపించారు.



ఈనెల ఏడోతేదీ లాహోర్‌లో జరిగిన ర్యాలీలోనే ఇమ్రాన్ తన వాహనంపైనుంచి ర్యాలీలో ఆర్మీ చీఫ్, ఐఎస్ఐ చీఫ్, షరీఫ్‌ప్రభుత్వంపైనా తీవ్రస్థాయి విమర్శలుచేసారు. సెక్యూరిటీ ఏజెన్సీలనుంచే తనకు ప్రాణహాని ఉన్నదన్న భయంతో టివి యాంకర్ అర్షద్‌షరీఫ్ కెన్యాకు పారిపోయినా గత ఏడాది అక్టోబరులో కెన్యాలోనే హత్యకు గురయ్యాడని ఐఎస్ఐ చీఫ్‌ప్రమేయం ఉందని ఆరోపించారు. ఇటీవలికాలంలోనే ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌కూడా అనేకపర్యాయాలు అరెస్టునుంచి తప్పించుకున్నారు. లాహోర్‌లోని జమన్‌పార్క్ నివాసంపై పోలీసుల దాడినుంచి కూడా తృటిలో తప్పించుకున్నారు. పాకిస్తాన్ మిలిటరీ రేంజర్స్ ఇమ్రాన్‌ను చుట్టుముట్టి సాయుధ వాహనంలో ఎక్కించుకుని తరలించుకుని పోతున్న విడియోలు సోషల్‌మీడియాలో హల్‌చల్‌చేసాయి. తమ అధినేతను క్రూరంగా లాక్కుని వెళ్లారని, తీవ్ర గాయాలయ్యాయని ఆరోపించారు. అరెస్టు అయిన 15 నిమిషాలకే ఇస్లామాబాద్ హైకోర్టు చీఫ్‌జస్టిస్ ఆమర్ ఫరూక్ అంతర్గత వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శి, అదనపు అటార్నిజనరల్, పోలీస్ చీఫ్‌లు 15 నిమిషాల్లోపు తనముందు హాజరుకావాలని ఆదేశించినట్లు పాకిస్థాన్ డాన్‌పత్రిక వెల్లడించింది. కోర్టుకు హాజరయి ఇమ్రాన్‌ను ఎందుకు అరెస్టుచేసారో వివరణ ఇవ్వాలని, ఏకేసులో ఇమ్రాన్‌ను అరెస్టుచేసారన్నది తెలియాలని జస్టిస్‌ఫరూఖ్ ఆదేశించినట్లు పత్రిక ఉటంకించింది. ఇస్లామాబాద్ హైకోర్టు ఆవరణ మొత్తం పాకిస్థాన్ రేంజర్స్ ఆక్రమించుకున్నట్లుగా ఉందని న్యాయవాదులను హింసించారని, ఇమ్రాన్ ఖాన్ కారునుసైతం చుట్టుముట్టారని పిటిఐ నేత ఫవద్‌చౌదరి ఆరోపించారు. ఇమ్రాన్‌ఖాన్ న్యాయవాదిగా చెపుతున్న ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచారని, కోర్టు ఆవరణలోనే గాయపరిచినట్లు పిటిఐ ఆరోపించింది. దేశప్రజాసామ్యవ్యవస్థలో ఇదొక దుర్దినమని పిటిఐ వ్యాఖ్యానించింది.

# కర్ణాటకలో ఎన్నికల ఎఫెక్ట్
## ఒకేసారి 5,500 బస్సులు మాయం




**బెంగళూరుమంగళూరు, మే 9:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ మే 10వ తేదీన జరగనుంది. మే 13వ తేదీన ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్‌కు ఎన్నికల అధికారులు, పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇన్ని రోజులు కర్ణాటకలోని వివిధ ప్రాంతాల్లో సంచరిస్తున్న 5,500 బస్సులు మాయం అయ్యాయి. బెంగళూరు నగరంతో పాటు కర్ణాటకలో మొత్తం 224 అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోలింగ్ జరుగుతోంది. ప్రతి నియోజక వర్గంలో పలు ప్రాంతాల్లో పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారులతో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసులు విధులు నిర్వహించడానికి అన్ని ఏర్పాటు చేశారు. ఒక ప్రాంతంలో ఉన్న అధికారులు, పోలీసులను మరో ప్రాంతంలో విధులు నిర్వహించేలా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇవిఎం యంత్రాలు, ఎన్నికల అధికారులు, పోలీసులు పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించడానికి పిలుచుకుని వెళ్లి వారిని మళ్లీ స్ట్రాంగ్ రూమ్‌లకు పిలుచుకుని రావడానికి ఎన్నికల అధికారులు కెఎస్ఆర్‌టిసి, బిఎంటిసి బస్సులను వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ప్రతి రోజు రోడ్ల మీద వివిధ ప్రాంతాల్లోని ప్రయాణికులను తరలిస్తున్న 5,500 బస్సులు ఎన్నికల విధుల కోసం పంపించడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడుతున్నారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల కోసం కెఎస్ఆర్‌టిసి బస్సులు 3,700, బెంగళూరు సిటీలో నిత్యం సంచరిచంప 1,868 బస్సులు ఎన్నిక విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది, పోలీసులను తరలించడానికి తీసుకున్నారు. కర్ణాటకలో రెండు రోజుల పాటు కెఎస్ఆర్‌టిసికి చెందిన 46శాతం బస్సులు, బెంగళూరులోని 28శాతం బిఎంటిసి బస్సులను రెండు రోజులు ఎన్నికల విధుల కోసం తీసుకోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# పార్టీ ఎలా నడపాలో మాకు తెలుసు: పవార్ కౌంటర్

**పుణె, మే 9:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి వారసుడిని తయారు చేయడంలో శరద్ పవార్ విఫలమయ్యారంటూ ఉద్ధవ్ వర్గానికి చెందిన శివసేన చేసిన విమర్శలకు పవార్ తనదైన శైలిలో బదులిచ్చారు. అలాంటి వ్యాఖ్యలను తాము పట్టించుకోబోమంటూనే పార్టీని ఎలా నడపలో తమకు తెలుసని వ్యాఖ్యానించారు. ఈమేర విలేకరులతో ఆయన మంగళవారం మాట్లా డారు. ఎన్సీపీలో ఇటీవలి చోటు చేసుకున్న పరిణామాలపై శివసేన (ఉద్ధవ్ వర్గం) అధికారిక పత్రిక సామ్నాలో సోమవారం ఓ సంపాదకీయం వెలువడింది. పార్టీ వారసుడి ఎంపికలో ఆయన విఫలమయ్యారని పేర్కొంది. పవార్ రాజీనామా తర్వాత ఏర్పాటైన జంబో కమిటీలో బిజెపితో కలిసి వెళ్లాలనుకునే నాయకులూ సభ్యులుగా ఉన్నారని తెలిపింది. అయితే ఎన్సీపి శ్రేణుల నుంచి ఒత్తిడి కారణంగా ఆ కమిటీ పవార్‌కే మళ్లీ బాధ్యత అప్పగించాలని నిర్ణయించిందని పేర్కొంది. ఈ నేపథ్యంలో సామ్నా సంపాదకీయంపై పవార్‌ను విలేకరులు ప్రశ్నించగా ఆయన స్పందించారు. పార్టీ నాయకత్వం గురించి ఎవరో ఏదో రాస్తే పట్టించుకోవాల్సిన అవసరం లేదు. రాయడం వారి హక్కు విస్మరించడం మా పని. మేమేం



చేస్తున్నామనే విషయంలో మేం సంతృప్తిగా ఉన్నాం. పార్టీని ఎలా నడపాలో, నాయకత్వాన్ని ఎలా రూపొందించాలో మాకు తెలుసు. ఎవరో చెప్పే వాటిని పట్టించుకోం అని పవార్ వ్యాఖ్యానించారు. రాజకీయ పార్టీల మధ్య అన్ని విషయాల్లో 100శాతం పొంతన ఎప్పుడూ ఉండదని, కొన్ని విషయాల్లో భిన్నాభిప్రాయాలు ఉంటాయని అవేవీ మహావికాస్ అఘాడిపై ప్రభావం చూపవని పేర్కొన్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 1327, మృతులు 11
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,72,800

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1327 కేసులు నమోదయ్యాయి. మృతి 11 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,72,800కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,18,351మంది కోలుకోగా 22,742మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,707చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,67,595కి చేరగా,80,17,530మంది వరకు కోలుకున్నారు.1,48,538మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,01,014కి చేరింది.



# ‘కీలక మలుపు వద్ద ప్రపంచం’
## విక్టరీ డే సందర్భంగా పుతిన్ వ్యాఖ్యలు

**మాస్కో, మే 9:** రష్యాకు వ్యతిరేకంగా పశ్చిమ దేశాలు యుద్ధాన్ని ప్రారంభించాయని రష్యా అధ్యక్షుడు పుతిన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ ప్రపంచం కీలక మలుపు వద్ద ఉందని అన్నారు. మంగళవారం విక్టరీ డే సందర్భంగా మాస్కోలోని రెడ్‌స్క్వేర్ వద్ద జరిగిన పరేడ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా యేటా విక్టరీ డే’ మే 9న రష్యా ఘనంగా నిర్వహిస్తుంది. ‘ప్రస్తుతం ఈ ప్రపంచం ఒక కీలక మలుపు వద్ద ఉంది. మన మాతృభూమికి వ్యతిరేకంగా ఒక అసలైన యుద్ధాన్ని ప్రారంభించారు’ అని పుతిన్ తీవ్ర ఆరోపణలుచేశారు. ఈ యుద్ధంలో రష్యా విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మనం అంతర్జాతీయ ఉగ్రవాదాన్ని తరిమికొట్టాం. డాన్‌బాస్ ప్రాంత ప్రజలకు రక్షణగా కల్పిస్తాం. అలాగే ఉక్రెయిన్‌లో సైనిక చర్యలో భాగమై నందుకు గర్వంగా ఉంది అని అన్నారు. అంతేకాకుండా హుర్రే అంటూ పరేడ్‌లో పాల్గొన్న సైనికులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా భారీ స్థాయి సైనిక కవాతు నిర్వహించారు. గత యేడాది ఫిబ్రవరి నుంచి ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం జరుగుతోంది. రోజుల్లో ముగుస్తుందనుకున్న ఈ యుద్ధానికి యేడాది దాటింది. దీంతో ఇరువైపులా ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తున్నాయి. అయినా దీనికి ముగింపు మాత్రం కనిపించడం లేదు. ఈ సమయంలోనే ఇటీవల రష్య అధ్యక్షుడి నివాస, కార్యాలయ భవనాలున్న క్రెమ్లిన్‌పై డ్రోన్ల దాడియత్నం జరిగింది. వాటిని గుర్తించిన పుతిన్ సేన ముందుగానే ఆ డ్రోన్లను పేల్చివేసింది. ఇది ఇరువైపులా తీవ్ర వ్యాఖ్యలకు దారితీసింది. క్రెమ్లిన్ ఘటనవెనుక అమెరికా హస్తం ఉందని రష్యా ఆరోపించింది. మరోపక్కో విక్టరీ డే ముందు ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసింది.





# రాహుల్‌గాంధీకి ఢిల్లీ యూనివర్సిటీ నోటీసులు!

**న్యూఢిల్లీ, మే 9:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి ఢిల్లీయూనివర్సిటీ నోటీసులు పంపించింది. అనుమతులు లేకుండా భవిష్యత్తులో వర్సిటీ క్యాంపస్‌లోకి ప్రవేశించవద్దని నోటీసు పంపించినట్లు సీనియర్ అధికారులు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు యూనివర్సిటీ హాస్టల్‌లో కొందరు విద్యార్థులను కలుసుకోవడంపై వర్సిటీ తీవ్రంగాపరిగణించింది. మంగళ,బుధవారాల్లో ఈనోటీసులను పంపించనున్నట్లు యూనివర్సిటీ రిజిస్ట్రార్ వికాస్ గుప్తా వెల్లడించారు. ఈతరహా పర్యటనలవల్ల విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, సరైన ప్రోటోకాల్‌ను కూడా పాటించాలని, విద్యార్థులతో ముఖాముః నిర్వహించేందుకు వర్సిటీ అధికారిక ప్రోటోకాల్‌ను పాటించాలని సూచించింది. గత శుక్రవారమే రాహుల్ వర్సిటీలోని పోస్టుగ్రాడ్యుయేట్ మెన్స్ హాస్టల్‌ను సందర్శించి కొందరు విద్యార్థులతో ముఖాముః నిర్వహించి వారితోనే భోజనంచేసారు. రాహుల్‌పర్యటన అనధికారికమని ఇలాంటి పర్యటనలను సహించబోమని మేం నోటీసు జారీచేస్తామని రిజిస్ట్రార్ వెల్లడించారు. అయితే కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్‌ఎస్‌యుఐ రిజిస్ట్రార్‌చర్యలను తీవ్రంగా ఆక్షేపించింది. ప్రభుత్వ ఒత్తిడితోనే వర్సిటీ అధికారులు ఈచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తమపై ఎలాంటి వత్తిడి లేదని, క్రమశిక్షణలోభాగంగా మాత్రమే వ్యవహరిస్తామని రిజిస్ట్రార్ స్పష్టంచేసారు. రాహుల్ పర్యటన జరిగిన వెంటనే వర్సిటీ యాజమాన్యం నోటీసుబోర్డులో ఎలాంటి అక్రమ అనుమతి లేనిప్రవేశాలను ఉపేక్షించబోమని ఇలాంటివాటివల్ల విద్యార్థుల భద్రతతోపాటు వచ్చిన నాయకుని భద్రతకుసైతం ముప్పు వాటిల్లుతుందని అన్నారు.

# ప్రపంచ దేశాల్లో 68.79 కోట్లకు పెరిగిన బాధితులు
## 68.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, మే 9:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. మంగళవారం నాటికి మొత్తం 68.79 కోట్లమందికి కరోనాసోకి 68.71 లక్షలమంది చనిపోయారు. మరో 38,977 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.03 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.90 కోట్లకుపైగా కరోనా కేసులుంటే వారిలో 20.55 లక్షలమందిచనిపోయారు. మరో 6333 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.49 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2.07 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తరల మెరికా దేశాల్లో మొత్తం 12.63 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 16.30 లక్షలమందిచనిపోయారు. మరో 6267 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.21కోట్లకుపైగా నమోదుకాగామరో 25.60 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 21.69 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.45 లక్షలమందిచనిపోయారు. మరో 15,612 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13,.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,128 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

# గుజరాత్‌లో ఇప్పటికీ తెలియని 2124 మంది మహిళల ఆచూకీ

**అహ్మదాబాద్, మే 9:** గుజరాత్‌లో మొత్తం 41,621 మంది మహిళల ఆచూకీ తెలియడంలేదన్న సంచలన వార్తలతో గుజరాత్‌పోలీసుల్లోకలకలం బయలుదేరింది. ఒక ఆంగ్లపత్రిక వెలువరించిన కథనంపై ప్రభుత్వానికి మద్దతుగా పోలీస్‌శాఖ రక్షణగా నిలుస్తూ ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకి గుర్తించామని, వారు తిరిగి వచ్చినట్లు ప్రకటించింది. అయితే 2124 మంది మహిళల ఆచూకీ ఇప్పటికీ మిస్టరీగానే ఉందని, పోలీసులు వారి ఆచూకీని గుర్తించలేనిపరిస్థితి నెలకొందని వెల్లడించింది. రాష్ట్రప్రభుత్వం ఇప్పటికీ 2021, మరియు 2022 సంవత్సరాల మహిళల మిస్సింగ్ డేటాను ప్రకటించలేదు. 2016 నుంచి 2020 మధ్యకాలంలో మొత్తం 41,621 మంది మహిళలు అదృశ్యం అయ్యారని, వారిలో ఇప్పటివరకూ 39,497 మంది ఆచూకిని గుర్తించామని పోలీసులు ప్రకటించారు. వారందరినీ కూడా వారి కుటుంబాలతో కలిపామన్నారు. కుటుంబ కలహాలు, లేవదీసుకుపోవడం, పరీక్షల్లో ఫెయిల్ కావడం వంటి అంశాలతోనే ఎక్కువమంది మహిళల ఆచూకీ లభించడంలేదన్నారు. జాతీయ క్రైమ్‌రికార్డుల బ్యూరో డేటాప్రకారం 2016లో 7105మంది, 2017లో 7712 అలాగే 2018లో 9246, 2019సంవత్సరంలో 9268 మంది మహిళలు అదృశ్యం అయినట్లు ప్రకటించింది.

# కెనడా, చైనా మధ్య దౌత్యయుద్ధం
## టొరంటో రాజకీయాల్లో బీజింగ్ జోక్యం !

**బీజింగ్, మే 9:** చైనా, కెనడా మధ్య సంబంధాలు నానాటికి దిగజారుతున్నాయి. ఇరు దేశాలు దౌత్యయుద్ధానికి దిగుతున్నాయి. తమ దేశానికి చెందిన ఎంపిపై నిఘా పెట్టారనే ఆరోపణలతో చైనా దౌత్యవేత్తను కెనడా బహిష్కరించగా, డ్రాగన్ అందుకు ప్రతీకారం తీర్చుకుంది. షాంఘైలోపని చేస్తున్న కెనడా దౌత్యవేత్తను చైనా బహిష్కరించింది. ఝావోవెయ్ బహిష్కరణను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చైనా విదేశాంగ శాఖ ప్రకటించింది. టోరంటో చర్యకు ప్రతిగా షాంఘైలోని కెనడా కాన్సులేట్ జనరల్‌లో రాయబారిగా పని చేస్తున్న జెన్నీఫర్ లిన్ లాలోండేను బహిష్కరించింది. మే 13లోగా తమ దేశాన్ని విడిచి వెళ్లాలని జెన్నీఫర్‌ను చైనా ప్రభుత్వం ఆదేశించింది. చైనా, కెనడా మధ్య సంబంధాలు ఇటీవలి కాలంలో ఎన్నడూ లేనంతగా దిగజారుతున్నాయి. కెనడాలో చైనా ప్రాబల్యం పెరుగుతుండటం పట్ల ఆందోళనలు తలెత్తుతున్నాయి. కెనడాలో 2019,2021ల్లో జరిగిన ఎన్నికల్లో జోక్యం చేసుకునేందుకు చైనా ప్రయత్నించిందనే ఆరోపణల పట్ల జనం ఆగ్రహం వ్యక్తం చేశారు. లాలోండేను బహిష్కరిస్తామని బీజింగ్ ప్రకటించిన కొద్ది గంటలకే విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి కెనడా ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కెనడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తమ దేశం దృఢంగా, బలవంతంగా ప్రతిస్పందిస్తుందని హెచ్చరించారు. కెనడా మీడియా, కొంతమంది రాజకీయ నాయకులు తప్పుడు సమాచారాన్ని రూపొందించారని ఆరోపించారు. ప్రతిపక్షానికి చెందిన చట్టసభ సభ్యుడు మైకెల్ చోంగ్‌తో పాటు చైనాలోని ఆయన బంధువులను చైనా దౌత్యవేత్త లక్ష్యంగా చేసుకునేందుకు ప్రయత్నాలు చేశారని కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ గుర్తించింది. దీనిపై స్పందించాలని కెనడా ప్రభుత్వంపై ప్రజల నుంచి ఒత్తిడి తీవ్రమైంది. దీంతో ఝావోను కెనడా తమదేశం నుంచి బహిష్కరించింది. ఉయ్ఘుర్ ముస్లింల పట్ల చైనా వ్యవహరిస్తోన్న తీరును ఖండిస్తూ చోంగ్ కెనడా పార్లమెంట్‌లో ఓ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి ఆయన్ను లక్ష్యంగా చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయి. తమ అంతర్గత వ్యవహారాల్లో ఏ విధంగాను విదేశీ జోక్యాన్ని సహించబోమని కెనడా విదేశాంగ మంత్రి మెలనీ జోలే వ్యాఖ్యానించారు. దౌత్యవేత్తలు ఎవరైనా ఇలాంటి ప్రవర్తనను కనబరిస్తే వారిని వెనక్కి పంపిస్తామని హెచ్చరించారు. కాగా కెనడాలో రాజకీయ జోక్యం ఆరోపణలు చైనా మరోసారి ఖండించింది. చైనా, కెనడా సంబంధాలు గత కొన్నేళ్లుగా క్షీణిస్తున్నాయి. 2018లో చైనాకు చెందిన మహిళా వ్యాపారవేత్త మెంగ్ వాంఝౌను కెనడా అరెస్ట్ చేయగా అందుకు ప్రతిగా చైనా ఇద్దరు కెనడీయులను అదుపులోకి తీసుకుంది. మాజీ దౌత్యవేత్త కోవ్రిగ్, వ్యాపారవేత్త అయిన మైఖెల్ స్పావోర్‌ను చైనా తిరిగి వెళ్లడానికి 2021లో అనుమతిచ్చింది. కెనడాలో భారీ సంఖ్యలో చైనా సంతతి ప్రజలు నివసిస్తున్నారు. వీరి సాయంతో తమ రాజకీయాల్లో చైనా జోక్యం చేసుకుంటోందని ఆరోపణలు తలెత్తుతున్నాయి. చైనా జోక్యం పెరుగుతుండటం కెనడా ప్రభుత్వానికి, ప్రధాని జస్టిస్ ట్రూడోకు సంకటంగా మారింది.

# ఒక్క మామిడి పండు ధర రూ.1900 - జపాన్‌లో ప్రకృతి సాగుతో కొత్త మామిడి

**టోక్యో, మే 9:** మామిడి ఉత్పత్తిలో జపాన్‌రైతు కొత్తచరిత్ర సృష్టించాడు. మైనస్ 8 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండే వాతావరణంలో మామిడిని పండించి అందరి దృష్టి తనవైపు తిప్పుకోగలిగాడు. హక్కైడో ద్వీపంలోనితోకచి ప్రాంతానికి చెందిన హిరోయుకి నకగావా అనేరైతు 2011నుంచి మామిడిసాగుచేస్తున్నారు. గడ్డకట్టే చలి వాతావరణంలో గ్రీన్‌హౌస్ లోపల 36 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండేలా ఏర్పాట్లుచేసి మామిడితోటలు పెంచాడు. అక్కడ పండిన ఒక్కొక్క పండును ప్రస్తుతం 230 డాలర్లకు విక్రయిస్తున్నాడు. అంటే భారత కరెన్సీలో 19వేల రూపాయలు అన్నమాట. సుస్థిర వ్యవసాయంలో ఆతడుచేసిన ప్రయోగం ఒక్కరోజున ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన మామిడిని ఉత్పత్తిచేస్తుందని భావించలేదు. ఒక పెట్రోలియం కంపెనీని నడిపిన నకగావా తాను వ్యవసాయం చేస్తానంటే ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. హక్కైడోలో నేను ప్రకృతిసహజమైన ఉత్పత్తులనే సృష్టించాలని నిర్ణయించినట్లు చెప్పాడు. మియాజాకి దక్షి ప్రిఫెక్చర్‌కు చెందిన మరొక మామిడిరైతు మార్గదర్శకత్వంలో శీతాకాలంలో మామిడి పండించడంకూడా సాధ్యమేనని నిరూపించాడు. నోరావర్క్స్ జపాన్ పేరుతో స్టార్టప్ వ్యవసాయ క్షేత్రాన్ని స్థాపించి తన మామడిబ్రాండ్‌నుహకుగిన్ నో తైయోగా అంటే మంచుసూర్యడు బ్రాండ్‌గా మార్చి పండించాడు. నకగావా సాగురహస్యం మంచు వేడినీటి బుగ్గలు రెండు సహజవనరులను మాత్రమే వినియోగించాడు. శీతాకాలంలో మంచును నిల్వచేసి వేసవిలో తన గ్రీన్‌హౌస్‌లను చల్లబరిచేందుకు ఉపయోగిస్తున్నాడు. దీనివలన లపండ్లు ఆలశ్యంగా పక్కావనికి వస్తాయి. గ్రీన్‌హౌస్‌ను వేడిచేయడానికి సహజమైన వేడినీటి బుగ్గలు ఉపయోగిస్తాడు. సీజన్‌లో సుమారు ఐదువేల మామిడి పండ్లనుపండిస్తున్నట్లు తెలిపాడు. 2014లో ఇసేటాన్ డిపార్టుమెంటల్‌స్టోర్‌లో తన మామిడిపండును ప్రదర్శనకు ఉంచితే 400 డాలర్లకు అమ్ముడుపోయిందని, ఒక్క మామిడిపండుకు కళ్లుచెదిరే ధర పతాక శీర్షికలకు ఎక్కి అందరి దృష్టిని ఆకర్షించింది. ఇపుడు నకాగవా క్లయింట్లలో మామిడిపువ్వులకేకులలో పండ్లను ఉపయోగించే ఆసియాస్ బెస్ట్ ఫిమెల్‌చెఫ్ నాట్సుకో షోజి వంటి రెస్టారెంట్‌లు కూడా ఉన్నాయి.



విదేశాల్లోకూడా వందలాదికస్టమర్లు ఉన్నారు. హాంకాంగ్‌లోన్ఇ సిటీసూపర్ వంటి అత్యాధునిక రిటైలర్లకు తన మామిడి పండ్లను ఆయన సరఫరాచేస్తున్నాడు. శీతాకాలంలో వ్యవసాయం వల్ల ఆయన ఊహించని విధంగాప్రనయోజనాలు పొందుతున్నట్లు తెలిపాడు. మామిడి టీకోసం ఒక ప్రముఖ కంపెనీ లుపిసియా తనను సంప్రదించిందని నకగవా చెప్పాడు. శీతాకాలంలో టోకాచిని పండ్ల ఉత్పత్తికేంద్రంగా మార్చేందుకు స్థానిక ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందించడానికి అదేపద్ధతిని ఉపయోగించి ఇతర ఉష్ణమండల ఉత్పత్తులనెంచాలని లక్ష్యంగాపెట్టుకున్నాడు. వెచ్చని వాతావరణంలో వృద్ధిచెందడానికిప్రసిద్ధిచెందిన పండ్లను సాగుచేయాలని నిర్ణయించాడు.



# భద్రం బికేర్‌ఫుల్‌బ్రదరూ!

## కోహ్లీకి రవిశాస్త్రి హెచ్చరిక

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి కీలక హెచ్చరికలుచేసాడు. మైదానంలో జాగ్రత్తగా ఉండాలని సూచించాడు. కెమేరాలన్నీ కోహ్లీచుట్టూనే ఉంటాయని, డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లేవరకూ జాగ్రత్తగా నడుచుకోవాలన్నాడు. ఐపిఎల్ 2023సీజన్‌లోభాగంగా లక్నో సూపర్‌ఘెయింట్స్‌తోజరిగిన మ్యాచ్ అనంతరం కోహ్లీ గౌతమ్ గంభీర్‌ల వాగ్యుద్ధం వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈసంఘటనపై కోహ్లీ, ధోనీఇలకు కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నా, మహేంద్రసింగ్‌దోనీకి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆతను పక్కాప్రొఫెషనల్. ధోనీ ఎక్కడుంటే అక్కడ కెమేరాలు ఉంటాయన్న అంశం ఆతనికి బాగా తెలుసు. క్రికెట్ రంగానికి ఆతడుచేసిన సేవలకు దక్కిన గుర్తింపు అది. సచిన్‌టెండూల్కర్‌కూడా అంతే సచిన్ ఎక్కడుంటే కెమేరాలన్నీ అటువైపే తిరుగుతాయి. ఈ ఇద్దరిలాగే కోహ్లీకూడా ఈ విషయం గుర్తించాలి. ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలని రవిశాస్త్రిసూచించాడు. మ్యాచ్ అయిపోయాకా కూడా కెమేరాలన్నీ తనవైపే ఉన్నాయన్నది గుర్తిస్తే చాలు. మన మాటలు చేతలు అదుపులో ఉంటాయి. కెమేరాలద్వారామనం జనాల మనసులు గెలుచుకోవచ్చు. ఎందరికో ఆదర్శంగా మారవచ్చని తెలిపాడు. అలాగే ఒక్కరోజులోనే విలన్‌గా కూడా మారవచ్చని కాబట్టి కోహ్లీ జాగ్రత్తపడితే బెటర్ అన్నాడు.

# ధోనీ వచ్చే ఐపిఎల్‌లో కూడా ఆడటం ఖాయం: సురేష్ రైనా



**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఈ ఏడాదే ఐపిఎల్‌కి రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కొన్నిరోజులుగా అందుతున్న ఊహాగానాలపై ఆతనికి అత్యంత సన్నిహితుడు అయిన క్రికెటర్ సురేష్‌రైనా అసలు వాస్తవం బయటపెట్టాడు. ధోనీ వచ్చే ఏడాదికూడా ఐపిఎల్‌లో ఆడతాడని ధీమా వ్యక్తంచేసాడు. ఇటీవలే చెన్నైలోని చేపాక్‌స్టేడియంలో ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్ ఢీకొట్టింది. చెన్నై విజయం సాధించగా ఆ మ్యాచ్‌కి కామెంటేటర్‌గా రైనా వ్యవహరించాడు. ధోనీతోకలిసి చేపాక్ స్టేడియంలోరైనా మాట్లాడుతూ కనిపించాడు. ఆ టైమ్‌లో ధోనీ తన రిటైర్మెంట్‌గురించి చెప్పిన వ్యాఖ్యల్ని రైనా బహిర్గతంచేసాడు. ఐపిఎల్ టైటిల్ గెలిచిన తర్వాత మరో ఏడాదికూడా తాను ఐపిఎల్ ఆడతానని ధోనీ నాతో చెప్పాడు. ధోనీ మంచి ఫిట్‌నెస్‌తో కనిపిస్తున్నాడు. అలాగే చెన్నై టీమ్ కాంబినేషన్‌కూడా బాగుంది. అన్నింటికీ మించి చాలామంది ఆటగాళ్లు ధోనీనుంచి చాలా అంశాలను నేర్చుకుంటున్నారని కానీ ఆతని శరీరం ఏమేరకు సహకరిస్తుందనేదానిపై ఐపిఎల్ భవిష్యత్తు ఉంటుందని, తాను ధోనీతో మాట్లాడిన తర్వాత అర్థమయింది ఏమిటంటే కచ్చితంగా మరో ఏడాది ఐపిఎల్‌లో ఆడతాడని రైనా తెలిపాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన చెన్నై జట్టు ఆరుమ్యాచ్‌ల్లో విజయం సాధించింది. నాలుగుమ్యాచ్‌ల్లో ఓటమి పాలుకాగా ఒక మ్యాచ్‌వర్షం కారణంగా ఫలితం రాలేదు. 13 పాయింట్లతో సిఎస్కే పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో ఉంది. వచ్చే మ్యాచ్‌ను ఢిల్లీకేపిటల్స్‌తో బుధవారం చెన్నైలో ఆడుతుంది.



# గంభీర్ పెద్దమనసు వెల్లడించిన రాహుల్‌శర్మ

**న్యూఢిల్లీ:** ఆర్సీబీ కెప్టెన్‌తో జరిగిన ఘర్షణతో వార్తల్లోకెక్కిన లక్నోజట్టు మెంటార్ గౌతమ్‌గంభీర్ పెద్దమనసు కూడా ఇటీవల వార్తల్లోకి వచ్చింది. గౌతమ్ గంభీర్ తమ కుటుంబానికిచేసిన సాయాన్ని భారత మాజీ క్రికెటర్ రాహుల్‌శర్మ వెల్లడించాడు. గతనెల తనకు ఎంతోకష్టంగా గడిచిందని, మా అత్తకు బ్రెయిన్ హ్యామరేజి వచ్చిందని, తనపరిస్థితి విషమంగా మారిందని, కష్టకాలంలో గంభీర్ అన్న సాయం చేసాడని వెల్లడించాడు. తక్కువసమయంలోనే బెస్ట్ న్యూరాలజిస్ట్ ఆసుపత్రిని అందించారని, మా అత్తకు విజయవంతంగా సర్జరీ జరిగిందని ఆమె ఇపుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని వివరించాడు. గౌతమ్ గంభీర్‌కు ఆయన పిఎ గౌరవ్ అరోరాకు ధన్యవాదాలని ఎంతోజాగ్రత్తగాచూసిన గంగారాం ఆసుపత్రికి వారిసి బృందికి ధన్యవాదాలని, శ్రద్ధతో చికిత్స అందించిన డాక్టర్ మనీష్ చుగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలని రాహుల్‌శర్మ వెల్లడించాడు. తనభార్య అత్తతోకలిసి దిగినఫోటోలను కూడా తన పోస్టులో షేర్‌చేసాడు.

# ప్లే ఆఫ్స్ రేసుకోసం పోటాపోటీ

## నేడు చేపాక్‌లో సిఎస్కే వర్సెస్ ఢిల్లీకేపిటల్స్



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరువగా ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. ఢిల్లీకేపిట ల్స్‌తో బుధవారం చెన్నై చేపాక్‌లో జరిగే మ్యాచ్‌లో ధోనీ సేన గట్టిపో టీ ఇచ్చేందుకు సిద్ధం అవుతోంది. వరుసగా రెండు ఓటముల తర్వాత ముంబయి ఇండియన్స్‌పై మంచి విజయం సాధించిన చెన్నై ఆరువిజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండోస్థానంలో ఉంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే చెన్నై చివరిమూడు మ్యాచ్‌ల్లోరెండింటిలో గెలవాలి. ఈనేప థ్యంలోనే ఢిల్లీకేపిటల్స్‌ను ఎలాగైనా ఓడించాలని ఆజట్టు భావిస్తోంది.

మరోవైపు వరుస పరాజయాల తర్వాత పుంజుకున్న ఢిల్లీ నాలుగు విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో చివరిస్థానంలో నిలిచింది. ప్లే ఆఫ్స్‌రేసులో నిలవాలంటే ఆ జట్టుప్రతిమ్యాచ్ గెలవాల్సిందే. ఈమ్యా చ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలాగే సిఎస్కే జట్టు కాంబినేషన్‌పైనా చర్చ సాగుతోంది. మోకాలి గాయంతో జట్టుకు దూరం అయిన బెన్ స్టోక్స్ ఫిట్ అయ్యాడని అంచనా. స్టోక్స్ నెట్‌ప్రాక్టీస్ సెషన్‌కు సంబం ధించిన ఫోటోలు, విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే బెన్‌స్టోక్స్ జట్టులోకి తీసుకుంటే ఎవరిని పక్కనపెట్టాలనేది సిఎస్కేకు తలనొప్పిగా మారింది. బ్యాటింగ్‌కోచ్ మైక్ హస్సీకూడా ఇదేభావనతో ఉన్నాడు. బెన్‌స్టోక్స్ ఫిట్ అయినా ఆతడు బెంచ్‌కే పరిమితం అయ్యే ఛాన్స్ ఎక్కువ ఉంది.

తుదిజట్టులో ఆడుతున్న మోయిన్ ఆలీ, మతీష పతిరణ, మహేశ్ తీక్షణ, మిచెల్‌శాంట్నర్‌లు అద్భుతంగా రాణిస్తుండ టంతో బెన్‌స్టోక్స్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్‌లేదు. అలాగే ఈమ్యాచ్ లో అదనపు స్పిన్నర్‌తో బరిలోకి దిగుతోంది. సూపర్‌ఫామ్‌లో ఉన్న బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంట ఇమార్పులు ఉండే అవకాశం లేదు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అంబటిరాయుడు, తుషార్‌దేశ్‌పాండేలు ఉన్నారు. ముందుగా బౌలింగ్‌చేస్తే తుషార్‌దేశ్‌పాండే, బ్యాటింగ్‌చేస్తే అంబటి రాయుడు బరిలోకి వస్తారు. తుదిజట్టుపరంగా దేవాన్ కాన్వే, రుతురాజ్‌గైక్వాడ్, అజింక్యా రహానే, అంబటిరాయుడు, శివమ్‌దూబే, మొయిన్ ఆలీ, రవీంద్రజడేజా, మహేంద్రసింగ్‌ధోనీ, దీపక్‌చాహర్, మహీశ్‌తీక్షణ, మహీశ్‌పతిరణలుంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా తుషార్‌దేశ్ పాండే ఉంటాడని అంచనా.

# స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ స్వదేశానికి పయనం



**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌కు గట్టిషాక్ తగిలింది. ఆజట్టు స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ ఐపిఎల్ 16 సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఆర్చర్ ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో స్వదేశానికి తిరుగుముఖం పట్టాడు. ఆతడి స్థానంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ క్రిస్ జోర్డాన్‌ను జట్టులోకి తీసుకుంటున్నట్లు ముంబయి ఇండియన్స్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించింది. క్రిస్ జోర్డాన్‌తో ముంబయి రెండుకోట్లకు ఒప్పందం చేసుకుంది. అయితే ఈసీజన్‌లో ఆర్చరన ఆశించినమేకు రాణించలేకపోయాడు. ఐదు మ్యాచ్‌లు ఆడి 9.50 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. 2016లో ఐపిఎల్ అరంగేట్రంచేసిన క్రిస్ జోర్డాన్ వివిధ సీజన్లలో ఆర్సీబీ సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్‌కింగ్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్ల తరపున ఆడాడు. మొత్తం 28 మ్యాచ్‌లు ఆడి 9.32 ఎకానమితో 27 వికెట్లుతీసాడు. ముంబయి ఇండియన్స్‌పరంగా ఈసీజన్‌లో ఇప్పటివరకూ 10 మ్యాచ్‌లు ఆడ ఇఐదు విజయాలు ఐదు ఓటములతో పాయింట్లపట్టికలో ఎనిమిదోస్థానంలో ఉంది.


# భారత్ స్టాక్ మార్కెట్లలోకి రష్యా ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, మే 9:** ఉక్రెయిన్‌పై దాడి అనంతరం రష్యాపై అమెరికా, ఐరోపాలు ఆంక్షలు విధించడంతో, రష్యా ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు భారత స్టాక్ మార్కెట్ల వైపు అడుగులు వేస్తున్నారు. రష్యాకు చెందిన రెండు సంస్థలు సెబి నుంచి 3 విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పిఐ) లైసెన్సులు పొందడం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఎఫ్‌పిఐలుగా సెబి వద్ద నమోదైన ఈ సంస్థలు మాస్కో కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఆల్ఫా కేపిటల్ మేనేజ్‌మెంట్ కంపెనీ కేటగిరి-1, కేటగిరి-2 విభాగాల్లో, సెవోలాడ్ రోజనోవ్ కేటగిరి-1 విభాగంలో నమోదైనట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీస్ వద్ద లభ్యమవుతున్న గణాంకాల ఆధారంగా తెలుస్తోంది. పైగా వీటికి జారీచేసిన లైసెన్సులు మూడేళ్ల పాటు అంటే 2026 ప్రారంభం వరకు చెల్లుబాటు కానున్నాయి. కాగా భారత్‌లో పెట్టుబడుల కోసం రష్యా ఇన్వెస్టర్లు ఎఫ్‌పిఐ మార్గాన్ని ఎంచుకోవడం ఇదే మొదటిసారి. సాధారణంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మార్గానికే వీళ్ల ప్రాధాన్యమిస్తుంటారు. పెట్టుబడులు పెట్టేందుకు భారత మార్కెట్ల వైపు రష్యా ఇన్వెస్టర్లు దృష్టిసారిస్తుండడం, కొత్త ఆర్థిక పరిణామాలకు దారి చూపొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డాలరుకు ప్రత్యామ్నాయ కరెన్సీపై విస్తృతంగా చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో రష్యా ఇన్వెస్టర్లు, సంస్థలు భారత కేపిటల్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టేందుకు యోచన చేస్తుండడాన్ని కూడా అదే కోణంలో చూడాల్సి ఉంటుందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ముఖ్య పెట్టుబడుల వ్యూహకర్త వి.కె.విజయకుమార్ చెబుతున్నారు. పెట్టుబడుల పరంగా భౌగోళిక వైవిధ్యం ఉండడం కూడా భారత్‌కు మంచిదేనని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే అదానీ షేర్లలో ఎఫ్‌పిఐలు పెట్టుబడుల వ్యవహారం తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వెల్లడి నిబంధనలను సెబి మరింత కఠినం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.



# బెంగళూరులో ఫాక్స్‌కాన్ స్థల సేకరణ

**బెంగళూరు, మే 9:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ బెంగళూరు శివారులో పెద్ద మొత్తంలో స్థలాన్ని కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని కంపెనీ లండన్ స్టాక్ ఎక్సేంజీకి తెలియచేసింది. చైనా వెలుపలకు తయారీ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఫాక్స్‌కాన్ భారత్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయం విదితమే. ఆపిల్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను చేపడుతున్న ప్రధాన కంపెనీల్లో ఫాక్స్‌కాన్ ఒకటి. ప్రస్తుతం ఈ కంపెనీ కార్యకలాపాలు చైనాలో కేంద్రీకృతమై ఉన్నాయి. కానీ అక్కడ తలెత్తిన వివిధ సమస్యల వల్ల తయారీని ఇతర దేశాలకు విస్తరిస్తోంది. భారత్‌లో వ్యాపార విస్తరణకు అపార అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్న ఆపిల్ కూడా ఇక్కడి మార్కెట్‌పై దృష్టిసారించింది. బెంగళూరు ఎయిర్ పోర్టుకు సమీపంలో ఉన్న దేవణహళ్లి ప్రాంతంలో 1.2 మిలియన్ చదరపు మీటర్ల స్థలాన్ని ఫాక్స్‌కాన్ కొనుగోలు చేసింది. దీని కోసం అనుబంధ సంస్థ ఫాక్స్‌కాన్ హాన్ హాయ్ టెక్నాలజీ ఇండియా మెగా డెవలప్‌మెంట్ దాదాపు రూ.300 కోట్లు చెల్లించినట్లు తెలిసింది. మరోవైపు వియత్నాంలోనూ ఫాక్స్‌కాన్ 4,80,000 చదరపు మీటర్ల స్థలం కొనుగోలు చేసింది. త్వరలోనే రాష్ట్రంలో కొత్త తయారీ కేంద్రంలో ఆపిల్ తమ ఐఫోన్లను తయారు చేయనుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మార్చిలో ప్రకటించిన విషయం విదితమే.



# వాణిజ్యం

# గో ఫస్ట్‌పై కేంద్ర మంత్రి క్లారిటీ..

**ముంబై, మే 9:** డబ్బు కొరతతో నేలకొరిగిన గోఫస్ట్ విహంగాలను తిరిగి గాల్లోకి తీసుకొచ్చేందుకు వాడియా గ్రూప్ ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ప్రభుత్వం నుంచి ఏ చిన్న సాయం అందినా తాము తిరిగి సేవలను పునరుద్ధిస్తామని కంపెనీ సిఇఒ ఇటీవల ధీమాగా తెలిపారు. అయితే ఎయిర్‌లైన్ ఆశలు అడియాశలుగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈవ్యవహారంపై కేంద్ర సహాయమంత్రి వికె సింగ్ తాజాగా స్పందించారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీతో ఇంజిన్‌ల సరఫరా సమస్యను పరిష్కరించే వరకు నగదు కొరతతో ఉన్న గోఫస్ట్ ఎయిర్ లైన్స్‌కు ప్రభుత్వం బెయిలౌట్ చేసే అవకాశం లేదని వెల్లడించారు. నగదు కొరతతో విమాన సేవలను అకస్మాత్తుగా రద్దు చేస్తున్నట్లు కంపెనీ గతవారం ప్రకటిస్తూ స్వచ్ఛందంగా దివాలా కోసం ఎయిర్‌లైన్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. కంపెనీ ఎదుర్కొంటున్న తాజా పరిస్థితులకు ఇంజిన్-మేకర్ ప్రాట్ అండ్ విట్నీని నిందించింది. లోపభూయిష్ట ఇంజిన్‌ల కారణంగా 54 ఎయిర్‌బస్ ఎ320 నోయిస్ విమానాల్లో 50శాతం గ్రౌండింగ్ అయ్యాయని గో ఫస్ట్ ఆరోపించింది. ఈ సంక్షోభ సమయంలో విమానాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు లీజర్లు కోర్టును ఆశ్రయించినందున ఎయిర్‌లైన్ దివాలా పిటిషన్‌పై ఉత్తర్వులు జారీచేయాలని గో ఫస్ట్ లాయర్లు ట్రిబ్యునల్‌కు తెలిపారు. ఈ వివాదం కొనసాగుతుండగా విమాన టిక్కెట్ల విక్రయాన్ని కంపెనీ వెంటనే నిలిపివేయాలని డిజిసిఎ కంపెనీకి నోటీసులు జారీచేసింది. అయితే గోఫస్ట్ విమానాలను త్వరగా తిరిగి ప్రారంభించలేక పోతే కంపెనీ తన స్లాట్లను కోల్పోవచ్చని తెలుస్తోంది.




# హెచ్‌ఎస్‌బిసి బ్యాంకుపై ఆర్‌బిఐ భారీ జరిమానా..

**న్యూఢిల్లీ, మే 9:** నిబంధనలు పాటించని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపిస్తూ ఉంటుంది. ఇటీవల కొన్నింటిపై అపరాధ రుసుము విధించగా, మరికొన్నింటి లైసెన్సులు రద్దుచేసింది. తాజాగా హెచ్‌ఎస్‌బిసికి కేంద్ర బ్యాంకు వాత పెట్టింది. ఈ మేరకు భారీగా ఫైన్ కట్టాలని ఆదేశించింది. భారతీయ నిబంధనలను పాటించనందుకు హెచ్‌ఎస్‌బిసిపై రూ.1.73 కోట్ల జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సేవల్లో లోపాలపై ఆధారపడి ఈ చర్య తీసుకున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. మార్చి 31, 2021 నాటికి ఆ బ్యాంకు ఆర్థిక స్థితి, రిస్క్ అసెస్‌మెంట్ రిపోర్ట్ తయారు చేసేందుకు జరిపినప్పుడు దీనిని గుర్తించినట్లు పేర్కొంది. బకాయిలు లేని వివిధ క్రెడిట్ కార్డులకు సంబంధించి మొత్తం నాలుగు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు హెచ్‌ఎస్‌బిసి తప్పుడు సమాచారం అందించినట్లు ఆర్‌బిఐ గుర్తించింది. తద్వారా రిజర్వ్ బ్యాంకు నిబంధనలను అతిక్రమించినందుకు ఈ బ్యాంకుపై చర్యలకు ఉపక్రమించింది. దీని గురించి లోతైన దర్యాప్తు కోసం బ్యాంకుకు నోటీసు కూడా ఇచ్చినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సిఐసి నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎందుకు జరిమానా విధించకూడదో కారణం చెప్పాలని హెచ్‌ఎస్‌బిసికి ఆర్‌బిఐ నోటీసులు పంపింది. అందుకు అది ఇచ్చిన సమాచారం, వ్యక్తిగత విచారణ సమయంలోని మౌఖిక సమర్పణలను పరిగణలోని తీసుకున్న తర్వాత, నగదు పెనాల్టీ విధించాలని నిర్ధారణకు వచ్చింది.




# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నానికి ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి మళ్లాయి. మరోవైపు ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్ వంటి దిగ్గజ షేర్లు నష్టపోవడం కూడా మార్కెట్లను కలవరపెట్టింది. చివరికి సెన్సెక్స 2.92 పాయింట్ల స్వల్ప నష్టంతో 61,761.33 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 1.55 పాయింట్ల స్వల్ప లాభంతో 18,265.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఐసిఐసిఐబ్యాంకు, సన్ ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భవిష్యత్తు వృద్ధిపై మెరుగైన అంచనాల నేపథ్యంలో జిందాల్ పాలీ ఫిల్మ్స్ లిమిటెడ్ షేరు ఇంట్రాడేలో రూ.740 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 9.63 శాతం పెరిగి రూ.696.75 వద్ద నిలిచిందిద. గణేశ్ హౌసింగ్ కార్పొరేషన్ బోర్డు ఒక్కో షేరుపై రూ.2.40 డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో కంపెనీ షేరు 8శాతం వరకు పెరిగింది. చివరికి ఎన్‌ఎస్‌ఇలో 4.41 శాతం పెరిగి రూ.362.00 వద్ద నిలిచింది.



# లింక్డ్‌ఇన్ 716 మంది తొలగింపు

**ముంబై, మే 9:** అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితులు చాలా డైనమిక్‌గా మారాయి. మైక్రోసాఫ్ట్ యాజమాన్యంలోని జాబ్స్ సెర్చ్ యాప్ లింక్డ్‌ఇన్ తాజాగా ఉద్యోగుల తొలగింపును ప్రకటించింది. జాబ్ సెర్చ్ దిగ్గజం లింక్డ్‌ఇన్ దాదాపు 716 మంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించింది. ఇదేసమయంలో అమెరికాకంపెనీ చైనా-ఫోకస్డ్ జాబ్ అప్లికేషన్‌ను మూసివేయడానికి సిద్ధమైంది. బలహీనపడుతున్న ప్రపంచ ఆర్థిక దృక్పథం, డిమాండ్ తగ్గుదల మధ్య తాజా నిర్ణయం వెలువడింది. లింక్డ్‌ఇన్‌లో దాదాపు 20వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. గతసంవత్సరం ప్రతి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం పెరిగినప్పటికీ, దాని మాతృసంస్థ మైక్రోసాఫ్ట్‌తో సహా కార్మికులను తొలగించడంలో ప్రధాన సాంకేతిక సంస్థల హోస్ట్‌లోచేరింది. ఇది దాదాపు 3.5 శాతం ఉద్యోగాల కోతలకు దారి తీసింది. కార్యక్రమాలను క్రమబద్ధీకరించడంతో పాటు నిర్ణయాలు వేగవంతం చేసేందుకు తగిన రూట్ ఏర్పాటు చేస్తామని సిఇఒ ర్యాన్ రోస్లాన్స్కి ఉద్యోగులకు లేఖ ద్వారా తెలిపారు.

# మ్యాన్‌కైండ్ ఐపిఒ భేష్..

**ముంబై, మే 9:** చాలా కాలంగా మార్కెట్లలో మంచి ఐపిఒ కోసం ఎదురు చూసిన ఇన్వెస్టర్లకు మంచి కాలం వచ్చింది. ప్రఖ్యాత దేశీయఫార్మా సంస్థ మ్యాన్ కైండ్ ఐపిఒ మంగళవారం స్టాక్‌మార్కెట్లోకి అడుగు పెట్టింది. మ్యాన్ కైండ్ ఫార్మా ఐపిఒలో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు మంచి రాబడులను పొందారు. ఈ స్టాక్ బిఎస్‌ఇలో రూ.1300 వద్ద లిస్ట్ అయింది. అంటే షేర్లు మార్కెట్లో దాదాపు 20శాతం ప్రీమియం ధరకు ట్రేడింగ్ ప్రారంభించాయి. మధ్యాహ్నం సమయంలో స్టాక్ ధర రూ.1,375 వద్ద ఉంది. అలాగే ఇంట్రాడేలో గరిష్ట ధర రూ.1,414కు చేరింది. ఐపిఒ ప్రైస్ బ్యాంక్ గమనిస్తే ఒక్కో షేరు ధర రూ.1,026 నుంచి రూ.1,080గా ఉంది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఒక్కో షేరుపై ఐపిఒలో స్టాక్స్ పొందిన ఇన్వెస్టర్లు రూ.295 లాభం పొందారు. దీనికి ముందు 2020లో గ్లాండ్ ఫార్మా కంపెనీ రూ.6,480 కోట్ల ఐపిఒ ఫ్లోట్ చేయగా, ఆ తర్వాత ఫార్మా రంగంలో వస్తున్న అతిపెద్ద ఐపిఒగా మ్యాన్ కౌండ్ నిలిచింది. ముఖ్యంగా అర్హత కలిగిన సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి బలమైన ప్రతిస్పందన లభించడంతో ఐపిఒ విజయవంతం అయింది. దాదాపు 50 రెట్లు అధికంగా బిడ్డింగ్ జరిగింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.4,326 కోట్లను సమీకరించింది. ఈ ఐపిఒలో సిపిపిఐబి, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, గోల్డ్‌మన్ శాచ్స్, ఫిడిలిటీ, బ్లాక్‌రాక్, జిఐఎస్, నోమురా వంటి 16 మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ ఫార్మా ఐపిఒలో ఆసక్తిని కనబరిచాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.

# విశ్వనగరంగా ముందుకు దూసుకెళ్తోన్న హైదరాబాద్



## రూ. 985కోట్ల ఖర్చుతో స్ట్రాటజిక్ నాలా అభివృద్ధి కార్యక్రమం
## అత్యాధునిక వసతులున్న వైకుంఠధామాన్ని ప్రారంభించిన ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్
## అద్భుతమంటూ అధికారులకు ప్రశంసలు

**హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరం విశ్వ నగరంగా మరింత అభివృద్ధి చెందుతున్నదని, ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్‌తో భాగ్యనగర అభివృద్ధి మరింతగా కొనసాగుతోందని ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారాకరామారావు అన్నారు. మంగళ వారం కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్ పరిధిలోని ధనియాల గుట్టలో నూతనంగా నిర్మించిన వైకుంఠధామం (శ్మశాన వాటిక)ను మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. సుందరంగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన వైకుంఠధామంలోని ప్రతి ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన ప్రసంగించారు. హైదరాబాద్ నగరంలో నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని, ప్రతి యేటా వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టా మన్నారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదగాలంటే ఫ్లైఓవర్లు, మెట్రో సౌకర్యాలు, తాగునీటితోపాటు చక్కటి వాతావరణాన్ని అందించే శ్మశాన వాటికలు సైతం అవసరం అని అన్నారు. గతంలో జూబ్లీహిల్స్ లో మహాప్రస్థానం ఉండేదని, నేడు హైదరాబాద్ నగరంలోని అన్ని నియోజకవర్గాల్లో వైకుంఠధామాల నిర్మా ణాన్ని ప్రారంభించి పూర్తి చేయడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యంగా ఎల్బీనగర్‌లో హిందూ, క్రిస్టియన్, ముస్లిం మతాల కోసం ఒకేచోట ఏర్పాటు చేసామని మంత్రి కెటిఆర్ చెప్పారు.

హైదరాబాద్ నగరంలో వరదముంపు ముప్పు తట్టుకునేలా నాలాల అభివృద్ధికి రూ. 985 కోట్లు ఖర్చు చేస్తున్నామని మంత్రి అన్నారు. అదే విధంగా ఆగస్టు 15నాటికి హైదరాబాద్ నగరంలో మురుగును పూర్తిగా శుద్ది చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అందుకోసం 3800కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని మంత్రి ప్రకటించారు. మౌలికవసతుల కల్పనలో ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతున్నదని ఆయన అన్నారు.

అలాగే ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ ఈ మధ్యకాలంలో హైదరాబాద్ నగరం సందర్శించి న్యూయార్కులా ఉందని అభిప్రాయం వ్యక్తం చేసారని, అలాగే అమెరికాలో నివసిస్తున్న సినీనటి లయ ఈ మధ్య కాలంలో హైదరాబాద్ నగరాన్ని సందర్శించి లాస్‌ఏంజెల్స్‌లా మారిందన్న కితాబు ఇచ్చారని మంత్రి వెల్లడించారు. పల్లె, పట్టణ ప్రగతిలో తెలంగాణా ప్రభుత్వానికి అవార్డులు గెల్చుకుం టున్నదని, ఇది తమ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. మంచి నాయకులు, మంచి ప్రభుత్వాన్ని ప్రజలు కాపాడుకోవాలని, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అభివృద్ధి కోసం అహర్నిశలు తపిస్తుంటాడని, అలాంటి నాయకుడికి ప్రజలు అండగా ఉండి కాపాడు కోవాలని పిలుపు నిచ్చారు.

త్వరలోనే డబుల్‌బెడ్ ఇళ్లను పంపిణీ చేయనున్నామన్నారు. ప్రజారవాణాను మరింతగా మెరుగు పరుస్తున్నా మన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఈ స్థాయిలో నిలబెట్టిన ఈ ప్రభు త్వాన్ని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి కెటిఆర్ కోరారు. కార్యక్రమంలో మంత్రి తలసాని, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ముఠాగోపాల్, ఎమ్మెల్సీలు నవీన్‌రావు, శంభిపూర్ రాజు, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్‌కుమార్ బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి, కూకట్‌పల్లి నియోజక వర్గంలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.



మహేశ్వరం నియోజకవర్గంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేస్తున్న సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క తదితరులు

# భూములను దోపిడీ చేస్తున్న కెసిఆర్ సర్కార్‌ను గద్దె దింపుతాం

### పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సిఎల్పీ నేత భట్టి విక్రమార్క

**హైదరాబాద్ (సరూర్‌నగర్), మే 9, ప్రభాతవార్త:** గత కాంగ్రెస్ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూములను దోపిడీ చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని సిఎల్‌పి నేత భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అన్యాయానికి గురవుతున్న ప్రజలకు కాంగ్రెస్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోల్పోయిన భూములను, ఇంటి స్థలాలను ప్రజలకు తిరిగి పంపిణీ చేస్తామని ఆయన వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పీపుల్స్ మార్చ్ పేరిట భట్టి విక్రమార్క చేపట్టిన పాదయాత్ర మహేశ్వరం నియోజకవర్గానికి చేరుకుంది. 54వ రోజు పాదయాత్ర మంగళవారం నియోజకవర్గంలోని జిల్లెలగూడ నుండి ప్రారంభమై మీర్‌పేట్, అల్మాస్‌గూడ, బడంగ్‌పేట్, నాదర్‌గుల్‌ల మీదుగా సాగింది. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదలకు, రైతులకు ఇచ్చిన భూముల వివరాలను నియోజకవర్గాల వారీగా లెక్కలు తీస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ చుట్టూ సుమారు 25 లక్షల కోట్ల విలువ చేసే ప్రజల భూములను కెసిఆర్ ప్రభుత్వం బలవంతంగా లాక్కున్నదనీ ఇది అతిపెద్ద కుట్ర అని ఆయన అభివర్ణించారు. మహేశ్వరం నియోజకవర్గంలో ఫార్మాసిటీ కోసం రైతులకు చెందిన 500 ఎకరాల భూమిని బలవంతంగా ప్రభుత్వం స్వాధీనం చేసుకుందనీ మరో 400 ఎకరాలు బఫర్ జోన్‌లో పెట్టి ప్రజలకు అన్యాయం చేసిందని భట్టి ఆరోపించారు. ప్రభుత్వం బలవంతంగా గుంజుకున్న భూముల్లో బాధితులతోనే దున్నిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రజా గాయకుడు గద్దర్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన అతివేగం

### ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, మే 9 ప్రభాతవార్త :** అతి వేగంతో బైక్‌పై వెళుతూ డివైడర్ ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందిన ఘటన మహబూబ్‌నగర్ జిల్లా భూత్పూర్ మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే భూత్పూర్‌కు చెందిన ఆనంద్ (26) తన వ్యక్తిగత పని నిమిత్తం మహబూబ్‌నగర్‌కు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అమిస్తాపూర్ వద్ద ఉన్న తన సోదరి నాగమణి (26), మేనత్త వెంకటమ్మ అలియాస్ లక్ష్మమ్మ (60)లు భూత్పూర్‌కు బయలుదేరారు. భూత్పూర్ మున్సిపల్ హైసూనకల్ వద్ద తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా యూటర్న్ ఉండగా బైక్ అతివేగంగా రావడంతో అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొట్టాడు. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. ఆనంద్ తల డివైడర్‌ను ఢీకొట్టడంతో నుజునుజ్జుగా మారింది. ఘటనా స్థలానికి సిఐ రజితారెడ్డి, ఎస్సై భాస్కర్‌రెడ్డిలు చేరుకుని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా సిఐ రజితారెడ్డి మాట్లాడుతూ అతివేగం వల్లేప్రమాదం జరిగిందని బైక్‌పై ముగ్గురు ప్రయాణించడం కూడా ఇందుకు కారణమని పేర్కొన్నారు. వాహనదారులు నిదానంగా ప్రయాణించాలని సూచించారు.

# ఆయన నోటికి అడ్డూ.. అదుపు లేదు!

### పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై నిప్పులు చెరిగిన మంత్రి తలసాని

**హైదరాబాద్ (బేగంపేట), మే 9, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా నిర్మించి ప్రారంభించిన సచివాలయంపై విపక్షాలు బిఆర్ఎస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధిస్తున్నాయి. మంగళవారం బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ధనియాలగుట్టలో రూ 8కోట్ల 54లక్షలతో అత్యా ధునికంగా నిర్మించిన వైకుంఠధామాన్ని మంత్రి కెటిఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి తలసాని మాట్లాడుతూ తీవ్రపదజాలంతో ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. సెక్రటేరియట్ అనేది ఈ రాష్ట్ర పౌరులందరికీ సంబంధించిన విషయం.. ఈ రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, అందించాలంటే సచివాలయమే కేంద్ర స్థానం. పాత సెక్రటేరియట్ స్థానంలో నూతన భవనాన్ని నిర్మిస్తామంటే ఆరోజు (విపక్షాలు) ఎన్ని గొడవలు చేసారో అందరికీ తెలుసు. కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ రోజు వీరంతా సచివాలయంలోకి మేం కూడా వస్తాం అంటారు. అని నిప్పులు చెరిగారు. ఇది అద్భుతమైన సెక్రటేరియట్ అని, చూస్తే అమెరికాలోని వైట్‌హౌస్ చూడాలి. లేకపోతే తెలంగాణలో మన సచివాలయాన్ని చూడాలి అని తలసాని అభివర్ణించారు. రాజ్యాం గాన్ని తెలంగాణలో అమలు చేస్తున్నామని, సచివాలయానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో తలసాని టీపీసీసీ చీఫ్ రేవంత్‌పై ఘాటైన పదజాలంతో ఆగ్రహం వ్యక్తం చేసారు. నిన్న ఆమె(ప్రియాంక గాంధీ) వచ్చింది. ఆమె ఒక డిక్లరేషన్ ఇచ్చింది. ఆ పొట్టివాడు డిక్లరేషన్ గురించి మాట్లాడుతాడు. ఆయన నోటికి అడ్డు అదుపు లేదు. ఎమ్మెల్యే, మంత్రి లేదు. అందరి గురించి అవాకులు, చవా కులు మాట్లాడుతాడు అంటూ రేవంత్‌రెడ్డి గురించి పరుషంగా మాట్లాడుతూ తన ఉగ్రరూపాన్ని ప్రదర్శించారు. ఇంకొకరు మతాల మధ్య చిచ్చుపెట్టేలా ప్రవర్తిస్తున్నారు. వీరు మాకు బొట్టు పెట్టుకోవడం నేర్పు తారా? వారు సొంతంగా ఏమైనా ఆలయాలు నిర్మించారా? మతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపు కోవాలని చూడటం దారుణమైన చర్య అన్నారు. చేసిన అభివృద్ధి ఏమి లేనపుడే ఇలా రెచ్చగొడుతుంటారని, ప్రజలకు అభివృద్ధి ఎవరూ చేస్తున్నారన్న విషయం ఇప్పటికే పూర్తిగా అర్థమైందని, ప్రజలు అలాంటి పగటి వేషగాళ్లను నమ్మరని తలసాని అన్నారు.

# బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశం

### పిల్లలను చూడకుండా పదేళ్లుగా అక్కడే ఉద్యోగం
### ఇంటికొచ్చిన గంటలోనే కొడుకు మృతితో విషాదం



శివకార్తిక్ (ఫైల్)

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందుల వల్ల కుటుంబ పోషణకై చౌట్‌పల్లి మోహన్ గల్ఫ్ వెళ్లి డబ్బు సంపాదించుకొని వద్దామని వెళ్లి పది సంవత్సరాలు అక్కడే ఉండి ఇంటి కొచ్చిన గంటలోనే కొడుకు మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు నెలకొన్నా యి. తండ్రి తన కొడుకు పుట్టిన రెండేళ్లకే ఉపాధి వెతుక్కుంటూ గల్ఫ్ వెళ్లాడు. పదేళ్ల పాటు అక్కడే ఉండి ఒక్కసారి కూడా ఇంటి ముఖం చూడలేదు. కుటుంబ వ్యవహారాలు,పిల్లల బాగోగులు ఫోన్‌లో మాట్లాడి తెలుసుకునేవాడు చాలాకాలం నిరీక్షణ పూర్తయ్యాక ఎట్టకేలకు ఇంటికి బయటు దేరాడు. కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వచ్చి ప్రేమతో ఇంటికి తీసుకెళ్లారు. ఇంటికెళ్లిన తర్వాత తాగడానికి నీరు లేకపోవడంతో నీటి డబ్బా తీసుకొస్తానని బైక్‌పైవెళ్లిన కొడుకు తిరిగిరాని లోకాలకు వెళ్లి పోయాడు. విగత జీవిగా పడి ఉన్న కొడుకుని చూసి తండ్రి కుప్పకూలి పోయాడు. ఈ ఘటన జగిత్యాలలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జగిత్యాలలోని మహాలక్ష్మినగర్‌కు చెందిన చౌట్‌పల్లి మోహన్, పద్మిని దంపతులకు కుమార్తె హర్ష, కుమారుడు శివకార్తిక్ (12) ఉన్నారు. తండ్రి మోహన్ ఉపాధి నిమిత్తం పదేళ్ల క్రితమే సౌదీ అరేబియా వెళ్లారు. సోమవారం ఆయన గల్ఫ్ నుంచి స్వదేశానికి తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు వెళ్లి తోడ్కొని వచ్చారు. ఇంట్లో తాగునీరు అయి పోవడంతో తాను తీసుకొస్తానని శివకార్తిక్ ద్విచక్రవాహనంపై వెళ్లాడు.బైపాస్ రహదారిలోని దేవిశ్రీ గార్డెన్ సమీపంలో వాహనం అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు .తీవ్రగాయాలవడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యం లోనే చనిపోయాడు. పదేళ్ల తర్వాత తన కొడుకును చూసుకున్న ఆ తండ్రి ఆనందం అంతలోనే మాయమైపోయిందని అంతా కంటతడి పెట్టారు.

# కార్పొరేట్‌కు దీటుగా తార్నాక ఆర్టీసి ఆస్పత్రి

### ● అందుబాటులోకి మరో 25 ఐసియు పడకలు: ఎండి విసి సజ్జనార్



తార్నాక ఆర్టీసి హాస్పిటల్‌లో ఆపరేషన్ థియేటర్లను ప్రారంభిస్తున్న ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్ (తార్నాక), మే 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల ఆరోగ్యానికి సంస్థ పెద్ద పీట వేస్తూ కార్పొరేట్ హాస్పిటల్‌ళ్లకు ధీటుగా ఆసుపత్రిలో సేవలందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని టీఎస్ఆర్టీసీ ఎండి వీసి సజ్జనార్ పేర్కొన్నారు. తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో నూతనంగా నిర్మించిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లతో పాటు 15 బెండ్ల మెడికల్, 10 బెడ్ల సర్జికల్ ఐసీయూలను మంగళవారం ఎండీ వీసీ సజ్జనార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్లలోని వైద్య పరికరాలను పరిశీలించి హాస్పిటల్లో సిబ్బందికి అందుతున్న వైద్య సేవలను డాక్టర్లతో అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఎండీ సజ్జనార్ మాట్లాడుతూ సిబ్బంది ఆరోగ్య సంక్షేమంపై సంస్థ ప్రత్యేక దృష్టి సారించిచడంతో పాటు సంస్థ అభ్యున్నతి దిశగా తీసుకెళ్లడానికి అందరి సహకారంతో ముందుకు వెళ్లతున్నానని వెల్లడించారు. అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో కూడిన 4సూపర్ స్పెషాలిటీ మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్)లో మద్ద తుతో 25 ఐసీయూ బెడ్లతో పాటు అవసరమైన పరికరాలను సమకూ ర్చుకుం టున్నామని చెప్పారు. ఈ ఆసుపత్రిపై గతంలో చాలా ఫిర్యాదులు వచ్చేయని నేడు ఆ పరస్థితిలేకపోవడం మంచి పరిణామం అన్నారు.

**ఉద్యోగుల ఆరోగ్యం కోసం**

**హెల్త్ వలంటీర్ల వ్యవస్థ: ఎండి సజ్జనార్**

తార్నాక ఆర్టీసీ హాస్పిటల్లో ఉద్యోగుల సౌకర్యం కోసం కొత్తగా వాలంటీర్లను అన్ని డిపోలలో ఏర్పాటు చేస్తున్నామని ఎండీ సజ్జనార్ పేర్కొన్నారు. వీరు ఉద్యోగుల ఆరోగ్యకరమైన అలవాట్లపై మాట్లాడుతారని, నిత్యం కౌన్సిలింగ్‌తో పాటు పలు సూచనలు చేస్తారని వెల్లడించారు. డాక్టర్లు సూచించిన సమయానికి అనుగుణంగా మందులు వేసుకునేలా, ఆహారపు అలవాట్లపై వీరు సూచిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఆర్టీసీ జాయింట్ డైరెక్టర్ డా.సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, సీపీఎం ఎస్.కృష్ణకాంత్, సీసీవోఎస్ విజయభాస్కర్, సీసీఈ రాంప్రసాద్, తార్నాక హాస్పిటల్లో ఓఎస్డీ సైదిరెడ్డి, ఆసుపత్రి సూపరెండెంట్ డా. శైలజామూర్తి, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ డా. శ్రీనివాస్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం...

**-ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్**

**కొల్లిపర,మే 9 ప్రభాతవార్త:** అకాల వర్షాలకు తడిచి పోయి పంటలు దెబ్బతిన్న ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు.మంగళవారం మండల పరిధిలోని చివలూరు,కొల్లిపర,తూములూరు,అన్నవరం తదితర గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న మొక్కజొన్న,జొన్న,పసుపు పంటలను వ్యవసాయ



అధికారులు,నాయకులతో కలసి ఆయన పరిశీలించారు.జరిగిన పంట నష్టంపై రైతులను వివరాలు అడిగారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ తాను రైతు బిడ్డనని రైతులు బాధలు,నష్టాలు,కష్టాలు తనకు తెలుసు అన్నారు.పది రోజుల పాటు పడిన వర్షానికి క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలను పరిశీలించానన్నారు.పంట నష్టంపై కలెక్టర్..జిల్లా వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళ్ళి రైతులను ఏ విధంగా ఆదుకోవాలో చర్చిస్తామన్నారు.ఇప్పటికే పంట నష్టంపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టి తీసుకెళ్ళటం జరిగిందన్నారు.కొందరు రైతులు ఎండు పసుపుకు ధర లేదని..అకాల వర్షాలకు తడవటంతో పంటను కొనే నాధుడు కరువయ్యారని చెప్పటం జరిగిందన్నారు.రైతులను ఆదుకోవటం కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.అనంతరం చివలూరులో శిధిలావస్థకు చేరుకున్న కాలినడక వంతెనను పరిశీలించారు.కార్యక్రమంలో చివలూరు సర్పంచ్ బొంతు వేణుగోపాలరెడ్డి,ఎంపిడిఓ శ్రీనివాసులు,తెనాలి ఏడిఏ వెంకట్రావు,ఉద్యానశాఖాధికారి విజయ్‌మోహన్,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,వల్లభాపురం ఉప సర్పంచ్ అవుతు పోతిరెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,నాయకులు కళ్ళం వీరారెడ్డి,ఈమని హరికోటిరెడ్డి,జొన్నల శివారెడ్డి,పచ్చవ రమేష్,తాతా శ్రీనివాసరావు,ఉయ్యూరు ఉమామహేశ్వరరెడ్డి,ఈదా హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి లైంగిక వేధింపులు దేశానికే అవమానం




ప్రదర్శనలో పాల్గొన్న సిపిఐ నేతలు అజీజ్ పాషా, సాంబశివరావు, వెంకట్‌రెడ్డి తదితరులు

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 9, ప్రభాతవార్త:** ఒలింపిక్, కామన్వెల్త్ పోటీలలో పతకాలను సాధించి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకువచ్చిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపి బ్రిజ్‌భూషన్‌శరన్‌సింగ్ లైంగిక వేదింపులకు పాల్పడటం దేశానికి అవమానకరమని సిపిఐ జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడా వెంకట్‌రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. బ్రిజ్‌భూషన్ వంటి నిందితులను కాపాడుతూ న్యాయకోసం పోరాడుతున్న మహిళా క్రీడాకారులను అవమానపరుస్తూ బిజెపి దేశ పరువు ప్రతిష్టలను దిగదార్చు తున్నదని వారు ధ్వజమెత్తారు. గత కొన్ని రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్‌వద్ద తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేస్తున్న రెజ్లర్లులకు సంఘీభావంగా సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్ నుంచి హిమాయత్‌నగర్‌లోని వైజంక్షన్ వరకు మంగళవారం ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే బ్రిజ్‌భూషన్‌ను అరెస్టు చేయాలని, మహిళా రెజ్లర్లుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మైనర్‌తోసహా 7గురు రెజ్లర్లుపై లైంగిక వేధింపులకు పాల్పడిన శరణ్‌సింగ్ విషయంలో బిజెపి కేంద్ర నాయకత్వం ఎందుకు మౌనంగా ఉంటుందని వారు ప్రశ్నించారు. రెజ్లర్లుకు న్యాయం జరిగేంతవరకు సిపిఐ దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.ఎస్.బోస్, టి.శ్రీనివాస్‌రావు, శంకర్, ఎన్.బాలమల్లేష్, ఇటి నరసింహా , పశ్య పద్మ, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాల్‌రాజ్, ఎం.డి.యూసఫ్, బి.హేమంత్‌రావు, ఎస్.ఛాయాదేవి తదితరులు పాల్గొన్నారు.

# గెలుపు కోసం కాంగ్రెస్ వ్యూహం

### రాష్ట్రమంతా విలేజ్ కమిటీల ఏర్పాటు
### కాంగ్రెస్ వర్సెస్ బిఆర్ఎస్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా పార్టీ దృష్టి సారించింది. అందులో భాగంగానే విలేజ్ కమిటీలపై దృష్టి సారించింది. ఇక రానున్న రోజుల్లో కాంగ్రెస్ త్రిముఖ పోటీ పడే అవకాశం కనిపిస్తుంది. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ నెలకొందని చెప్పొచ్చు. అందులో భాగంగానే గ్రామీణ ఎన్నికల బృందాలపై దృష్టిసారించింది. ప్రతి మండలంలో కనీసం 25 మంది సభ్యులతో ఎన్నికల బృందాన్ని ఏర్పాటు చేస్తుంది. ఇందులో 40 శాతం మంది మహిళలు, ఎస్సీలు, ఎస్టీలు, బిసిలతో పాటు 50 సంవత్సరాలలోపు వారు ఉంటారు. ఈ నెలాఖరులోగా రూరల్ ఎన్నికల టీమ్‌లు అన్ని అందుబాటులోకి రానున్నాయి. ముందస్తు ప్రచారశిక్షణ తరగతుల అనంతరం ఆ బృందం గ్రామాల్లో ప్రచారం చేయ నున్నారు. తెలంగాణలో ఉన్న 119 నియోజకవర్గాలోని 600 మండలాలలో 13 వేలకు గ్రామపంచాయతీలు ఉన్నాయి.

### ఇంటర్‌లో ఫెయిల్ అవుతానని..

# ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి ఉత్తీర్ణత



కృష్ణ (ఫైల్)

**కేసముద్రం, మే 9, ప్రభాతవార్త:** ఇంటర్ పరీక్షల్లో ఫెయిల్ అవుతానేమోనన్న భయంతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థి తీరా ఫలితాలు వచ్చిన తర్వాత ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణత సాధించిన సంఘటన మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలంలో చోటు చేసుకుంది. అప్పటికే కొడుకును పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంతో ఉన్న ఆ తల్లిదండ్రులు తమ వాడు ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడని తెలిసి గుండెలవిసేలా రోదిస్తు న్నారు. కేసముద్రం మండలంలో పీక్లాతండా శివారు బోడగుట్టతండా ఈ విశాదానికి వేదికగా నిలిచింది. తండాకు చెందిన గుగులోతు లచ్చు, జో ్యతిలకు ఒక కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. అందులో పెద్దవాడైన గుగులోతు కృష్ణ (19) ఇటీవల ఏటూరునాగారం గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి వార్షిక పరీక్షలకు హాజరయ్యాడు. మొదటి నుండి డాక్టర్ కావాలని కలలు కంటూ శ్రద్దగా చదివి ఇంటర్మీడియట్ బైపీసీ పూర్తి చేసాడు. డాక్టర్ కావాలనుకున్న తన కోరికను కూడా ఇంట్లోని తన గదిలో నినాదాల రూపంలో రాసుకున్నాడు. పరీక్షలు రాసి ఇంటికొచ్చిన కృష్ణ ఒకరోజు తల్లి దండ్రులు ఇంట్లోలేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇంటర్ పరీక్షలు తాను సరిగా రాయలేకపోయానని, డాక్టర్ కావాలనుకున్న కోరిక తీరని పరిస్థితి ఉందని అందుకే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఉరివేసుకునే ముందు కృష్ణ వదిలిన సూసైడ్ నోట్‌లో పేర్కొ నడంతో అప్పుడు దీనిపై పోలీసు కేసు కూడా నమోదైంది. కాగా మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో కృష్ణ 1000మార్కులకు 892 మార్కులు సాధించి ఏ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు.

# ఓఆర్ఆర్ పచ్చదనానికి ముగ్గురు ఐఎఫ్ఎస్‌ల బృందం

### డ్రిప్ సిస్టమ్, పూలమొక్కలపై అధ్యయనం
### పచ్చదనం ప్రత్యేకతలను వివరించిన డైరెక్టర్ ప్రభాకర్

**హైదరాబాద్, మే 9, ప్రభాతవార్త:** ఔటర్‌రింగ్ రోడ్డు పచ్చదనాన్ని చూసి ఇండియన్ ఫారెస్టు సర్వీస్ అధికారులు ఫిదా అయిపోయారు. దేశంలో ఎక్కడా లేదనివిధంగా ఏకంగా 160 కిలోమీటర్ల మేరకు పచ్చదనం నిర్వహణ కోసం నిరంతరంగా పనిచేసే ఓఆర్ఆర్ డ్రిప్ సిస్టం స్కోడా సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది. 1989 నుంచి 2014 బ్యాచ్‌లకు చెందిన తొమ్మిది రాష్ట్రాల నుంచి 16 మంది ఐఎఫ్ఎస్ అధికారుల బృందం 'ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్ మెంట్ : నీడ్ అండ్ మెథడ్స్ ఫర్ అసెస్‌మెంట్' అనే అంశంపై కంపల్సరీ ట్రైనింగ్ కోర్సులో భాగంగా మంగళవారం ఓఆర్ఆర్ గ్రీనరిని ఆద్యంతరం సందర్శించారు. వీరిలో 1989 బ్యాచ్‌కు చెందిన సీనియర్ పిసిసిఎఫ్ ఓంప్రకాష్ సింగ్ ఉన్నారు. ఓఆర్ఆర్ నిర్వహణలో తీసుకుంటున్న ప్రత్యేక శ్రద్ధపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎండిఎ అర్బన్ ఫారెస్టు డైరక్టర్ డా.బి.ప్రభాకర్ ఓఆర్ఆర్ గ్రీనరి నిర్వహణలో తీసుకుంటున్న మెలకువలను వివరించారు. వరల్డ్ గ్రీన్ అవార్డు అందుతున్న తరువాత తమ బాధ్యత ఎంతో పెరిగిందన్నారు. మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ మార్గదర్శకంతో, మెట్రోపాలిటన్ కమిషనర్ అరవింద్‌కుమార్ పర్యవేక్షణలో అనతి కాలంలోనే ఔటర్ రింగ్ రోడ్డు గ్రీనరి నిర్వహణ కోసం ప్రత్యేకంగా డ్రిప్ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు ఓఆర్ఆర్ మొత్తం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు జరిగాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఓఆర్ఆర్ క్షేత్రస్థాయి పర్యటన తదుపరి నానక్‌రాం గూడలోని ఓఆర్ఆర్ డ్రిప్ ఆటోమేషన్ సెంటర్ పనితీరును ఐఎఫ్ఎస్ అధికారుల బృందం అధ్యయనం చేసింది, ఓఆర్ఆర్ మీద వివిధ రకాల ఫ్లవరింగ్ ప్లాంట్లు చూసి అధికారులు ముగ్దులయ్యారు. యేడాది పొడవుగా ఔటర్ రింగ్‌రోడ్డుపై పూల మొక్కలు కనువిందు చేస్తాయని ప్రభాకర్ వారికి వివరించారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంట సర్వీస్ రోడ్డులో ఉన్న సోలార్ సైకిల్ ట్రాక్ పనులను కూడా ఐఎఫ్ఎస్ అధికారుల బృందం పరిశీలించింది. ఆ తరువాత వారు హెచ్ఎండిఏ దుండిగల్ నర్సరీని పరిశీలించారు.

# పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేలా చర్యలు తీసుకోండి

### జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌కు ఎంపి ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్ మే 9, ప్రభాతవార్త:** దేశంలోని 56శాతం గల బిసిల జనాభా అభివృద్ధికి కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని అలాగే కేంద్రబడ్జెట్‌లో రెండులక్షకోట్లు, పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారామ్‌ను ఎంపి.ఆర్.కృష్ణయ్య



జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హంసరాజ్ గంగారామ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపి ఆర్.కృష్ణయ్య తదితరులు

కోరారు. ఈమేరకు హైదరాబాద్ పర్యటనలో ఉన్న చైర్మన్‌ను మంగళవారం తన బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత 75ఏళ్లుగా దేశ జనాభాలో సగభాగం ఉన్న బిసిలకు విద్యా,ఉద్యోగ, ఆర్థిక , రాజకీయ ,సామాజిక రంగాల్లో అన్యాయం చేస్తున్నారన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం కనుక అన్నికులాల వారికి వారివారి జనాభా ప్రకారం వాటా దక్కాలన్నారు. కానీ మనదేశంలో బిసిలకులాలకు ఏరంగంలో కూడా వాటా దక్కలేదన్నారు. అందుకే రాజ్యాంగబద్ధమైన జాతీయ బిసి కమిషన్ జోక్యం చేసుకుని బిసిలకు అన్నిరంగాల్లో వాటా దక్కేలా చూడాలని కోరినట్లు తెలిపారు. చైర్మన్ కలిసిన జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీల వెంకటేష్,నందగోపాల్, వేముల రామకృష్ణ, సుధాకర్, జోషి రాఘవ,నీల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# భద్రం బికేర్‌ఫుల్‌బ్రదరూ!

## కోహ్లీకి రవిశాస్త్రి హెచ్చరిక

**న్యూఢిల్లీ:** టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీకి మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి కీలక హెచ్చరికలుచేసాడు. మైదానంలో జాగ్రత్తగా ఉండాలని సూచించాడు. కెమేరాలన్నీ కోహ్లీచుట్టూనే ఉంటాయని, డ్రెస్సింగ్‌రూమ్‌కువెళ్లేవరకూ జాగ్రత్తగా నడుచుకోవాలన్నాడు. ఐపిఎల్ 2023సీజన్‌లోభాగంగా లక్నో సూపర్‌ఝెయింట్స్‌తోజరిగిన మ్యాచ్ అనంతరం కోహ్లీ గౌతమ్ గంభీర్‌ల వాగ్యుద్ధం వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈసంఘటనపై కోహ్లీ, ధోనీఇలకు కొన్ని సూచనలు చేయాలనుకుంటున్నా, మహేంద్రసింగ్‌దోనీకి ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఆతను పక్కాప్రొఫెషనల్. ధోనీ ఎక్కడుంటే అక్కడ కెమేరాలు ఉంటాయన్న అంశం ఆతనికి బాగా తెలుసు. క్రికెట్ రంగానికి ఆతడుచేసిన సేవలకు దక్కిన గుర్తింపు అది. సచిన్‌టెండూల్కర్‌కూడా అంతే సచిన్ ఎక్కడుంటే కెమేరాలన్నీ అటువైపే తిరుగుతాయి. ఈ ఇద్దరిలాగే కోహ్లీకూడా ఈ విషయం గుర్తించాలి. ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలని రవిశాస్త్రిసూచించాడు. మ్యాచ్ అయిపోయాకా కూడా కెమేరాలన్నీ తనవైపే ఉన్నాయన్నది గుర్తిస్తే చాలు. మన మాటలు చేతలు అదుపులో ఉంటాయి. కెమేరాలద్వారామనం జనాల మనసులు గెలుచుకోవచ్చు. ఎందరికో ఆదర్శంగా మారవచ్చని తెలిపాడు. అలాగే ఒక్కరోజులోనే విలన్‌గా కూడా మారవచ్చని కాబట్టి కోహ్లీ జాగ్రత్తపడితే బెటర్ అన్నాడు.

# ధోనీ వచ్చే ఐపిఎల్‌లో కూడా ఆడటం ఖాయం: సురేష్ రైనా

**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ ఈ ఏడాదే ఐపిఎల్‌కి రిటైర్మెంట్ ప్రకటిస్తాడని కొన్నిరోజులుగా అందుతున్న ఊహాగానాలపై ఆతనికి అత్యంత సన్నిహితుడు అయిన క్రికెటర్ సురేష్‌రైనా అసలు వాస్తవం బయటపెట్టాడు. ధోనీ వచ్చే ఏడాదికూడా ఐపిఎల్‌లో ఆడతాడని ధీమా వ్యక్తంచేసాడు. ఇటీవలే చెన్నైలోని చేపాక్‌స్టేడియంలో ముంబయి ఇండియన్స్‌తో మ్యాచ్ ఢీకొట్టింది. చెన్నై విజయం సాధించగా ఆ మ్యాచ్‌కి కామెంటేటర్‌గా రైనా వ్యవహరించాడు. ధోనీతోకలిసి చేపాక్ స్టేడియంలోరైనా మాట్లాడుతూ కనిపించాడు. ఆ టైమ్‌లో ధోనీ తన రిటైర్మెంట్‌గురించి చెప్పిన వ్యాఖ్యల్ని రైనా బహిర్గతంచేసాడు. ఐపిఎల్ టైటిల్ గెలిచిన తర్వాత మరో ఏడాదికూడా తాను ఐపిఎల్ ఆడతానని ధోనీ నాతో చెప్పాడు. ధోనీ మంచి ఫిట్‌నెస్‌తో కనిపిస్తున్నాడు. అలాగే చెన్నై టీమ్ కాంబినేషన్‌కూడా బాగుంది. అన్నింటికీ మించి చాలామంది ఆటగాళ్లు ధోనీనుంచి చాలా అంశాలను నేర్చుకుంటున్నారని కానీ ఆతని శరీరం ఏమేరకు సహకరిస్తుందనేదానిపై ఐపిఎల్ భవిష్యత్తు ఉంటుందని, తాను ధోనీతో మాట్లాడిన తర్వాత అర్థమయింది ఏమిటంటే కచ్చితంగా మరో ఏడాది ఐపిఎల్‌లో ఆడతాడని రైనా తెలిపాడు. ఈసీజన్‌లో ఇప్పటివరకూ 11 మ్యాచ్‌లు ఆడిన చెన్నై జట్టు ఆరుమ్యాచ్‌ల్లో విజయం సాధించింది. నాలుగుమ్యాచ్‌ల్లో ఓటమి పాలుకాగా ఒక మ్యాచ్‌వర్షం కారణంగా ఫలితం రాలేదు. 13 పాయింట్లతో సిఎస్కే పాయింట్ల పట్టికలో రెండోస్థానంలో ఉంది. వచ్చే మ్యాచ్‌ను ఢిల్లీకేపిటల్స్‌తో బుధవారం చెన్నైలో ఆడుతుంది.






# గంభీర్ పెద్దమనసు వెల్లడించిన రాహుల్‌శర్మ

**న్యూఢిల్లీ:** ఆర్సీబీ కెప్టెన్‌తో జరిగిన ఘర్షణతో వార్తల్లోకెక్కిన లక్నోజట్టు మెంటార్ గౌతమ్‌గంభీర్ పెద్దమనసు కూడా ఇటీవల వార్తల్లోకి వచ్చింది. గౌతమ్ గంభీర్ తమ కుటుంబానికిచేసిన సాయాన్ని భారత మాజీ క్రికెటర్ రాహుల్‌శర్మ వెల్లడించాడు. గతనెల తనకు ఎంతోకష్టంగా గడిచిందని, మా అత్తకు బ్రెయిన్ హ్యామరేజి వచ్చిందని, తనపరిస్థితి విషమంగా మారిందని, కష్టకాలంలో గంభీర్ అన్న సాయం చేసాడని వెల్లడించాడు. తక్కువసమయంలోనే బెస్ట్ న్యూరాలజిస్ట్ ఆసుపత్రిని అందించారని, మా అత్తకు విజయవంతంగా సర్జరీ జరిగిందని ఆమె ఇపుడు ఎంతో ఆరోగ్యంగా ఉన్నారని వివరించాడు. గౌతమ్ గంభీర్‌కు ఆయన పిఎ గౌరవ్ అరోరాకు ధన్యవాదాలని ఎంతోజాగ్రత్తగాచూసిన గంగారాం ఆసుపత్రికి వారిసి బ్బందికి ధన్యవాదాలని, శ్రద్ధతో చికిత్స అందించిన డాక్టర్ మనీష్ చుగ్‌కు ప్రత్యేక ధన్యవాదాలని రాహుల్‌శర్మ వెల్లడించాడు. తనభార్య అత్తతోకలిసి దిగినఫోటోలను కూడా తన పోస్టులో షేర్‌చేసాడు.

# ప్లే ఆఫ్స్ రేసుకోసం పోటాపోటీ

## నేడు చేపాక్‌లో సిఎస్కే వర్సెస్ ఢిల్లీకేపిటల్స్






**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరువగా ఉన్న చెన్నై సూపర్‌కింగ్స్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. ఢిల్లీకేపిట ల్స్‌తో బుధవారం చెన్నై చేపాక్‌లో జరిగే మ్యాచ్‌లో ధోనీ సేన గట్టిపో టీ ఇచ్చేందుకు సిద్ధం అవుతోంది. వరుసగా రెండు ఓటముల తర్వాత ముంబయి ఇండియన్స్‌పై మంచి విజయం సాధించిన చెన్నై ఆరువిజయాలతో పాయింట్స్ టేబుల్‌లో రెండోస్థానంలో ఉంది. ప్లే ఆఫ్స్ చేరాలంటే చెన్నై చివరిమూడు మ్యాచ్‌ల్లోరెండింటిలో గెలవాలి. ఈనేప థ్యంలోనే ఢిల్లీకేపిటల్స్‌ను ఎలాగైనా ఓడించాలని ఆజట్టు భావిస్తోంది.

మరోవైపు వరుస పరాజయాల తర్వాత పుంజుకున్న ఢిల్లీ నాలుగు విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో చివరిస్థానంలో నిలిచింది. ప్లే ఆఫ్స్ రేసులో నిలవాలంటే ఆ జట్టుప్రతిమ్యాచ్ గెలవాల్సిందే. ఈమ్యా చ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అలాగే సిఎస్కే జట్టు కాంబినేషన్‌పైనా చర్చ సాగుతోంది. మోకాలి గాయంతో జట్టుకు దూరం అయిన బెన్ స్టోక్స్ ఫిట్ అయ్యాడని అంచనా. స్టోక్స్ నెట్‌ప్రాక్టీస్ సెషన్‌కు సంబం ధించిన ఫోటోలు, విడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అయితే బెన్‌స్టోక్స్ జట్టులోకి తీసుకుంటే ఎవరిని పక్కనపెట్టాలనేది సిఎస్కేకు తలనొప్పిగా మారింది. బ్యాటింగ్‌కోచ్ మైక్ హస్సీకూడా ఇదేభావనతో ఉన్నాడు. బెన్‌స్టోక్స్ ఫిట్ అయినా ఆతడు బెంచ్‌కే పరిమితం అయ్యే ఛాన్స్ ఎక్కువ ఉంది.

తుదిజట్టులో ఆడుతున్న మోయిన్ ఆలీ, మతీష పతిరణ, మహేశ్ తీక్షణ, మిచెల్‌శాంట్నర్‌లు అద్భుతంగా రాణిస్తుండ టంతో బెన్‌స్టోక్స్‌ను జట్టులోకి తీసుకునే ఛాన్స్‌లేదు. అలాగే ఈమ్యాచ్ లో అదనపు స్పిన్నర్‌తో బరిలోకి దిగుతోంది. సూపర్‌ఫామ్‌లో ఉన్న బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎలాంట ఇమార్పులు ఉండే అవకాశం లేదు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా అంబటిరాయుడు, తుషార్‌దేశ్‌పాండేలు ఉన్నారు. ముందుగా బౌలింగ్‌చేస్తే తుషార్‌దేశ్‌పాండే, బ్యాటింగ్‌చేస్తే అంబటి రాయుడు బరిలోకి వస్తారు. తుదిజట్టుపరంగా డేవాన్ కాన్వే, రుతురాజ్‌గైక్వాడ్, అజింక్యా రహానె, అంబటిరాయుడు, శివమ్‌దూబే, మొయిన్ ఆలీ, రవీంద్రజడేజా, మహేంద్రసింగ్‌ధోనీ, దీపక్‌చాహర్, మహీశ్‌తీక్షణ, మహీశ్‌పతిరణలుంటారు. ఇంపాక్ట్‌ప్లేయర్‌గా తుషార్‌దేశ్ పాండే ఉంటాడని అంచనా.

# స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ స్వదేశానికి పయనం



**ముంబయి:** ఐపిఎల్‌సీజన్‌లో ముంబయి ఇండియన్స్‌కు గట్టిషాక్ తగిలింది. ఆజట్టు స్టార్‌పేసర్ జోఫ్రా ఆర్చర్ ఐపిఎల్ 16 సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఆర్చర్ ఇంకా పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధించకపోవడంతో స్వదేశానికి తిరుగుముఖం పట్టాడు. ఆతడి స్థానంలో ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ క్రిస్ జోర్డాన్‌ను జట్టులోకి తీసుకుంటున్నట్లు ముంబయి ఇండియన్స్ ట్విట్టర్‌ద్వారా వెల్లడించింది. క్రిస్ జోర్డాన్‌తో ముంబయి రెండుకోట్లకు ఒప్పందం చేసుకుంది. అయితే ఈసీజన్‌లో ఆర్చరన ఆశించినమేకు రాణించలేకపోయాడు. ఐదు మ్యాచ్‌లు ఆడి 9.50 ఎకానమీతో రెండు వికెట్లు మాత్రమే తీసాడు. 2016లో ఐపిఎల్ అరంగేట్రంచేసిన క్రిస్ జోర్డాన్ వివిధ సీజన్లలో ఆర్సీబీ సన్‌రైజర్స్ హైదరాబాద్, పంజాబ్‌కింగ్స్, చెన్నై సూపర్‌కింగ్స్ జట్ల తరపున ఆడాడు. మొత్తం 28 మ్యాచ్‌లు ఆడి 9.32 ఎకానమితో 27 వికెట్లుతీసాడు. ముంబయి ఇండియన్స్‌పరంగా ఈసీజన్‌లో ఇప్పటివరకూ 10 మ్యాచ్‌లు ఆడ ఇఐదు విజయాలు ఐదు ఓటములతో పాయింట్లపట్టికలో ఎనిమిదోస్థానంలో ఉంది.

# భారత్ స్టాక్ మార్కెట్లలోకి రష్యా ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, మే 9:** ఉక్రెయిన్‌పై దాడి అనంతరం రష్యాపై అమెరికా, ఐరోపాలు ఆంక్షలు విధించడంతో, రష్యా ఇన్వెస్టర్లు పెట్టుబడులు పెట్టేందుకు భారత స్టాక్ మార్కెట్ల వైపు అడుగులు వేస్తున్నారు. రష్యాకు చెందిన రెండు సంస్థలు సెబి నుంచి 3 విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌పిఐ) లైసెన్సులు పొందడం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఎఫ్‌పిఐలుగా సెబి వద్ద నమోదైన ఈ సంస్థలు మాస్కో కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఆల్ఫా కేపిటల్ మేనేజ్‌మెంట్ కంపెనీ కేటగిరి–1, కేటగిరి–2 విభాగాల్లో, సెవోలాడ్ రోజనోవ్ కేటగిరి–1 విభాగంలో నమోదైనట్లు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీస్ వద్ద లభ్యమవుతున్న గణాంకాల ఆధారంగా తెలుస్తోంది. పైగా వీటికి జారీచేసిన లైసెన్సులు మూడేళ్ల పాటు అంటే 2026 ప్రారంభం వరకు చెల్లుబాటు కానున్నాయి. కాగా భారత్‌లో పెట్టుబడుల కోసం రష్యా ఇన్వెస్టర్లు ఎఫ్‌పిఐ మార్గాన్ని ఎంచుకోవడం ఇదే మొదటిసారి. సాధారణంగా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల మార్గానికే వీళ్ల ప్రాధాన్యమిస్తుంటారు. పెట్టుబడులు పెట్టేందుకు భారత మార్కెట్ల వైపు రష్యా ఇన్వెస్టర్లు దృష్టిసారిస్తుండడం, కొత్త ఆర్థిక పరిణామాలకు దారి చూపొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డాలరుకు ప్రత్యామ్నాయ కరెన్సీపై విస్తృతంగా చర్చ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో రష్యా ఇన్వెస్టర్లు, సంస్థలు భారత కేపిటల్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టేందుకు యోచన చేస్తుండడాన్ని కూడా అదే కోణంలో చూడాల్సి ఉంటుందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ ముఖ్య పెట్టుబడుల వ్యూహకర్త వి.కె.విజయకుమార్ చెబుతున్నారు. పెట్టుబడుల పరంగా భౌగోళిక వైవిధ్యం ఉండడం కూడా భారత్‌కు మంచిదేనని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే అదానీ షేర్లలో ఎఫ్‌పిఐలు పెట్టుబడుల వ్యవహారం తీవ్ర వివాదాస్పదం అయిన నేపథ్యంలో వెల్లడి నిబంధనలను సెబి మరింత కఠినం చేయాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు.



# బెంగళూరులో ఫాక్స్‌కాన్ స్థల సేకరణ

**బెంగళూరు, మే 9:** తైవాన్‌కు చెందిన ఎలక్ట్రానిక్స్ తయారీ దిగ్గజం ఫాక్స్‌కాన్ బెంగళూరు శివారులో పెద్ద మొత్తంలో స్థలాన్ని కొనుగోలు చేసింది. ఈ విషయాన్ని కంపెనీ లండన్ స్టాక్ ఎక్ఛేంజీకి తెలియచేసింది. చైనా వెలుపలకు తయారీ కార్యకలాపాలను విస్తరిస్తున్న ఫాక్స్‌కాన్ భారత్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయం విదితమే. ఆపిల్ ఐఫోన్ల అసెంబ్లింగ్‌ను చేపడుతన్న ప్రధాన కంపెనీల్లో ఫాక్స్‌కాన్ ఒకటి. ప్రస్తుతం ఈ కంపెనీ కార్యకలాపాలు చైనాలో కేంద్రీకృతమై ఉన్నాయి. కానీ అక్కడ తలెత్తిన వివిధ సమస్యల వల్ల తయారీని ఇతర దేశాలకు విస్తరిస్తోంది. భారత్‌లో వ్యాపార విస్తరణకు అపార అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్న ఆపిల్ కూడా ఇక్కడి మార్కెట్‌పై దృష్టిసారించింది. బెంగళూరు ఎయిర్ పోర్టుకు సమీపంలో ఉన్న దేవణహల్లి ప్రాంతంలో 1.2 మిలియన్ చదరపు మీటర్ల స్థలాన్ని ఫాక్స్‌కాన్ కొనుగోలు చేసింది. దీని కోసం అనుబంధ సంస్థ ఫాక్స్‌కాన్ హాన్ హాయ్ టెక్నాలజీ ఇండియా మెగా డెవలప్‌మెంట్ దాదాపు రూ.300 కోట్లు చెల్లించినట్లు తెలిసింది. మరోవైపు వియత్నాంలోనూ ఫాక్స్‌కాన్ 4,80,000 చదరపు మీటర్ల స్థలం కొనుగోలు చేసింది. త్వరలోనే రాష్ట్రంలో కొత్త తయారీ కేంద్రంలో ఆపిల్ తమ ఐఫోన్లను తయారు చేయనుందని కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై మార్చిలో ప్రకటించిన విషయం విదితమే.




# హెచ్‌ఎస్‌బిసి బ్యాంకుపై ఆర్‌బిఐ భారీ జరిమానా..

**న్యూఢిల్లీ, మే 9:** నిబంధనలు పాటించని బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపిస్తూ ఉంటుంది. ఇటీవల కొన్నింటిపై అపరాధ రుసుము విధించగా, మరికొన్నింటి లైసెన్సులు రద్దుచేసింది. తాజాగా హెచ్‌ఎస్‌బిసికి కేంద్ర బ్యాంకు వాత పెట్టింది. ఈ మేరకు భారీగా ఫైన్ కట్టాలని ఆదేశించింది. భారతీయ నిబంధనలను పాటించనందుకు హెచ్‌ఎస్‌బిసిపై రూ.1.73 కోట్ల జరిమానా విధించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సేవల్లో లోపాలపై ఆధారపడి ఈ చర్య తీసుకున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. మార్చి 31, 2021 నాటికి ఆ బ్యాంకు ఆర్థిక స్థితి, రిస్క్ అసెస్‌మెంట్ రిపోర్ట్ తయారు చేసేందుకు జరిపినప్పుడు దీనిని గుర్తించినట్లు పేర్కొంది. బకాయిలు లేని వివిధ క్రెడిట్ కార్డులకు సంబంధించి మొత్తం నాలుగు క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు హెచ్‌ఎస్‌బిసి తప్పుడు సమాచారం అందించినట్లు ఆర్‌బిఐ గుర్తించింది. తద్వారా రిజర్వ్ బ్యాంకు నిబంధనలను అతిక్రమించినందుకు ఈ బ్యాంకుపై చర్యలకు ఉపక్రమించింది. దీని గురించి లోతైన దర్యాప్తు కోసం బ్యాంకుకు నోటీసు కూడా ఇచ్చినట్లు ఆర్‌బిఐ తెలిపింది. సిఐసి నిబంధనలు ఉల్లంఘించినందుకు ఎందుకు జరిమానా విధించకూడదో కారణం చెప్పాలని హెచ్‌ఎస్‌బిసికి ఆర్‌బిఐ నోటీసులు పంపింది. అందుకు అది ఇచ్చిన సమాచారం, వ్యక్తిగత విచారణ సమయంలోని మౌఖిక సమర్పణలను పరిగణలోని తీసుకున్న తర్వాత, నగదు పెనాల్టీ విధించాలని నిర్ధారణకు వచ్చింది.




# ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, మే 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం ఫ్లాట్‌గా ముగిసాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు మధ్యాహ్నానికి ఇంట్రాడే గరిష్టాలకు చేరాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి మళ్లాయి. మరోవైపు ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్ వంటి దిగ్గజ షేర్లు నష్టపోవడం కూడా మార్కెట్లను కలవరపెట్టింది. చివరికి సెన్సెక్స 2.92 పాయింట్ల స్వల్ప నష్టంతో 61,761.33 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 1.55 పాయింట్ల స్వల్ప లాభంతో 18,265.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, ఏసియన్ పెయింట్స్, విప్రో, టెక్ మహీంద్రా, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు అత్యధికంగా పుంజుకున్నాయి. ఐటిసి, ఎస్‌బిఐ, బజాజ్ ఫైనాన్స్, ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, ఐసిఐసిఐబ్యాంకు, సన్ ఫార్మా, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. భవిష్యత్తు వృద్ధిపై మెరుగైన అంచనాల నేపథ్యంలో జిందాల్ పాలీ ఫిల్మ్స్ లిమిటెడ్ షేరు ఇంట్రాడేలో రూ.740 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరికి 9.63 శాతం పెరిగి రూ.696.75 వద్ద నిలిచిందిద. గణేశ్ హౌసింగ్ కార్పొరేషన్ బోర్డు ఒక్కో షేరుపై రూ.2.40 డివిడెండ్‌ను ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో కంపెనీ షేరు 8శాతం వరకు పెరిగింది. చివరికి ఎన్‌ఎస్‌ఇలో 4.41 శాతం పెరిగి రూ.362.00 వద్ద నిలిచింది.

# లింక్డ్‌ఇన్ 716 మంది తొలగింపు

**ముంబై, మే 9:** అంతర్జాతీయంగా వ్యాపార పరిస్థితులు చాలా డైనమిక్‌గా మారాయి. మైక్రోసాఫ్ట్ యాజమాన్యంలోని జాబ్స్ సెర్చ్ యాప్ లింక్డ్‌ఇన్ తాజాగా ఉద్యోగుల తొలగింపును ప్రకటించింది. జాబ్ సెర్చ్ దిగ్గజం లింక్డ్‌ఇన్ దాదాపు 716 మంది ఉద్యోగులను తగ్గించాలని నిర్ణయించింది. ఇదేసమయంలో అమెరికాకంపెనీ చైనా–ఫోకస్డ్ జాబ్ అప్లికేషన్‌ను మూసివేయడానికి సిద్ధమైంది. బలహీనపడుతున్న ప్రపంచ ఆర్థిక దృక్పథం, డిమాండ్ తగ్గుదల మధ్య తాజా నిర్ణయం వెలువడింది. లింక్డ్‌ఇన్‌లో దాదాపు 20వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. గతసంవత్సరం ప్రతి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం పెరిగినప్పటికీ, దాని మాతృసంస్థ మైక్రోసాఫ్ట్‌తో సహా కార్మికులను తొలగించడంలో ప్రధాన సాంకేతిక సంస్థల హోస్ట్‌లోచేరింది. ఇది దాదాపు 3.5 శాతం ఉద్యోగాల కోతలకు దారి తీసింది. కార్యక్రమాలను క్రమబద్ధీకరించడంతో పాటు నిర్ణయాలు వేగవంతం చేసేందుకు తగిన రూట్ ఏర్పాటు చేస్తామని సిఇఒ ర్యాన్ రోస్లాన్స్కీ ఉద్యోగులకు లేఖ ద్వారా తెలిపారు.

# వాణిజ్యం


# గో ఫస్ట్‌పై కేంద్ర మంత్రి క్లారిటీ..

**ముంబై, మే 9:** డబ్బు కొరతతో నేలకొరిగిన గోఫస్ట్ విహంగాలను తిరిగి గాల్లోకి తీసుకొచ్చేందుకు వాడియా గ్రూప్ ప్రయత్నాలను కొనసాగిస్తోంది. ప్రభుత్వం నుంచి ఏ చిన్న సాయం అందినా తాము తిరిగి సేవలను పునరుద్ధిస్తామని కంపెనీ సిఇఒ ఇటీవల ధీమాగా తెలిపారు. అయితే ఎయిర్‌లైన్ ఆశలు అడియాశలుగా మారే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈవ్యవహారంపై కేంద్ర సహాయమంత్రి వికె సింగ్ తాజాగా స్పందించారు. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీతో ఇంజిన్‌ల సరఫరా సమస్యను పరిష్కరించే వరకు నగదు కొరతతో ఉన్న గోఫస్ట్ ఎయిర్ లైన్స్‌కు ప్రభుత్వం బెయిలౌట్ చేసే అవకాశం లేదని వెల్లడించారు. నగదు కొరతతో విమాన సేవలను అకస్మాత్తుగా రద్దు చేస్తున్నట్లు కంపెనీ గతవారం ప్రకటిస్తూ స్వచ్ఛందంగా దివాలా కోసం ఎయిర్‌లైన్ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించింది. కంపెనీ ఎదుర్కొంటున్న తాజా పరిస్థితులకు ఇంజిన్–మేకర్ ప్రాట్ అండ్ విట్నీని నిందించింది. లోపభూయిష్ట ఇంజిన్‌ల కారణంగా 54 ఎయిర్‌బస్ ఎ320 నోయిస్ విమానాల్లో 50శాతం గ్రౌండింగ్ అయ్యాయని గో ఫస్ట్ ఆరోపించింది. ఈ సంక్షోభ సమయంలో విమానాలను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు లీజర్లు కోర్టును ఆశ్రయించినందున ఎయిర్‌లైన్ దివాలా పిటిషన్‌పై ఉత్తర్వులు జారీచేయాలని గో ఫస్ట్ లాయర్లు ట్రిబ్యునల్‌కు తెలిపారు. ఈ వివాదం కొనసాగుతుండగా విమాన టిక్కెట్ల విక్రయాన్ని కంపెనీ వెంటనే నిలిపివేయాలని డిజిసిఎ కంపెనీకి నోటీసులు జారీచేసింది. అయితే గోఫస్ట్ విమానాలను త్వరగా తిరిగి ప్రారంభించలేక పోతే కంపెనీ తన స్లాట్లను కోల్పోవచ్చని తెలుస్తోంది.




# మ్యాన్‌కైండ్ ఐపిఒ భేష్..

**ముంబై, మే 9:** చాలా కాలంగా మార్కెట్లలో మంచి ఐపిఒ కోసం ఎదురు చూసిన ఇన్వెస్టర్లకు మంచి కాలం వచ్చింది. ప్రఖ్యాత దేశీయఫార్మా సంస్థ మ్యాన్ కైండ్ ఐపిఒ మంగళవారం స్టాక్‌మార్కెట్లోకి అడుగు పెట్టింది. మ్యాన్ కైండ్ ఫార్మా ఐపిఒలో షేర్లు పొందిన ఇన్వెస్టర్లు మంచి రాబడులను పొందారు. ఈ స్టాక్ బిఎస్ఇలో రూ.1300 వద్ద లిస్ట్ అయింది. అంటే షేర్లు మార్కెట్లో దాదాపు 20శాతం ప్రీమియం ధరకు ట్రేడింగ్ ప్రారంభించాయి. మధ్యాహ్నం సమయంలో స్టాక్ ధర రూ.1,375 వద్ద ఉంది. అలాగే ఇంట్రాడేలో గరిష్ట ధర రూ.1,414కు చేరింది. ఐపిఒ ప్రైస్ బ్యాంక్ గమనిస్తే ఒక్కో షేరు ధర రూ.1,026 నుంచి రూ.1,080గా ఉంది. ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం ఒక్కో షేరుపై ఐపిఒలో స్టాక్స్ పొందిన ఇన్వెస్టర్లు రూ.295 లాభం పొందారు. దీనికి ముందు 2020లో గ్లాండ్ ఫార్మా కంపెనీ రూ.6,480 కోట్ల ఐపిఒ ఫ్లోట్ చేయగా, ఆ తర్వాత ఫార్మా రంగంలో వస్తున్న అతిపెద్ద ఐపిఒగా మ్యాన్ కౌండ్ నిలిచింది. ముఖ్యంగా అర్హత కలిగిన సంస్థాగత పెట్టుబడిదారుల నుంచి బలమైన ప్రతిస్పందన లభించడంతో ఐపిఒ విజయవంతం అయింది. దాదాపు 50 రెట్లు అధికంగా బిడ్డింగ్ జరిగింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ రూ.4,326 కోట్లను సమీకరించింది. ఈ ఐపిఒలో సిపిపిఐబి, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ, గోల్డ్‌మన్ శాచ్స్, ఫిడిలిటీ, బ్లాక్‌రాక్, జిఐఎస్, నోమురా వంటి 16 మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ ఫార్మా ఐపిఒలో ఆసక్తిని కనబరిచాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14